ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha


PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 311 పేజీలు : 10+4 వెల : 6.50



సిఎం రేవంత్ క్యాంప్ కార్యాలయం జూబ్లీహిల్స్‌కు షిఫ్ట్? 2లో

దక్షిణాఫ్రికాతో తొలి మ్యాచ్‌కు వరుణగండం 7లో

ఆదివారం యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెసిఆర్‌ను పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చిత్రంలో మాజీ మంత్రి కెటిఆర్

## కెసిఆర్‌కు సిఎం రేవంత్ పరామర్శ

### త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని ఆకాంక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం మధ్యాహ్నం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కెసిఆర్‌ను రేవంత్ పరామర్శించారు. మంత్రి సీతక్క,మాజీ మంత్రి షబ్బీర్ అలీతో కలిసి ఆసుపత్రికి వెళ్లిన రేవంత్.. మాజీ సిఎం కెసిఆర్‌ను కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మాజీ మంత్రి కెటిఆర్ భుజం తట్టి ధైర్యం చెప్పారు.కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

≫2

## 54 కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలు

# రద్దు

### ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణలో 54 కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాలు రద్దుచేస్తూ తెలంగాణప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం 54 కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాలు రద్దు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈమేరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబర్ 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో నియమించిన కార్పొరేషన్ చైర్మన్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కార్పొరేషన్ చైర్మన్లలో ప్రధానమైన ఆర్టీసి చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ,రైతుబంధు సమితి చైర్మన్ తాటికొండ రాజయ్య, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరుల 54 కార్పొరేషన్ చైర్మన్ నియామకాలను రద్దు చేశారు. ఇలా పదవులు కోల్పోయిన వారిలో విజయ సింహారెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, గట్టు తిమ్మప్ప, మార గంగారెడ్డి, కంచర్ల రామకృష్ణారెడ్డి,రాజా వరప్రసాదరావు, వేద రజనీ సాయిచంద్, పిట్టల రవీందర్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, సోమా భరత్‌కుమార్, పల్లె రవికుమార్, నందికంటి శ్రీధర్, ఆయాచితం శ్రీధర్, లింబాద్రి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, సంపత్‌కుమార్ గుప్తా, ప్రవీణ్, భిక్షపతి, తన్వీర్, వేణుగోపాలచారి, ప్రకాశ్‌రావు, దేవేందర్‌రెడ్డి, నారాయణ, సుందర్‌రాజ్ యాదవ్, రామకృష్ణారావు, విజయ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకన్న ముదిరాజ్, ఉప్పల వెంకటేశ్, గజ్జల నగేశ్, మెట్టు శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, ఆకుల లలిత, గెల్లు శ్రీనివాస్, దీపికారెడ్డి, జూలూరి గౌరిశంకర్, ఆంజనేయగౌడ్ తదితరులు ఉన్నారు.

## మహిళా ప్రయాణికులతో బస్సులు కిటకిట

### సంస్థపై యేడాదికి రూ.2,200 కోట్ల భారం

**హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం విజయవంతమైంది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించిన తొలిరోజే మహిళలు భారీ సంఖ్యలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు. రెండో రోజైన ఆదివారం కూడా అదే జోష్ కొనసాగింది. బాలికలు, మహిళలు సమయంతో సంబంధంలేకుండా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో రాష్ట్రవ్యాప్తంగా బస్సులన్నీ మహిళా ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడాయి. జిల్లాలలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌బస్సులలో నగరాల్లో ఆర్డినరీ, మెట్రోబస్సులలో ఉదయం నుంచే

≫2

## మూడో సారి మోడీ ఖాయం



### కాంగ్రెస్‌కు, అవినీతికి అవినాభావ సంబంధం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 10 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడికి దేశ ప్రజలు మూడో సారి పట్టం కడుతారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా

≫2

## సంపద సృష్టిస్తాం.. ప్రజలకు పంచుతాం




ఆదివారం ఖమ్మంలో మీడియాతో మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

### మంత్రులు తుమ్మల, పొంగులేటితో కలిసి జిల్లాలో పర్యటించిన భట్టి

**ఖమ్మం,డిసెంబర్ 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అభిష్టం మేరకు ప్రభుత్వం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇచ్చిన మాటను 100రోజుల్లో నిలుపుకుంటామని, పదవి ప్రమాణం చేపట్టిన 2రోజుల వ్యవధిలోనే 2గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పదవి బాధ్యతలు చేపట్టిన తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి5 100 రోజుల్లో ఇచ్చిన 6గ్యారంటీల హామీలను అమలు చేస్తామని, ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని, సృష్టించిన సంపద

≫2



ఆదివారం సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న కోమటిరెడ్డి

### కక్ష సాధింపులుండవు..

## తప్పులుంటే చర్యలు

### త్వరలో కొత్త కౌన్సిల్ భవన నిర్మాణం

### 9 ఫైళ్లపై సంతకం.. నేడు ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీని కలుస్తా

సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

3లో




SHOWROOMS: TELANGANA: MAHBUBNAGAR: RENAULT Mahbubnagar Mob: +91 7799766431. SHADNAGAR: RENAULT Shadnagar Mob: +91 9311700675.



న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ స్మృతి వనంలో ఆదివారం 10 అడుగుల గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం బాపూజీకి నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# బిఆర్ఎస్‌పై వ్యతిరేకత వల్లే కాంగ్రెస్ గెలిచింది: ప్రశాంత్ కిశోర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై ప్రముఖ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందని చెప్పడం కంటే బిఆర్ఎస్ ఓడిందని చెబితేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకతే వారిని ఓడించిందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్ మినహా తెలంగాణ,చత్తీస్‌గఢ్, రాజస్థాన్,మిజోరం రాష్ట్రాలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని, ఇతర పార్టీల గెలుపునకు కారణమైందని ప్రశాంత్ కిశోర్ విశ్లేషించారు.

మధ్యప్రదేశ్‌లో బిజెపి అధికారం నిలబెట్టుకోగా... తెలంగాణలో కాంగ్రెస్ గెలిచింది. చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో బిజెపి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. మిజోరంలో స్థానిక పార్టీల కూటమి జెడ్ పీఎమ్ నెగ్గింది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యల ప్రాధాన్యత సంతరించుకున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ తన సొంత బలంతో గెలవలేదని, తెలంగాణ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం అని భావించి ఓటేశారని, కాంగ్రెస్ విజయానికి ఇదే కారణం అని ప్రశాంత్ కిశోర్ వివరించారు. అంతే తప్ప కాంగ్రెస్‌ను చూసి ఎవరూ ఓటు వేయలేదని తెలిపారు. అటు, బిజెపి విజయాలకు కారణం ఆ పార్టీ హిందూత్వ విధానాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమేనని అభిప్రాయపడ్డారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన కోదండరాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టిజేఎస్ అధినేత ప్రొ.కోదండరామ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం సిఎంను జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కోదండరామ్‌తో పాటు టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొ.పిఎల్వీ విశ్వేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా తదితరులు సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మూడో సారి మోడీ ఖాయం

≫ సమావేశంలో మాట్లాడారు. జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి దీరజ్ సాహూ ఇంటిపై ఐటి సోదాల్లో రూ.290కోట్ల అక్రమ సంపాదనను అధికారులు స్వాధీనం చేసుకున్నారన్నారు. దేశ చరిత్రలో ఆదాయ పన్ను అధికారుల దాడుల్లో ఒకే చోట ఇంత పెద్ద అక్రమ సంపాదన బయటపడటం తొలిసారి అన్నారు. ఈ ఖ్యాతి కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. డబ్బులు లెక్కించే యంత్రాలు వేడెక్కి మొరాయిస్తున్నాయే తప్ప లెక్కించడం పూర్తికావడం లేదన్నారు. రాంచీలోని ఎనిమిది బ్యాంకులలో లాకర్స్ ఉన్నాయని గుర్తించిన ఆదాయపన్ను శాఖ అదికారులు సీజ్ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి ఏ రకంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. రాహుల్‌గాంధీకి అత్యంత నమ్మకమైన, సన్నిహితమైన అనుచరుడు ధీరజ్ సాహూ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు అన్ని ఏర్పాటు సాహూ చేశాడన్నారు. కాంగ్రెస్ నాయకులపై ఐటి దాడులు జరిగితే రాహుల్‌గాంధీ కేంద్రాన్ని విమర్శిస్తారన్నారు. దీరజ్ సాహూ అక్రమ సంపాదనపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఆ డబ్బు ఎవరిదో రాహుల్‌గాంధీ సమాదేశం చెప్పాలన్నారు. పార్లమెంటు ఎన్నికల కోసం కూడబెడుతున్న నోట్ల గుట్టలా అంటూ ప్రశ్నించారు. ఓడిపోయిన వ్యక్తికి మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ రాజ్యసబకు పంపిందన్నారు. యుపిఏ హయాంలో రూ.12లక్షల కోట్ల అవినీతి జరిగిందన్నారు. ప్రతి రోజు కుంభకోణాలే కనిపించాయన్నారు. 2 జి, బొగ్గు ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో కుంభకోణాలు అన్నారు. కాంగ్రెస్ వ్యక్తులు తీహార్ జైల్లో ఉన్న పరిస్థితి అన్నారు. తొమ్మిదిన్నరేళ్లుగా నీతివంతమైన పాలనను నరేంద్రమోడి అందిస్తున్నారన్నారు. దేశానికి ఇస్తున్న గ్యారెంటీ, మోడి గ్యారెంటీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్న చోట అవినీతి మూడు పువ్వులు, ఆరుకాయలుగా వెల్లి విరిస్తుందన్నారు. ఐటి సోదాలు చేయాలో వద్దో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో కుంభకోణాలకు పాల్పడిన అమ్ ఆద్మీ, తృణముల్ పార్టీలు అత్యంత సన్నిహితమైనవన్నారు. కర్ణాటకకు చెందిన డబ్బు తీసుకుని వచ్చి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో పంచిందన్నారు. కర్ణాటకలో అధికారంలో వచ్చి ఆరు నెలలు గడవకముందే కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడి చేస్తుందన్నారు.

# ప్రజలకు పంచుతాం

≫ ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2రోజుల్లోనే 6గ్యారంటీ పథకాలను 2గ్యారంటీలు అమలు చేసి చూపించామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగాప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్లుగానే అమల్లోకి తెచ్చామని, అత్యంత ముఖ్యమైన ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 10లక్షలకు వైద్య సదుపాయం కల్పిస్తూ ఆ పథకాన్ని ప్రజల ముంగిటకు తీసుకొచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత , సహకార శాకల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజలు తల ఎత్తుకునే పనులే చేస్తాం తప్ప తల దించుకునే పనులు కాంగ్రెస్ పార్టీ చేయదన్నారు. రాష్ట్ర రెడిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్దిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో వ్యవసాయ శాఖ మంత్రిగా సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలతో ప్రలజ కాళ్ళు కడుగుతామని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందని దీనిని చూసి ఓర్వలేని కొందరు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంత కష్టమైనా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం ప్రజల సొమ్మును కొళ్ళగొట్టి దోచుకుందని, దోచుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం రికవరీ చేస్తుందన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు అజ్ఞానులుగా మాట్లాడుతున్నారని, తమ అధికారంలోకి వచ్చి 2రోజులు కాకమునుపే ఇచ్చిన హామీలు అమలు చేయాలని పేర్కొనడం హాస్యస్పదమని, ఆయనకి కాస్త జ్ఞానం ఉండాలని దుయ్యబట్టారు. తెలంగాణలో ప్రజల సొమ్మును దోచుకున్నదే కాకుండా అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు సహించే పరిస్దితుల్లో లేరని, కాస్త ఓపిక ఉండాలని చురకలు వేశారు. తమ అధికారంలోకి వచ్చాక 2రోజుల వ్యవధిలోనే 6గ్యారంటీ పథకాలకు 2గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపించామని తెలిపారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని మాజీ మంత్రి హరీష్‌రావును ఉద్దేశించి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు వారి సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముగ్గురు మంత్రులు పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం నుంచి ఖమ్మం మీదుగా భద్రాచలం వరకు ర్యాలీ కొనసాగింది. తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన ముగ్గురు మంత్రులకు ప్రజలు కాంగ్రెష్ పార్టీ అభిమానులు అడుగు అడుగున నీరాజనాలు పలికారు. జిల్లాలో ఒక పండుగ వాతావరణం తలపించే విధంగా వీరి పర్యటన కొనసాగింది. ముగ్గరు మంత్రుల పర్యటన సందర్భంగా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు.

# ప్రయాణికులతో బస్సులు కిటకిట

≫ ప్రయాణానికి మహిళలు బారులు కట్టారు. దీంతో ఒక్కో బస్సులో సీట్ల కెపాసిటీకి మించి 45 మందికి పైగా మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వరకు బాగానే ఉన్నప్పటికీ ఈ పథకం కారణంగా ప్రభుత్వంపై ఎంత మేర భారం పడుతుంది అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీ ప్రతీ రోజు రాష్ట్రవ్యాప్తంగా 12 నుంచి 13 లక్షల కి.మీ.ల మేర బస్సులను నడుపుతుండగా, సగటున సంస్థకు రోజుకు రూ.14 కోట్ల రాబడి సమకూరుతోంది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సు ప్రయాణికుల్లో దాదాపు 40 శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. వీరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తే సంస్థకు రావాల్సిన ఆదాయం సుమారు రోజుకు రూ.4 కోట్ల మేర తగ్గుతుందని సంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. ఇక సిటీ సర్వీస్‌లలో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో కూడా మహిళలకు ఫ్రీగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో ద్వారా సంస్థకు రోజుకి మరో రూ.50 లక్షల మేర రాబడి తగ్గుతుందని చెబుతున్నారు. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు ద్వారా ఆర్టీసీకి సంవత్సరానికి రూ.2200 కోట్లు ఖర్చవుతుందని సీనియర్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమం కేవలం పల్లె వెలుగుకే పరిమితమైనే ఏడాదికి రూ.750 కోట్లు మాత్రమే వ్యయం అవుతుందనీ, దీనికి తోడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ బస్సులలో సైతం మహిళలకు ఉచిత ప్రయాణానికి వీలు కల్పించడంతో అసలే అంతంతమాత్రంగా ఆర్టీసీ పరిస్థితి మూలిగే నక్కమీద తాటిపండు పడ్డ చందంగా తయారు కానుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలుకు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకుంది. తమిళనాడులో కేవలం సిటీ ఆర్డినరీ బస్సుల్లో మాత్రమే ఈ పథకం అమలులో ఉండగా, కర్నాటకలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ ఆర్డినరీ బస్సులలో ప్రయాణానికి అనుమతి ఉంది. ఈ రాష్ట్రంలో రోజుకు ఎంత మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారో తెలుసుకు నేందుకు జీరో ఫేర్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒకవేళ ఇదే విధానాన్ని తెలంగాణలోనూ అమలు చేస్తే కేవలం పల్లె వెలుగు బస్సులకే ఆర్టీసీ కోల్పోనున్న నెలకు రూ.150 కోట్ల మేర ఆదాయాన్నిప్రభుత్వంసంస్థకు చెల్లించాల్సి ఉంటుందని సంస్థ సీనియర్ అధికారులు పేర్కొంటున్నారు.



కాంగ్రెస్ ఎంపి ధీరజ్ ప్రసాద్ సాహుకు వ్యతిరేకంగా పాట్నాలో ఆదివారం ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు

## సిఎం రేవంత్ క్యాంప్ కార్యాలయం

# జూబ్లీహిల్స్‌కు షిఫ్ట్?

### మర్రి చెన్నారెడ్డి హెచ్‌ఆర్‌డిని సందర్శించిన ముఖ్యమంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్10:** తెలంగాణ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంగా ఉన్న ప్రగతి భవన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వ జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌గా మార్చడంతో ఇప్పుడు సిఎం కార్యాలయం మరోచోటికి మారే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డి) ప్రాంగణంలోకి సిఎం క్యాంపు కార్యాలయం మారే అవకాశం ఉందని సమాచారం. దీనికి అనుగుణంగానే హెచ్‌ఆర్‌డి ప్రాంగణంలో గుట్టమీద ఉన్న బ్లాక్‌లోకి మార్చే ఆలోచనలు తెరమీదకు వచ్చాయి. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ భవనాన్ని ఆదివారం ఎలక్ట్రికల్ వాహనంలో పరిశీలించారు. ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. రేవంత్‌రెడ్డి నివాసం జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి పరిసరాల్లో ఉండటంతో క్యాంపు కార్యాలయంగా అక్కడికి దగ్గర్లోనే(రోడ్ నెం.25,జూబ్లీహిల్స్) ఉన్న హెచ్‌ఆర్‌డి ప్రాంగణంలోకి మారే అవకాశం ఉంది. 45 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డి ప్రాంగణంలో 150 మంది కూర్చునే నాలుగు కాన్ఫరెన్స్ హాళ్లు,పరిపాలక మండలి సమావేశం కావడానికి వీలుగా బోర్డు రూమ్, 250 మంది కూర్చునే ఆడిటోరియం,అతిథులకు ఆశ్రయం ఇవ్వడానికి మంజీర,కృష్ణ,గోదావరి,తుంగభద్ర పేర్లతో విడివిడి బ్లాకులు ఉన్నాయి.కాగా, సిఎం కార్యాలయానికి అనుగుణంగా ఉంటుందా లేదా అన్న దానిపై నివేదికతో సోమవారం ఉదయం సచివాలయానికి రావాలని సిఎం ఆదేశించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుటకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేయుటపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. అందులో భాగంగా ఆదివారంనాడు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థను సందర్శించారు. ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంకగోయల్... సిఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలు,తాజా పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.సిఎం ఎంసీహెచ్‌ఆర్డీకి వెళ్లిన సందర్భంగా అక్కడ ఫ్యాకల్టీ సభ్యులతో రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సంస్థ కార్యకలాపాలను డిజి శశాంకగోయల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఉద్యోగులకు ఇస్తున్న శిక్షణ గురించి వివరించారు. అనంతరం సంస్థలోని వివిధ బ్లాకులను సోలార్ పవర్ వాహనంలో ముఖ్యమంత్రి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సిఎం రేవంత్‌రెడ్డి అధికారులకు వివరించారు. ఇందుకు తగ్గట్లుగా యంత్రాంగం కూడా పని చేయాలని స్పష్టం చేశారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎడిజి జెన్సర్ మహేశ్ దత్,సిఐజి డీజీ రాజేందర్‌నిమ్స్‌తో పాటు వివిధ విభాగాల ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.



ఆదివారం ఎంసిహెచ్‌ఆర్‌డిలో మీడియాతో మాట్లాడుతున్న సిఎం రేవంత్

## వారం - వర్జ్యం

తేది : 11-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, బహుళపక్షం
చతుర్దశి తె.6.24, విశాఖ మ.12.13,
వ.సా.4.10-5.45,
దు.మ.12.22-1.07, 2) మ.2.36-3.20
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభకార్యాలకు సంబంధించిన నిర్ణయాలను అమలు పరుస్తారు. వస్తు లాభం.

**వృషభం :** న్యాయబద్ధమైన మీ వాదనలను సంబంధిత అధికారులకు తెలియజేస్తారు. ఓర్పు కలిగి ఉంటారు.

**మిథునం :** రోజువారీ వాయిదాలు చెల్లించడం కష్టతరమౌతుంది. ప్రత్యర్థుల వ్యూహాలను భగ్నం చేస్తారు.

**కర్కాటకం :** లీజులు, లైసెన్సులను పొడిగింప చేసుకోవడానికి ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు.

**సింహం :** సహోదరీ వర్గంతోటి అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలు. ధనలాభం.

**కన్య :** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరును సంపాదిస్తారు. సాహిత్య కళారంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**తుల :** ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం :** విలాస వంతమైన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉమ్మడి కొనుగోళ్ళను సాగిస్తారు.

**ధనుస్సు :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. డాక్యుమెంట్స్‌లో అవసరమైన మార్పులను చేస్తారు.

**మకరం :** మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. రహస్య సమాచారం వెలుగు చూస్తుంది.

**కుంభం :** సన్నిహిత వర్గం యొక్క సహాయ సహకారాల వలన లబ్ధిని పొందుతారు. కొనుగోళ్ళు చేస్తారు.

**మీనం :** అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న పని దొంగలను కట్టుదిట్టంగా పట్టుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కెసిఆర్‌కు సిఎం రేవంత్ పరామర్శ

≫ అనంతరం ఆసుపత్రి వెలుపల మీడియాతో సిఎం మాట్లాడారు. ' కెసిఆర్‌ను పరామర్శించారు. క్రమంగా కోలుకుంటున్నారు. ఆయన వైద్యం కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సిఎస్‌ను ఆదేశించా. కెసిఆర్ త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు. మంచి ప్రభుత్వ పాలన అందించడానికి ఆయన సూచనలు అవసరం ఉంది. ప్రజల పక్షాన అసెంబ్లీలో కెసిఆర్ మాట్లాడాల్సిన అవసరం ఉంది. త్వరగా కోలుకుని అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలని కెసిఆర్‌ను కోరా' అని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ ఎంవీ రావు తదితరులు ఉన్నారు.

**మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ ఎంపీ విహెచ్,కోదండరెడ్డి ఆసుపత్రి సందర్శన**

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిని ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తన నియోజకవర్గానికి చెందిన కార్యకర్తను పరామర్శించేందుకు యశోద ఆసుపత్రికి వచ్చినట్లు ఆయన చెప్పారు. అనంతరం అక్కడే కెసిఆర్ కుటుంబ సభ్యులను కలిశానన్నారు. ' కెసిఆర్ ఆరోగ్యంగా ఉన్నారని, కెటిఆర్,హరీశ్‌రావుమ చెప్పారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని పొన్నం అన్నారు. సిఎం రేవంత్ తర్వాత రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి తదితరులు కెసిఆర్‌ను పరామర్శించేందుకు యశోద ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలను కలిసి మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాగా, గురువారం అర్ధరాత్రి ఎర్రవల్లి నివాసంలోని బాత్‌రూంలో కెసిఆర్ జారిపడటంతో ఎడమ తుంటికి తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రి వైద్యులు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్న వైద్యులు శనివారం వాకర్ సాయంతో నెమ్మదిగా అడుగులు వేయించారు.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:10/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 665921
2nd Prize Rs.7000/- 74056
3rd Prize Rs.3500/-
04743 06133 24130 24950 25322
27282 29250 35887 59488 99705
4th Prize Rs.200/-
0130 0151 3297 3571 4150 4174 7434
7522 8717 9572
5th Prize Rs.100/-
0263 0444 0490 1325 1342 3477 5073
5358 7720 8775
6th Prize Rs.50/-
0069 1655 3474 4958 6192 7838 9605
0145 1726 3743 5044 6200 7845 9669
0185 1905 3806 5049 6382 8070 9677
0281 1920 3846 5162 6528 8287 9806
0328 1931 3929 5227 6742 8299 9832
0742 2064 4035 5268 7000 8378 9883
0788 2110 4089 5515 7045 8482 9898
0816 2137 4171 5529 7194 8552 9915
0855 2169 4228 5731 7301 8593 9942
0898 2424 4364 5776 7395 8978 9966
1059 2662 4662 5787 7497 9004
1170 2725 4688 5861 7570 9238
1213 3250 4769 5904 7610 9268
1382 3285 4897 5929 7712 9306
1426 3344 4937 6066 7751 9424

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 137608
2nd Prize Rs.7000/- 98050
3rd Prize Rs.3500/-
05705 07164 25094 26012 35856
49257 60821 63406 72425 87631
4th Prize Rs.200/-
0500 0792 1493 1926 2486 3982 5517
7401 7563 7824
5th Prize Rs.100/-
0916 1857 2386 2640 3564 4278 5899
7124 7440 9530
6th Prize Rs.50/-
0146 1940 3451 4530 6153 7382 9073
0176 2075 3554 4756 6171 7463 9078
0198 2229 3568 4762 6317 7464 9269
0199 2235 3671 4980 6341 7592 9273
0362 2411 3760 5006 6349 7613 9290
0700 2556 3872 5081 6366 7799 9331
0762 2601 3925 5271 6372 7823 9370
0937 2707 3941 5280 6394 7940 9658
1019 2781 4012 5335 6409 8005 9711
1114 2905 4029 5369 6542 8011 9902
1295 2916 4123 5441 6991 8079
1306 2937 4125 5657 7195 8439
1497 3042 4175 5818 7219 8660
1594 3283 4267 5906 7234 8873
1653 3357 4480 6021 7245 8948

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:10/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 867426
2nd Prize Rs.7000/- 04165
3rd Prize Rs.3500/-
11900 44795 45922 53747 65270
74320 74572 80634 80810 85845
4th Prize Rs.200/-
0348 0488 1099 1270 1568 2289 4281
7498 7934 8732
5th Prize Rs.100/-
0996 3337 6176 6688 7449 8527 9099
9615 9673 9847
6th Prize Rs.50/-
0031 0616 1935 3331 4818 7699 8996
0078 0760 2371 3490 4891 8011 9038
0179 0809 2403 3590 5065 8098 9102
0182 0832 2484 3764 5191 8127 9119
0186 0963 2495 3931 5779 8301 9358
0202 1084 2559 4020 5838 8381 9483
0324 1184 2704 4043 6328 8506 9621
0331 1253 3022 4145 6445 8509 9729
0337 1406 3031 4148 6803 8524 9864
0373 1547 3120 4179 6837 8571 9989
0414 1632 3145 4286 6838 8682
0547 1706 3170 4308 6851 8804
0562 1733 3185 4343 6975 8831
0606 1853 3254 4564 7235 8840
0610 1932 3321 4792 7655 8882

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 251878
2nd Prize Rs.7000/- 33030
3rd Prize Rs.3500/-
04620 29045 31496 34300 38062
59927 69686 77983 82053 93726
4th Prize Rs.200/-
2789 3483 4944 5148 5252 6236 6699
7855 8500 9364
5th Prize Rs.100/-
0059 0354 1861 2595 3488 4006 4992
5021 8118 8457
6th Prize Rs.50/-
0083 1454 2843 4593 5819 7733 8961
0088 1466 2871 4618 5836 7934 9042
0272 1493 2985 4663 5850 7949 9134
0318 1548 3075 4674 6386 8002 9143
0347 1618 3530 4787 6669 8058 9268
0492 1639 3660 4850 6670 8084 9384
0525 1708 3669 4917 6674 8288 9665
0526 1859 3670 4968 6842 8348 9733
0652 1959 3874 5303 6844 8377 9782
0792 2149 4079 5471 6870 8404 9983
0872 2158 4185 5487 7075 8439
1011 2300 4251 5560 7221 8570
1181 2766 4254 5747 7404 8627
1367 2804 4269 5779 7605 8675
1376 2809 4552 5791 7717 8830

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:10/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 713224
2nd Prize Rs.7000/- 33202
3rd Prize Rs.3500/-
01905 06400 16287 21041 21837
23618 37217 63603 72624 79867
4th Prize Rs.200/-
0031 1440 1457 1795 4695 4803 6209
7960 9256 9613
5th Prize Rs.100/-
0016 0731 0963 1243 1257 1694 2162
2240 6595 9947
6th Prize Rs.50/-
0240 1731 2897 4115 5778 7299 9110
0305 1792 2926 4332 6079 7664 9206
0371 1829 3028 4433 6165 7698 9318
0450 1831 3168 4520 6199 7756 9387
0544 1885 3190 4727 6334 7813 9452
0776 1900 3306 4737 6444 7827 9490
0797 2173 3366 4746 6450 7912 9543
0942 2269 3568 4833 6460 8031 9594
0945 2405 3648 4880 6630 8412 9600
0955 2459 3690 4913 6719 8459 9832
0958 2461 3922 5108 7032 8775
1152 2689 3956 5291 7116 8828
1387 2766 3977 5414 7151 8845
1506 2771 4004 5551 7248 8937
1517 2868 4103 5649 7284 9070

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 952341
2nd Prize Rs.7000/- 53136
3rd Prize Rs.3500/-
00242 13494 28895 29428 40860
41452 47437 51097 56152 74311
4th Prize Rs.200/-
1722 1972 4030 4283 4468 4829 5063
8077 8274 8288
5th Prize Rs.100/-
0536 1626 1967 2138 2231 3515 4343
6189 7721 9708
6th Prize Rs.50/-
0375 1855 3301 4694 5974 7298 8853
0504 2041 3324 4763 5994 7390 8943
0561 2050 3359 4777 6100 7400 8962
0563 2080 3392 4909 6293 7573 8973
0587 2107 3476 5068 6390 7605 9091
0632 2146 3527 5094 6482 7686 9210
0834 2437 3721 5183 6498 7768 9494
1172 2506 3842 5186 6507 7836 9584
1458 2780 4074 5222 6518 7977 9758
1460 2882 4098 5343 6546 8081 9794
1586 2997 4255 5445 6551 8113
1611 3096 4401 5501 6848 8459
1633 3105 4492 5546 6878 8479
1751 3111 4587 5840 6954 8597
1834 3280 4656 5933 6994 8674

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:10/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 345335
2nd Prize Rs.7000/- 18193
3rd Prize Rs.3500/-
00601 10065 12421 36008 45161
55686 85157 87491 94060 98392
4th Prize Rs.200/-
0103 0341 1421 1770 4414 4849 5071
8058 8135 9992
5th Prize Rs.100/-
1498 1563 2146 3172 5564 5658 5777
7403 8364 8456
6th Prize Rs.50/-
0264 1707 3067 4140 6038 7319 8904
0268 1793 3133 4267 6059 7355 9071
0346 1891 3167 4358 6109 7439 9074
0419 1941 3257 4446 6148 7540 9265
0441 2087 3330 4466 6212 7580 9429
0578 2215 3338 4521 6218 7589 9495
0937 2274 3438 4535 6229 7741 9694
1209 2319 3513 4618 6314 7952 9750
1258 2326 3556 4768 6407 7984 9804
1318 2357 3589 4780 6499 8145 9923
1391 2534 3596 5068 6700 8151
1528 2672 3614 5260 6725 8259
1557 2691 3819 5560 6825 8549
1610 2924 3853 5772 7059 8700
1676 3036 4050 6016 7150 8801

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 574736
2nd Prize Rs.7000/- 13029
3rd Prize Rs.3500/-
04310 10711 19197 30153 31486
39152 43508 59414 78699 92182
4th Prize Rs.200/-
1167 1468 1975 2723 3344 3515 5791
5933 8082 8491
5th Prize Rs.100/-
0926 1822 3543 6638 6863 6996 8186
8287 8747 9446
6th Prize Rs.50/-
0075 1474 3062 4707 6151 7482 9000
0101 1691 3135 4899 6293 7575 9234
0110 1710 3189 4902 6307 7664 9238
0145 1742 3214 4918 6328 8049 9242
0262 1784 3371 4983 6335 8111 9384
0346 1877 3771 5080 6355 8402 9478
0421 1911 4055 5084 6497 8624 9573
0432 1977 4256 5182 6502 8652 9654
0638 1990 4262 5189 6542 8655 9720
0808 2104 4277 5357 6640 8663 9798
0898 2133 4306 5561 6888 8794
1045 2785 4349 5580 7018 8808
1197 3020 4433 5707 7120 8830
1251 3037 4594 5798 7174 8847
1424 3060 4642 5818 7334 8931

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:10/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 427459
2nd Prize Rs.7000/- 82950
3rd Prize Rs.3500/-
02828 36451 47803 55256 59345
69369 85654 88204 96100 99124
4th Prize Rs.200/-
0615 1516 1804 2480 3887 4736 5209
8318 8857 9311
5th Prize Rs.100/-
0043 2407 2752 4087 4343 4933 6064
6216 7291 7478
6th Prize Rs.50/-
0073 1648 2779 3949 5976 7839 9341
0092 1800 2930 4055 6107 8028 9551
0236 1832 3024 4492 6150 8065 9662
0242 1870 3066 4520 6483 8185 9739
0330 1967 3081 4610 6590 8455 9755
0364 2075 3205 4615 6674 8500 9803
0437 2086 3216 4638 6814 8509 9816
0488 2172 3360 4822 6898 8583 9839
0509 2195 3382 5160 7100 8593 9846
0723 2266 3402 5168 7142 8781 9991
1026 2319 3428 5450 7207 8996
1036 2393 3514 5461 7439 9018
1048 2579 3582 5621 7637 9036
1201 2659 3668 5632 7707 9185
1588 2718 3745 5808 7756 9194

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 334789
2nd Prize Rs.7000/- 63423
3rd Prize Rs.3500/-
12012 26589 52337 71025 84170
85140 85609 89635 94484 99238
4th Prize Rs.200/-
0417 1033 1140 1543 3732 7384 7871
8113 8552 8648
5th Prize Rs.100/-
1345 1646 2547 3733 5273 7071 7357
7601 8466 8980
6th Prize Rs.50/-
0392 1605 3599 4687 5982 7375 9300
0428 1668 3603 4815 6077 7415 9341
0577 1725 3621 4872 6158 7930 9432
0598 1733 3640 4921 6443 7955 9465
0650 2139 3663 4967 6488 8046 9516
0866 2164 3694 4984 6521 8076 9607
0914 2223 3715 5086 6532 8123 9761
0916 2336 4115 5117 6846 8423 9787
0961 2454 4296 5213 6918 8508 9875
1060 2485 4327 5226 6946 8542 9998
1077 2609 4330 5361 6972 8622
1232 2726 4346 5403 7095 8625
1376 3103 4513 5552 7124 8703
1420 3307 4529 5785 7139 8757
1577 3401 4639 5813 7317 9016

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:10/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 742504
2nd Prize Rs.7000/- 75345
3rd Prize Rs.3500/-
18747 29612 29891 31325 31981
53343 53545 64644 75720 97115
4th Prize Rs.200/-
0521 0915 1089 2308 4055 4813 6097
6275 8302 9845
5th Prize Rs.100/-
0360 0848 1285 3189 3277 4498 4788
8390 9311 9348
6th Prize Rs.50/-
0002 1718 3350 4532 5785 7646 8733
0021 1810 3447 4611 6079 7736 8737
0286 1821 3507 4652 6101 7930 8906
0304 1867 3637 4859 6248 7995 8977
0317 1945 3677 4993 6289 8052 9158
0435 2024 3738 4994 6532 8160 9184
0547 2148 3950 5052 6675 8191 9293
0637 2622 3976 5227 6874 8350 9439
0792 2653 4042 5229 6903 8410 9873
0917 2737 4045 5347 7028 8432 9936
0920 2863 4066 5582 7103 8450
1221 2887 4098 5642 7167 8499
1438 3031 4243 5659 7307 8644
1456 3056 4505 5689 7458 8664
1596 3222 4513 5711 7473 8723

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 728181
2nd Prize Rs.7000/- 39814
3rd Prize Rs.3500/-
17331 28726 39199 39985 41931
52495 63781 74470 85803 96997
4th Prize Rs.200/-
0191 1727 2961 3909 4445 4636 4809
6491 8224 9797
5th Prize Rs.100/-
0463 1632 1654 2525 3112 4874 5011
6537 9454 9683
6th Prize Rs.50/-
0060 1546 2568 4497 6259 8041 9337
0088 1584 2695 4584 6350 8158 9430
0100 1614 3073 4626 6403 8165 9461
0116 1783 3218 4675 6411 8236 9472
0208 1792 3325 4708 6713 8255 9507
0264 1847 3515 4834 7046 8272 9538
0507 1916 3592 5067 7221 8281 9545
0580 2026 3722 5182 7236 8348 9672
0719 2162 3881 5246 7374 8396 9788
0725 2199 3923 5275 7539 8409 9806
0853 2271 4194 5523 7758 8423
0932 2300 4275 5685 7774 8426
0991 2496 4302 5745 7799 8799
1109 2501 4424 5833 7890 9051
1241 2510 4426 5883 7904 9298

# తెలుగు రాష్ట్రాలకు పొంచి ఉన్న ముప్పు

## బంగాళాఖాతంలో వారంలో మరో భారీ తుపాను

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలకు మరోసారి తుపాన్ ముప్పు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. తుపాను రూపంలో మరో గండం రానుంది. ఇప్పటికే మౌచాంగ్ తుపాన్‌తో తీవ్ర నష్టాల్లో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతాంగం మరోసారి తుపాను బారిన పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు వాతావరన శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 16వ తేదీన బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. ఇది 18వ తేదీ నాటికి బలపడి అల్పపీడనంగా మారుతుంది. తదుపరి మరింత బలపడి వాయుగుండం, తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇది క్రమేపీ బలపడుతూ భారీ తుపానుగా ఏర్పడనుందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం దాని గమనం శ్రీలంక-తమిళనాడు- ఆంధ్రప్రదేశ్ వైపుగా కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ గుర్తించింది. ఇది ఆంధ్రప్రదేశ్ వైపుగా 50 శాతం వచ్చే వీలు కన్పిస్తోందని చెబుతున్నారు. ఇదే కనుక తెలుగు రాష్ట్రాల వైపునకు వస్తే ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకూ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తోంది. ఈ సారి భారీ ముప్పు సంభవించే వీలుందని అంటున్నారు. ఈ నేపధ్యంలో రైతులు తమ పనులను ఈ నెల 15వ తేదీ లోపుగా పూర్తి చేసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.

# బస్సుల్లో మహిళల నుంచి చార్జీలు వసూలు చేస్తే చర్యలు

## బోధన్ డిపో కండక్టర్ ఉద్దేశ్యపూర్వకంగా టికెట్ జారీ చేయలేదు : ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే విచారించి చర్యలు తీసుకుంటామనీ టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జన్నార్ స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా బోధన్ డిపో పరిధిలో మహిళకు డబ్బులు తీసుకుని టికెట్ జారీ చేసిన ఘటనపై విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు.

ఆదివారం బస్సులో ప్రయాణిస్తున్న మహిళ నుంచి కండక్టర్ చార్జీ వసూలు చేసిన సంఘటనపై ఆయన స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత కండక్టర్‌ను డిపో స్పేర్‌లో ఉంచామనీ, నిజామాబాద్ నుంచి బోధన్ వెళుతున్న ఆర్టీసీ బస్సులో ముగ్గురు మహిళల నుంచి కండక్టర్ డబ్బులు వసూలు చేశారని తెలిపారు. సంబంధిత కండక్టర్‌పై విచారణకు ఆదేశించామనీ, నివేదిక ఆదివారం తనకు అందిందనీ, కండక్టర్ ఉద్దేశ్యపూర్వకంగా టికెట్ జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఈ పథకం అమలుకు ఆర్టీసీ సిబ్బంది సహకరించాలని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు.

# కక్ష సాధింపులుండవు.. తప్పులుంటే చర్యలు

## త్వరలో కొత్త కౌన్సిల్ భవన నిర్మాణం, సిఎల్పీ, ఇతర పార్టీల కార్యాలయాల కూల్చివేత

## రహదారులపై బిఆర్ఎస్ శ్రద్ధ పెట్టలేదు.. వాటి మెరుగుకు కృషి చేస్తా

## 9 ఫైళ్లపై సంతకం, నేడు ఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీని కలుస్తా

## సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్/ నల్లగొండ, డిసెంబరు 10:** హెరిటేజీ భవనంగా ఉన్న శాసనసభ పాత భవనాన్ని పునర్ వ్యవస్థీకరించి దానిలో శాసనమండలి కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కొత్త కౌన్సిల్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారని, ఈమేరకు త్వరలో కొత్త కౌన్సిల్ భవన నిర్మాణం చేపడుతామని తెలిపారు. ఆదివారం ఉదయం బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని 5వ అంతస్తులో రోడ్లు,భవనాల శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిఎల్పీ,ఇతర పార్టీల కార్యాలయాలు ఉన్న భవనాన్ని తొలగించి పబ్లిక్ గార్డెన్ నుంచి లలితా కళా తోరణం వరకు సుందరీకరణ చేసి అసెంబ్లీ ప్రాంగణాన్ని ఒక ఉత్తమ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. ఈ విషయంలో మరికొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి, శాసనమండలి చైర్మన్,సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే ఏం చేశారని బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా బిఆర్ఎస్ నేతలు ఏం చేశారని ప్రశ్నించారు. గత పదేళ్లుగా రహదారులపై బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రద్ధ పెట్టలేదని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. ఎవరి మీదా... కావాలని కక్ష సాధించమని, తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని రహదారులన్నింటినీ నెలరోజుల్లోగా పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారుల నిర్వహణే మా మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ క్రమంలో మొత్తం 9 ఫైళ్లపై సంతకాలు చేశారు. వీటిలో నల్లగొండ జిల్లాలో నల్లగొండ నుంచి ముషంపల్లి మీదుగా ధర్మాపురం వరకు రహదారిని 4 లైన్ల రోడ్డుగా మార్చేందుకు రూ.100 కోట్ల కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లింగంపల్లి నుంచి దుగ్యాల రహదారి రోడ్లును రూ. 4.15 కోట్లు వ్యయంతో స్ట్రెంతెనింగ్ చేయడం,రాష్ట్రంలో 14 స్టేట్ రోడ్లను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయడం, వీటిలో మెల్లపల్లి నల్లగొండ రహదారి,రీజినల్ రింగ్ రోడ్ సౌత్ వైపు ఉన్న చౌటుప్పల్-ఆమనగల్-షాద్‌నగర్,సంగారెడ్డి రహదారి తదితర రోడ్లు ఉన్నాయి. రానున్న 2-3 ఏళ్లలో రహదారుల విస్తీర్ణానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఎన్నికల వేళ 6 గ్యారంటీలను వీలైనంత త్వరగా అమలు చేస్తామన్నారు.

### హైదరాబాద్-విజయవాడ రహదారికి అత్యంత ప్రాధాన్యత

దాదాపు పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ తిరిగి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. రోడ్లు,భవనాల శాఖ మంత్రిగా రహదారుల మెరుగుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. భువనగిరి ఎంపీ పదవికి సోమవారం రాజీనామా చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 14 రహదారులకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి అడుగనున్నట్లు పేర్కొన్నారు. ప్రాంతీయ రింగ్ రోడ్ సౌత్‌ను జాతీయ రహదారిగా గుర్తించాలని కోరుతానని తెలిపారు. అలాగే విజయవాడ-హైదరాబాద్ రహదారిని 6 లైన్లకు,హైదరాబాద్-కల్వకుర్తి 4 లైన్లకు, సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్‌ను పెంచాలని అడుగుతామన్నారు. ఢిల్లీకి వెళ్లి 9 ఫైళ్లలలో ఐదింటి అనుమతి కోసం సోమవారం గడ్కరీని కలుస్తానని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ రహదారిలో మల్కాపూర్ వరకు కొంత పని అయిపోయిందని, 6 నెలల్లో దానిని పూర్తి చేస్తామన్నారు. హైదరాబాద్-విజయవాడ రహదారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రెండున్నర గంటల్లో విజయవాడ చేరుకునేలా విస్తరిస్తామన్నారు. మంత్రి బాధ్యతల స్వీకరణ సందర్భంగా ముందుగా వేద పండితులు ఆయన్ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం, కుందూరు జయవీర్, బాలు నాయక్, ఖంభం అనిల్‌కుమార్, రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాస్‌రాజు, స్పెషల్ సెక్రటరీ విజయేంద్ర, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి,పలువురు ఉన్నతాధికారులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.



ఆదివారం యశోద ఆస్పత్రిలోమాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

# రాష్ట్రాల సహకారంతో కేంద్ర పర్యాటక రంగం అభివృద్ధి

## త్వరలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను నిర్వహిస్తాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో కలిసి భారత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలో ఒక హోటల్‌లో దక్షిణభారతదేశానికి సంబంధించి, ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన సదస్సులో కేంద్ర మంత్రి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సదస్సులో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్‌తో పాటు ఏపి, కేరళ, తమిళనాడు, కర్ణాటక, అస్సాం, మేఘాలయాకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే పర్యాటక విభాగం అత్యంత కీలక పాత్ర పోసిస్తుందన్నారు. అనేక దేశాలు టూరిజం సెక్టార్ ద్వారా తమ రెవెన్యూ పెంచుకుని ముందుకు వెళ్తున్నాయన్నారు. భారత పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, డొమెస్టిక్ టూరిజం పెంచాలన్నారు. అందుకోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారత ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇటీవల కాలంలో విదేశాల నుంచి భారత్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజల దృష్టిని ఆకర్షించేలా ఇటీవల నిర్వహించిన జి 20 సమావేశాలు అత్యంత అద్భుతంగా నిర్వహించుకున్నామన్నారు. భారతదేశ సంస్కృతి పరంపర, జీవన విదానం, ఆహారపు అలవాటు, పర్యాటక కేంద్రాల ప్రాధాన్యత అందరికి తెలిసిందన్నారు.

భవిష్యత్తులో విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా టూరిజం డెస్టినేసన్ అన్నింటిని వరల్ స్టాండర్డ్‌గా అభివృద్ధి చేసుకోవాలన్నారు. దేశంలోని అన్ని టూరిస్టు డెస్టినేషన్‌కు కనెక్టివిటీ పెంచుతున్నామన్నారు. రానున్న రోజుల్లో ఢిల్లీలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ కార్యక్రమం జరగనుందన్నారు. వైబ్రంట్ విలేజర్స్ పేరుతో పర్యాటకులకు ఆకర్షించేలా భారత సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామాలను టూరిస్ట్ అట్రాక్టివ్ డెస్టినేషన్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మ్యారేజ్ ఇండియా అనే కొత్త ఆలోచనలతో ముందుకు పోతున్నామన్నారు. భారత్‌లోని అనేక ప్రాంతాల్లో హోం ప్లేస్‌ను పెంచేందుకు తోడుతున్నామని, దీని ద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అన్ని రాష్ట్రాలతో కలిసి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.




ఆదివారం హైదరాబాద్‌లోని నిర్వహించిన పర్యాటకరంగ సదస్సులో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# కొత్త మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

## సచివాలయంలో కొలువుదీరనున్న మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 10:** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు దీరడంతో కొత్త మంత్రులకు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో పలు అంతస్తుల్లో ఛాంబర్లు కేటాయించారు. ఇప్పటికే రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారంనాడు 5వ ఫ్లోర్‌లో రూమ్ నెం.10,11,12లలో పదవీ బాధ్యతలు చేపట్టారు. మిగతా 10 మంది మంత్రులకు ఛాంబర్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రకటించింది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క(ఆర్థిక, ప్రణాళిక,విద్యుత్)కు రెండో అంతస్తులో రూమ్ నె.10,11,12,నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి(నీటిపారుదల,సివిల్ సప్లయీస్)కి నాలుగో అంతస్తు రూమ్ నెం.27,28,29,దామోదర్ రాజనర్సింహ్మ(వైద్య,ఆరోగ్య,సైన్స్ టెక్నాలజీ)కు రెండో అంతస్తులో రూమ్ నెం. 13,14,15,డి.శ్రీధర్‌బాబు(ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాలు)కు3వ అంతస్తు రూమ్ నెం.10,11,12,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(రెవెన్యూ, హౌజింగ్, ఐ అండ్ పిఆర్)కి గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెం.10,11,12,పొన్నం ప్రభాకర్(రవాణా,బీసీ)కు 5వ అంతస్తు రూమ్ నెం.27,28,29, కొండా సురేఖ(అటవీ,దేవాదాయ)కు 4వ అంతస్తు రూమ్.నెం.10,11,12, డి.అనసూయ సీతక్క(పంచాయతీరాజ్,మహిళా శిశు సంక్షేమం)కు మొదటి అంతస్తు రూమ్ నెం.27,28,29,తుమ్మల నాగేశ్వర్‌రావు (వ్యవసాయం, చేనేత)కు మూడో అంతస్తు రూమ్ నెం.27,28,29,జూపల్లి కృష్ణారావు (ఎక్సైజ్, టూరిజం)కు నాలుగో అంతస్తు రూమ్ నెం.13,14,15లను కేటాయించారు. వీరంతా రెండు, మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# తెలంగాణ వచ్చినరోజు కంటే ఎక్కువ సంతోషంగా ఉంది

## ఎక్సైజ్, టూరిజం మంత్రిగా జూపల్లి బాధ్యతల స్వీకారం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వచ్చిన రోజు ఎంత సంతోషంగా ఉందో ఇప్పుడు అంతకు రెట్టింపు సంతోషం ఉందని ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి, నీళ్ల నిధులు నియామకంతో పాటు ఆత్మగౌరవం కూడా ముఖ్యమేనని వ్యాఖ్యానించారు. ఆదివారం తెలంగాణ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రిగా సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంత పాలన పోయి రాష్ట్ర ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియా రుణం తీర్చుకున్నారని వ్యాఖ్యానించారు. రాబోయే కాలంలో గతంలో కంటే భిన్నంగా పాలన ఉంటుందనీ, శాఖ ఏదైనా వంద శాతం న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. టూరిజం శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన జరిగిన అగ్ని ప్రమాదం ఘటనపై విచారణకు ఆదేశించామనీ, త్వరగా నివేదిక ఇవ్వాలని హెచ్‌వోడీని ఆదేశించామన్నారు. తొమ్మిదేళ్ల అస్తవ్యస్థ పాలనను తాము చక్కదిద్దామనీ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పాతాళానికి పోయింది. ఎవర్నీ వదలమని ఈ సందర్భంగా జూపల్లి హెచ్చరించారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను ప్రభుత్వం రాజీనామా కోరనుందా?

## సభ్యులను కూడా కోరే అవకాశం!

## కమిషన్‌పై నిరుద్యోగులకు నమ్మకం లేదని భావిస్తున్న సర్కార్

## త్వరలో టిఎస్‌పిఎస్‌సిపై సమీక్ష నిర్వహించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్( టీఎస్‌పీఎస్‌సీ) రద్దు కాబోతుందా? అనే సందేహాలు వ్యక్తం అతున్నాయి. గతంలో జరిగిన పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీకేజీ కావడం.. అక్రమాలు జరిగిన నేపథ్యంలో కమిషన్‌ను ప్రక్షాళన చేయాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం బోర్డు చైర్మన్, సభ్యులను రద్దు చేయడానికి అధికారం, అవకాశం లేనుందున.. వారినే స్వయంగా రాజీనామా చేయమని కోరే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియ కొద్ది రోజుల్లోనే జరిగే అవకాశం ఉన్నట్టు కూడా తెలుస్తోంది. రాష్ట్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఇప్పుడున్న టీఎస్‌పీఎస్‌సీ బోర్డుపై నమ్మకం లేదు. గ్రూప్-1తోపాటు ఇతర పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాలు లీకేజ్ అయినందున పరీక్షల నిర్వహణను ప్రస్తుతం ఉన్న బోర్డుతో నిర్వహిస్తే నిరుద్యోగులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా.. కమిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా టీఎస్‌పీఎస్‌సీని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. రాజకీయ పార్టీలతోపాటు విద్యార్థి, యువజన సంఘాలు, నిరుద్యోగ సంఘాలు కూడా టీఎస్‌పీఎస్‌సీ కమిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నిరుద్యోగులు తమ నిరసనను అధికార పార్టీపై చూపించి ప్రతిపక్ష కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వివిధ పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజ్‌కి కారణమైన కమిషన్‌తోనే పోటీ పరీక్షలను నిర్వహించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం లేనట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బోర్డును ప్రక్షాళన చేసే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. అందులో భాగంగానే కమిషన్ చైర్మన్‌తోపాటు.. సభ్యులను కూడా రాజీనామా చేయాలని కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం తేలిన తరువాతనే రాష్ట్రంలో పోటీ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే వచ్చే ఏడాది జనవరి 6, 7 తేదిల్లో గ్రూప్-2 పరీక్షను నిర్వహించడానికి గతంలో కమిషన్ తేదిలను ప్రకటించింది. ప్రభుత్వం ఆలోచన వేరేగా ఉన్న నేపథ్యంలో జనవరిలో గ్రూప్-2 జరుగుతుందా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కమిషన్ సరిగా వ్యవహారించకపోవడం వల్లనే రెండు సార్లు నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కమిషన్‌పై నిరుద్యోగులకు నమ్మకం లేకపోవడంతో.. కమిషన్‌ను మార్చిన తరువాతనే మిగిలిన పరీక్షలు జరిగే అవకాశం ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విద్యుత్ శాఖతోపాటు రవాణా శాఖలపై ఇప్పటికే సమీక్షను నిర్వహించారు. త్వరలోనే టీఎస్‌పీఎస్‌సీపై కూడా సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కమిషన్‌పై ప్రభుత్వం సమీక్ష నిర్వహించిన అనంతరమే పోటీ పరీక్షల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# రెవెన్యూ సంఘాలతో త్వరలో భేటీ : మంత్రి పొంగులేటి

## అన్ని విధాలా సహకరిస్తాం : ట్రెసా, డిప్యూటీ కలెక్టర్ల సంఘం



**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి ఆయా సంఘాలతో త్వరలో బేటీ కానున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ట్రెసా) ఆధ్వర్యంలో అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్‌లతో కూడిన ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాసరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు పూర్వ వైభవం తేవాలనీ, గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వీఆర్వో, వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలనీ, కంప్యూటర్ ఆపరేటర్లను రెగ్యులరైజ్ చేయాలనీ కోరారు. అలాగే, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు చేర్చడానికి రెవెన్యూ ఉద్యోగులంతా రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారనీ, ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌కు సంబంధించి భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందిస్తామనీ, ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు మేలు జరగాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలని సూచించారు. దీనిపై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమావేశం ఏర్పాటు చేసి రెవెన్యూ సమస్యలను పరిష్కరించేలా తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఏ.నర్సింహ్మారెడ్డి, విజయేందర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్, ట్రెసా నేతలు నిరంజన్, అన్వర్, నాగమణి, శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్, వాణి తదితరులు పాల్గొన్నారు. కాగా, వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

తెలంగాణ ప్రభుత్వం
మెదక్ మునిసిపాలిటీ కార్యాలయం
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)

మెదక్ మునిసిపాలిటీలోని "చికెన్, మటన్ మరియు ఫిష్ వ్యర్థపదార్థ సేకరణ" నిమిత్తం కండిషన్ ఆధారిత వాహనాలను వారే ఏర్పాటు చేసుకొనే మరియు అనుభవం గల ఏజన్సీల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI) ఆహ్వానించబడుతోంది. 1. చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాల సేకరణకు, ఏజన్సీ వారి, వాహనాలు కలిగి వుండవలెను. 2. ప్రొసెసింగ్ యూనిట్‌తో ఏజన్సీ టైఅప్ చేసుకొనవలెను మరియు సంబంధిత డాక్యుమెంట్లు కూడా దాఖలు పరచవలెను. ఆసక్తి గల ఏజన్సీలు వారి కొటేషన్లను మెదక్ మునిసిపాలిటీలో 11.12.2023 నుండి దాఖలు చేయవచ్చును మరియు దాఖలుకు చివరి తేది: 15.12.2023 మ.03.00గం.వరకు. దరఖాస్తుదారుడు కొటేషన్‌లో "చికెన్, మటన్ మరియు ఫిష్ వ్యర్థాల సేకరణ ఫీజు" సొమ్ము (12 నెలలు) కాలానికి పేర్కొనవలెను మరియు టెండర్‌లో పాల్గొనటానికి మెదక్ మునిసిపాలిటీ, మునిసిపల్ కమిషనర్ పేరిట తీసిన రూ.10,000/- EOI డాక్యుమెంట్లకు (తిరిగి-పొందడానికి వీలులేని విధంగా) డిమాండ్ డ్రాఫ్ట్ జతపరచవలెను. ఆసక్తి వ్యక్తీకరణ డాక్యుమెంట్లు ఇతర నియమ నిబంధనలకు ఉ.10.00గం. నుండి సా.5.00గం.వరకు మెదక్ మునిసిపాలిటీ కార్యాలయాన్ని (లేదా) ఏ విచారణలకైనా దయచేసి కమిషనర్ మెదక్ మునిసిపాలిటీ లేదా మునిసిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్, మునిసిపాలిటీ 9154293322 సంప్రదించండి.

సం/-. కమిషనర్, మెదక్ మునిసిపాలిటీ.
DIPR.No.8518-PP/CL/Advt/1/2023-24 తేదీ: 08.12.2023

# ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేసి తీరుతాం




ఆదివారం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాలక్ష్మీ లోగోలను ప్రదర్శిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, పొంగులేటి తదితరులు

## చెప్పినట్లుగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు

## మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటి

## ఖమ్మంలో మహాలక్ష్మీ పథకం ప్రారంభం

**ఖమ్మం, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఖమ్మం పాత బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ బస్సును రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ఖమ్మం పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రయాణీకులను ఉద్దేశించి మాట్లా డుతూ.... కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన తొలి 100రోజుల్లో ఇచ్చిన 6గ్యారంటీలు హామీలను అమలు చేస్తామని ఇచ్చిన మాటను విశ్వసించి రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసమే సంపద సృష్టిస్తామని, రాష్ట్ర వనరులు రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తామని ఆయన తెలిపారు. సంపద సృష్టించి ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. కాంగ్రెష్ ప్రకటించిన 6గ్యారంటీలలో అధికారంలోకి వచ్చిన 2రోజుల్లోనే 2గ్యారంటీలు అమలు చేసి చూపించామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పినట్లుగానే తూచ తప్పకుండా అమలు చేస్తున్న దానికి మీరే సాక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు కంకణ బద్దులమై పనిచేస్తామన్నారు. కొలువులు, ఇండ్లు, నీటి పారుదల, ఇంటి స్దలాలు, పోడు భూముల సమస్యల పరిష్కారం కొరకు ప్రజుల అధికారుల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సిన దుస్తితి ఇక ఉండదని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్న 6గ్యారంటీల్లో 2 గ్యారంటీలను 2రోజుల్లోనే అమలు చేశామని, మిగతా గ్యారంటీలు త్వరలోనే కార్యరూపం దాల్చుతాయన్నారు. అనంతరం రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాకల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... 6గ్యారంటీల ద్వారా ప్రజలకు ఇచ్చిన భరోసాలో 2రోజుల్లోనే 2 గ్యారంటీలను అమలు చేశామన్నారు. శనివారం నుండి ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. నిరుపేదల ఆర్గోగ్య రక్షణకు, రూ. 5లక్షల పరిమితి ఉన్న ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేస్తు న్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్, టీఎస్ ఆర్టీసీ ఆర్‌ఎం వెంకన్న, డీఆర్డీవో విద్యాచందన, డిడబ్ల్యువో సుమ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వార్త


మనుషులకు వారి అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు. -నెపోలియన్

# అధినేతల్లో పెరుగుతున్న పదవీకాంక్ష!

ప్రజాజీవితం పేరుతో రాజకీయాల్లోకి చేరి ఒక్కసారి పదవిని చేపట్టిన అధినేత ఎవ్వరికైనా సరే పదవీకాంక్ష పెరిగిపోతోంది. ఒకటిని జీర్ణించుకోలేకపోతున్నారు. అది భారత్ అయినా ఇతరప్రపంచదేశాల్లో ఏదైనా సరే అదే తీరు. అదే ధోరణులు బలంగా వీస్తున్నాయి. ఇందుకోసం అవసరమైన రాజ్యాంగ సవరణలు సైతం తెచ్చుకుంటున్నారు. పదవిలో ఉండగానే భవిష్యత్తులో అడ్డంకులు లేకుండా చక్కబెట్టుకుంటున్నారు. ఆసియాలోని అగ్ర రాజ్యం అయిన చైనాలో జిన్‌పింగ్ అదే ధోరణిలో వెళుతున్నారు. రాజ్యాంగ సవరణలు అంటే చైనా పీపుల్స్ పార్టీని సైతం తనకు అనుకూలంగా తీర్మానాలు చేసుకున్నారు. దీనితో ఒకవిధంగా చెప్పాలంటే రాజకీయ కొన్ని తరాలపాటు తానే అధ్యక్షుడిగా కొనసాగేందుకు అవసరమైన అధికార చట్టాన్ని రూపొందించుకున్నారు. ఇప్పుడు యూరోప్‌లో అత్యంత కీలకదేశం అయిన రష్యాలో కూడా ఇదే పరిస్థితి అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ మరోసారి ఎన్నికయ్యేందుకు ఇప్పటినుంచే ప్రతిపాదనలు సిద్ధంచేసుకున్నారు. అంతేకాకుండా వచ్చే ఏడాది మార్చి 17న అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయని కూడా ప్రకటించారు. ఆనాటి బోరిస్ ఎల్ట్‌సిన్ నుంచి 1999లో అధికారం చేపట్టిన తర్వాత అప్పటినుంచి అప్రతిహతంగా ఆ పదవిలో కొనసాగుతూనే ఉన్నారు. తర్వాత జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో 53శాతంఓట్లు సాధించిన ఆయన ఆ మరుసటి ఎన్నికల్లో 71.3శాతం ఓట్లు రాబట్టుకున్నారు. దిమిత్రి మెద్వెదేవ్ ఆనాడు అధ్యక్షుడుగా కొనసాగితే పుతిన్‌ప్రధానిగా కొనసాగారు. క్రమంగా తన పట్టును కాపాడుకుంటూ వచ్చిన పుతిన్ రష్యా అధ్యక్షుడుగా జోసెఫ్ స్టాలిన్ తర్వాత సుదీర్ఘకాలం అధ్యక్షుడుగాచేసిన నేతగా ఎదిగారు. ఇపుడు మళ్లీ మరో ఆరేళ్లపాటు కొనసాగేందుకు వీలుగా తనపావులు కదుపుతున్నారు. పాశ్చాత్య ప్రపంచం మొత్తం పుతిన్‌ను యుద్ధనేరస్తుడుగా భావిస్తారు. నియంతగా కూడా వర్ణిస్తారు. అయితే ప్రజాభిప్రాయసేకరణలో మాత్రం పుతిన్‌కు 80శాతంరేటింగ్ వచ్చింది. ఉక్రెయిన్‌పై యుద్ధంతో ఓవక్క తన దేశంపై ఇబ్బడిముబ్బడిగా పశ్చిమదేశాలు ఆంక్షలు పెంచేసాయి. రష్యాతో ఎలాంటి డీల్స్ పెట్టుకోవద్దని కూడా ప్రకటించాయి. అయినా కూడా పుతిన్ తనదైన శైలిలో ముందుకు పోతూ ఆర్థికవ్యవస్థను చక్కపెట్టుకోవాలనే తపనతో ఉన్నారు. అమెరికా ఇతర పాశ్చాత్యదేశాలను వ్యతిరేకించే దేశాలతో దోస్తీకి దిగి తన రాజకీయ చతురతను చాటి చెప్పారు. ముఖ్యంగా చైనా, ఉత్తరకొరియా,చెకోస్లేవేకియా వంటి దేశాలు రష్యాకు పొరుగుననే ఉన్న బెలారస్, హంగరీ, పోలాండ్ వంటివి ఆయనకు అండగా కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన పుతిన్ తన ప్రతిష్ఠకు మచ్చరాకముందే అధ్యక్షుడుగా మరోసారి కొనసాగాలన్న తపనతో ఉన్నారు.

ఇందుకోసం ప్రతిపక్షాలను ఏరిపారేస్తున్నారన్న విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ప్రభుత్వ విధానాల్లో లోపాలను ఎత్తిచూపించిన ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్నీని జైలుకు పంపించారు. ఇలా తనకు ఎదురుతిరిగిన నాయకులందరినీ జైళ్లకు పంపించారు. కొందరయితే ఇతర దేశాలకు పోయి ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పుడున్న ఎన్నికల్లో కూడా పుతిన్‌కు నామమాత్రపు పోటీయే అని చెప్పాలి. ఆనాడు పోటీచేసిన కమ్యూనిస్టు నేత పావెల్ గ్రుడినిన్ మళ్లీపోటీచేయవచ్చని అంచనా. రష్యాలో దొంగలు, నేరస్తులు పాలిస్తున్నారని విమర్శించిన నవాల్నీ జైలులో పరిమితం అయిపోయారు. రష్యా నేషనలిస్టు ఇగర్ గిర్కిన్ సైతం కస్టడీలో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆరుగురు పోటీచేసినా ఈసారి ఎన్నికల్లో ఆ పోటీ కూడా ఉండక పోవచ్చన్నది అంచనా. రష్యా ఆర్థికవ్యవస్థను పటిష్ఠపరిచే పనులతోపాటు రక్షణరంగం బలోపేతం ప్రపంచదేశాలకు విక్రయించడంలో రష్యాతనకు తానేసాటి.ఒకప్పుడు అమెరికా పోటీ వచ్చినప్పటికీ పెంచుతున్నా రష్యాఉత్పత్తులపై ఏమాత్రం ఎక్కడా తగ్గలేదు. అదే విధంగా ప్రధాన వనరులు ఉన్న చమురు,గ్యాస్ సరఫరాలు కూడా ఉన్నాయి. ఈనేపథ్యంలోనే పుతిన్ తన మొండి వైఖరిని వీడకుండా మరోసారి అధ్యక్షపదవికి పోటీచేస్తానని ప్రకటించారు. వాస్తవానికి గతంలోనే ఉభయసభల్లో రాజ్యాంగ సవరణలు తెచ్చి మరో రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగేందుకు మార్గం ఏర్పాటుచేసుకున్నారు.ఒకప్పటి రష్యా అధ్యక్షులు జోసెఫ్ స్టాలిన్, లియోనిద్ బ్రెజ్నేవ్‌ల 18 ఏళ్ల కాలాన్ని మించి ఇపుడు పుతిన్ పదవిలో కొనసాగుతున్నారు. ఇలా ఈ రష్యా చైనా దేశాలేకాదు యూరోపియన్ దేశమైన అజర్‌బైజాన్ కూడా ఇదే రూటులో వెళుతోంది. దీన్నిబట్టి చూస్తే దేశాధినేతల్లో ప్రజాసేవకంటే పదవీకాంక్ష పెరుగుతున్నదనే స్పష్టం అవుతోంది. కేవలం ఈ మూడు దేశాలే కాదు ప్రపంచదేశాల్లో అత్యధికంగా చిన్నదేశాల్లోనే ఈ పదవీకాంక్ష రాజకీయాలు కొనసాగుతున్నాయి. తిరుగుబాటుతో అధ్యక్షపదవిని కైవసం చేసుకోవడంలేదంట ఎన్నికలను ఏకపక్షం చేసుకోవడం ద్వారా తమ పదవులను రక్షించుకుంటున్నారు. దేశ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత పరిరక్షణ పేరిట తమకే అవగాహన ఉందంటూ ఈ నేతలు పదవీకాంక్షతో రగిలిపోతున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ఈ నాయకులు మళ్లీ పదవిలోకి రావడం అనేది అసంభవం అని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. అందుకే పదవుల కోసం అవసరమైనన్ని అడ్డదారులు తొక్కుతూ తమకు అనువుగా మొత్తం వ్యవస్థలనే మార్చేసుకుంటున్నారు. మొత్తం మీద నేతల్లో పెరుగుతున్న పదవీకాంక్ష ఆదేశ రాజ్యాంగ స్వరూప స్వభావాలనే మార్చేస్తున్నది. సవరణలు తెచ్చుకోవడం ద్వారా తమ పదవిని కాపాడుకునేందుకే అధినేతలు పాలకులాడుతున్నారనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్ వెబ్‌స్టర్

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యం గల వ్యక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥ రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### నోటిఫికేషన్లు జారీ చేయాలి

దేశంలో మహిళలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా నిర్మూలించడానికి ఎన్నిచట్టాలు తీసుకొచ్చినా నేరాల సంఖ్య పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. అలాగే వీటిని ఎదుర్కోవడానికి కీలకమైన మహిళా పోలీసుఅధికారుల కొరత ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా ఉందని ఇటీవలే కేంద్రం తమ నివేదికలో వెల్లడించింది. పోలీసు శాఖలో కనీసం 33 శాతం మంది మహిళలు ఉండాలని 2013 నుంచి ఐదుసార్లు అడ్వైజరీలు కేంద్రప్రభుత్వం జారీచేసిన అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదు. కావునా స్త్రీల రక్షణ కోసం ప్రవేశపెట్టిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. అలాగే పోలీసు సిబ్బంది నియామకాల్లో మహిళల సంఖ్య పెరిగేలా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లు జారీ చేయాలి. అప్పుడే వారికోసం తీసుకొచ్చిన చట్టాలకు సార్థకత ఏర్పడుతుంది.

-జక్కుల నేహా, ముప్కాల్, నిజామాబాద్

### అర్హులకే రైతు భరోసా

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడి పథకం ఇంతకు ముందు ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధులా కాకుండా అర్హులైన రైతులకు, కౌలుదారులకు మాత్రమే వర్తింపచేయాలి.తెలంగాణ రాష్ట్రంలో చిన్న, సన్నకారు రైతులు దాదాపు 90 శాతం ఉన్నారు. వీరికి మాత్రమే పెట్టుబడి సాయంఅందేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పెద్ద భూస్వాములను,ఈ పథకం నుంచి మినహాయించాలి. తద్వారా ప్రజాధన దుర్వినియోగాన్ని తగ్గించి సామ్యవాద ప్రజాస్వామ్యాన్ని సాధించాలి.

-శాగశ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ప్రజావాణి నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్‌అమలులో ఉన్నందున రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసి కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కావునా11వ తేదీ సోమవారం నుంచి అన్ని జిల్లాల్లోని కలెక్టర్ ఆఫీసుల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలి. ఇప్పటికే ప్రజలు, రైతులు వారికున్న సమస్యలతో ఆవేదన చెందుతున్నారు.కావునా ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి నిర్వహిస్తే బాగుంటుంది. అలాగే ప్రజావాణిలో సమస్యలపరిష్కారంలో తీవ్రకాలయాపన జరుగుతుందనే విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

-కె.శ్రావణ్, కొండాపూర్, జనగామజిల్లా

### రైళ్లల్లో సౌకర్యాలు కల్పించాలి

రైళ్లు భారతీయ ఆర్థికవ్యవస్థకు జీవనాడి లాంటిది.ప్రతి సంవత్సరం ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా అదే సంఖ్యలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు పెరగడం లేదు. ప్రతిరోజూ లక్షలాదిప్రయాణికులు తమ ప్రాణాలుచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. రద్దీ సమయాలలో లిఫ్ట్, ఎక్స్‌లేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం. సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీలసంఖ్య తక్కువగా ఉండటంవలన స్లీపర్‌కోచ్‌లలో సామాన్య ప్రయాణికులు ఎక్కడంతో ఎక్కువ ధరచెల్లించి రిజర్వు టికెట్ తీసుకున్నవారు అసౌకర్యం గా ప్రయాణం చేస్తున్నారు. బోగీలలో కెపాసిటీకిమించిన ప్రయాణికులుఉండటం మూలాన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. నీటి కొరత కారణంగా వాటిని ఉపయోగించుకోలేకపోతున్నారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించబడ్డవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించాలి.

-ఆళవాందర్ వేణుమాధవ్, హైదరాబాద్

### పొంచి ఉన్న ప్రమాదం

భారత్‌కు ప్రమాదం పొంచి ఉంది నిజమే. విదేశాంగ విధానం పరంగా గ్లోబల్ సౌత్ లీడర్‌గా ఎదగాలి అనుకుంటున్న భారత్‌కు మాలదీవులు, మయన్మార్, చైనా, పాకిస్థాన్ నుండి సవాల్ ఎదురుకాబోతోంది బంగ్లాదేశ్‌లో కూడా త్వరలో ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో షేక్ హసీనా ఒకవేళ అధికారంలోకి రాకపోతే అది కూడా ఇండియాకు వ్యతిరేకంగా వెళ్లే ప్రమాదం ఉంది.చైనా విసిరిన వన్‌బెల్ట్ వన్ రోడ్ వలలో చాలా చిన్న దేశాలు చిక్కుకొని ఇవ్వాళ అభివృద్ధి సాకుతోచైనా అప్పుల ఊబిలో చిక్కుకొని విలవిలలాడుతున్నాయి. దానికి పాకిస్థాన్ శ్రీలంక సజీవ ఉదాహరణలుగా ఉన్నాయి. అయితే ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటి? గ్లోబల్ సౌత్‌లోని అన్ని దేశాలను కలుపుకొనిపోవడమే కాదు.

-భారత అవినాష్, జనగామ

### ఆరు గ్యారంటీల అమలుపై ఆసక్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుతీరింది. ఎన్నికల ప్రచార సమయంలో కాంగ్రెస్‌ఇచ్చిన ఆరుగ్యారంటీ పథకాల అమలుపై ఇప్పుడు ఆసక్తి మొదలైంది. మహిళలు, రైతులు, యువత, ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిగా నమ్మి కాంగ్రెస్ వెంట నిలిచారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్‌రెడ్డి కూడా ఆరు గ్యారంటీ పథకాల అమలు దస్త్రంపై తొలి సంతకం చేశారు విద్యకు భరోసా కల్పించే యువ వికాసం పథకంఅమలు కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కొత్త ప్రభుత్వం ముందు ఉన్న సవాళ్లు!

**రేవంత్ రెడ్డి పాలనని కెసిఆర్ పాలనని ప్రజలు బేరీజు వేసి చూసే క్రమంలో రేవంత్ రెడ్డి పనితీరు మెరుగ్గా లేకపోతే ఆ ప్రభావం ప్రభుత్వ మనుగడపైన పడుతుందనడంలో సందేహమే లేదు. తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై ప్రశ్నించే తత్వము ఆత్మగౌరవం మెండుగా ఉన్న ప్రజలను వారి ఆకాంక్షలమేరకు పాలించి మెప్పిం చడం కత్తి మీద సామే. ఈ సవాల్‌ని రేవంత్ రెడ్డి లాంటి డైన మిక్ లీడర్ ఎంత వరకు స్వీకరించి విజయం సాధిస్తారో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో కూడిన ప్రజాస్వామ్య పాలన మార్పు కోరుకున్నారు అనేది వాస్తవం. కాంగ్రెస్ నుంచి దానిని ఆశిస్తున్నారనేది సత్యం.**



డాక్టర్ తిరునహరి శేషు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన రెండు ఎన్నికలలో ఓటమి పాలై దరిదాపు 10 సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మూడోసారి జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో అనూహ్య విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురుకాబోతున్నాయి. రాజకీయ సవాళ్లతో పాటు పాలనాపరమైన సవాళ్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన గ్యారంటీలు, మేనిఫెస్టో హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వంపై ఉంది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ప్రజలు ఆకాంక్షలను ప్రజల సమస్యలను తీర్చడమే కాదు ప్రజల మనోగతానికి అభీష్టానికి అనుగుణంగా పాలన అందించాల్సిన గురుతరమైన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలి. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన పార్టీ అధినేత ప్రభుత్వ అధినేత ఒకరే కాబట్టి పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి గ్యాప్ కనిపించలేదు.కానీ కాంగ్రెస్ పార్టీ బిఆర్‌ఎస్ లాగా ప్రాంతీయ పార్టీ కాదు. అది ఒక జాతీయ పార్టీ కాబట్టి జాతీయ నాయకత్వాన్ని రాష్ట్ర పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయంతో నడిపించే క్లిష్టమైన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉంటుందనే విషయాన్ని గమనించాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అనేక సందర్భాలలో అనేక విషయాలపై పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం కొరవడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కాంగ్రెస్ లాంటి పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని అంతర్గత ప్రజాస్వామ్యం పేరుతో సొంత పార్టీ నేతలే ప్రతిపక్షాల కంటే బలంగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను విమర్శించిన సందర్భాలే ఎక్కువ. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ అధినేత ఒకవైపు, పార్టీని మరొకవైపు ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లకపోతే ఆ ప్రభావం పాలనపై పడుతుందడంలో సందేహం లేదు.గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీఆరుగ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 66 అంశాలతో కూడిన మేనిఫెస్టో భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఈ హామీల ద్వారా ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ఆశలను రేకెత్తించింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలను, గ్యారెంటీలను అమలు చేయడానికి దరిదాపు నాలుగు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరమవుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రెండు లక్షల 90వేల కోట్ల రూపాయలు మాత్రమే. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో తాను ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే మరొక లక్ష కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ అవసరమవుతుంది. కాబట్టి కొత్త ముఖ్యమంత్రికి ఎదురయ్యే అతి పెద్ద సవాల్ హామీల అమలుకు కావాల్సిన నిధులను సేకరించడం. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీలను అమలు చేయడానికి 52వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి దరిదాపు 80 వేలకోట్ల రూపా



యలు అవసరమవుతున్నాయి. కాబట్టి ముందుగా ఈ ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి కావాల్సిన నిధులను సేకరించాల్సి ఉంటుంది. గత ప్రభుత్వం రైతుబంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్ల అమలు కోసం పెద్దఎత్తున అప్పులు చేసింది. భూములు అమ్మిందనే విమర్శలను ఎదుర్కొంది. గృహ వినియోగదారులకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్తును అందించడానికి దరిదాపు 3431 కోట్ల రూపాయలు అవసరమవుతుందని విద్యుత్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందించడమే కాదు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వలేని పక్షంలో, కాంగ్రెస్ పార్టీ తన హామీలను అమలు చేయలేని పక్షంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి పెద్దఎత్తున విమర్శల పాలయ్యే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు మనుగడ తన హామీల అమలుపైనే ఉందనే విషయాన్ని గమనించాలి. గత రెండు ఎన్నికలలో 2014లో గానీ, 2018లో గానీ శాసనసభలో బలమైన ప్రతిపక్షం ఏర్పడలేదు. అలాగే ఫిరాయింపులను ప్రోత్సహించిన పాలక పక్షం ప్రతిపక్షాల బలాన్ని తగ్గించగలిగింది. దానితో శాసనసభలో పాలక పక్షానికి పెద్దగా ఇబ్బందులు ఎదురుకాలేదు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ ముఖ్యమంత్రి పాలకపక్షం శాసనసభలో బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కొని ప్రభుత్వాన్ని నడపాలి. శాసనసభలో ప్రతిపక్షంలో 54 మంది సభ్యుల బలం కలిగి ఉంది. కాబట్టి అనేక విషయాలలో బిల్లుల విషయంలో పాలకపక్షాన్ని ఇబ్బందిపెట్టే అవకాశం లేకపోలేదు. ప్రభుత్వపక్షంలో సాధారణ మెజారిటీ కేవలం 65 మంది సభ్యుల బలం మాత్రమే కలిగి ఉంది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల, విధానాల వల్ల ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోతుంటే ప్రభుత్వ ఎమ్మెల్యేల బలం తగ్గిపోయి ప్రభుత్వం మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి చాలాజాగ్రత్తగా పాలనాపరమైన నిర్ణయాలలో ఆరోపణలకి, అవినీతికి తావులేకుండా ప్రజల మన్ననలను పొందాల్సి ఉంటుంది. ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా చాకచక్యంగా పాలనను ముందుకు నడిపించడం ముఖ్యమంత్రికి సవాలే. తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి పాలనా అనుభవం లేదు. గతంలో ఒక్కసారి కూడా కనీసం మంత్రిగాబాధ్యతలు చేపట్టలేదు. కానీ ఏకంగా ముఖ్యమంత్రిగా వ్యవహరించబోతున్నారు. కాబట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా మంత్రులుగా పనిచేయకుండానే ఏకంగా ముఖ్యమంత్రులు కాగలిగారు. గతంలో పాలన అనుభవం లేని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిని అత్యంత బాధ్యతాయుతమైన పదవిగా కాకుండా గుంపు మేస్త్రి పదవిగా భావిస్తే కచ్చితంగా సమస్యలు ఎదుర్కొంటారు. రేవంత్ రెడ్డి పాలనని కెసిఆర్ పాలనని ప్రజలు బేరీజు వేసి చూసే క్రమంలో రేవంత్ రెడ్డి పనితీరు మెరుగ్గా లేకపోతే ఆ ప్రభావం ప్రభుత్వ మనుగడపైన పడుతుందనడంలో సందేహమే లేదు. తెలంగాణ లాంటి ఉద్యమ నేలపై ప్రశ్నించే తత్వము ఆత్మగౌరవం మెండుగా ఉన్న ప్రజలను వారి ఆకాంక్షలమేరకు పాలించి మెప్పించడం కత్తి మీద సామే. ఈ సవాల్‌ని రేవంత్ రెడ్డి లాంటి డైనమిక్ లీడర్ ఎంత వరకు స్వీకరించి విజయం సాధిస్తారో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో కూడిన ప్రజాస్వామ్య పాలన మార్పు కోరుకున్నారు అనేది వాస్తవం. కాంగ్రెస్ నుంచి దానిని ఆశిస్తున్నారనేది సత్యం. ●

# ప్లాస్టిక్ మానవాళి పాలిట శాపం

డి.జయరాం

భూమిపై రోజురోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, తుఫానులు, పిడుగులు వంటి విపత్తులను పరిశీలిస్తే రానున్న రోజులలో భూగోళంపై సమస్త జీవరాశులు ఉనికి ఎలా ఉంటుందో,ఏమో అనే సందేహం కలుగక మానదు. వీటికి ఎన్నోకారణాలు ఉండవచ్చు. కానీ కారకుడు మాత్రం వంద శాతం మనిషే. మనిషి సుఖం కోసం పర్యావరణాన్ని కాలుష్యం చేసి ప్రకృతిపట్ల తీసుకున్న అనాలోచిత చర్యల ఫలితమే ఈ విపత్తులు. అటువంటి కాలుష్యాలలో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటి. ప్రపంచవ్యాప్తంగా గత యేడాది సుమారు 390.8 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తిచేశారు. మనదేశంలో యేటా సుమారు 3.10 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ఉత్పత్తి అవుతున్నది. ఇది ఇలా వుంటే 2030నాటికి 619 మిలియన్ టన్నులు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. పెన్నుల నుండి ఎలక్ట్రానిక్ పరికరాలు, బొమ్మలు,ఆహార నిలువలకి ఉపయోగించే కవర్లు, ఆట వస్తువులను, పి.వి.సి పైపులు, గ్లాసులు మొదలైన వస్తువులు ప్లాస్టిక్‌తోనే తయారవుతున్నాయి.ప్లాస్టిక్ అనేది చౌకగాను, సౌకర్యవంతంగా ఉండడంవలన మన జీవితంలో చాలా ఎక్కువగా పెనవేసుకుపోయింది. స్వతహాగా ప్లాస్టిక్ విషపూరితం కాదు వాటి వ్యర్థాల వలన మానవునికి,పర్యావరణానికి వచ్చే ముప్పుఅంతా ఇంతా కాదు. కిరాణా సంచులు, ఆహార పదార్థాలను నిల్వ చేసే సంచులు, నీటిబాటిల్స్, మూతలు,టీ,కాఫీ కప్పులు, హోటళ్లలో ఆహార పదార్థాలు ప్యాకింగ్ కొరకు, డ్రింక్ బాటిల్స్, ద్రవ ఔషధాలు నిల్వలో,సిరంజీల కొరకు ప్లాస్టిక్‌ని విరివిగా ఉపయోగిస్తున్నారు.ఐదువందల మిలియన్ల ప్లాస్టిక్ సంచులను ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా తయారు చేస్తున్నారు. ఇందులో తొంభై శాతం ఒకసారి వాడి పారేసేవే. ప్లాస్టిక్ మన జీవితాలని చిన్నాభిన్నం చేస్తుంది. ఇది మన ఆరోగ్యానికి ప్రమాదమని తెలిసినా దీని వినియోగాన్ని తగ్గించుకోలేకపోతున్నాం. వీధులు, మురికి కాలువలు, ప్లాస్టిక్ చెత్తతో నిండుతున్నాయి. ఇటువంటి ప్లాస్టిక్ భూమిలో కలవడానికి సుమారు వెయ్యిసంవత్సరాలు పడుతుంది. దీనిమూలంగా నేల కాలుష్యం జరిగి భూగర్భజలాలు విషపూరితం అవుతున్నాయి.కాల్చితే పర్యావరణ కాలుష్యం జరుగుతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని దీని వలన తరచూ అడవులు కాలిపోతున్నాయి.ప్రతి సంవత్సరం 8మిలియన్ టన్నుల కంటేఎక్కువ ప్లాస్టిక్ సముద్రాలలో కలుస్తుంది. సముద్ర ఉపరితలంలో 40 శాతం ప్లాస్టిక్ చెత్తతో కప్పబడి ఉన్నదని, ఇది ఇలా కొనసాగితే 2030సంవత్సరం నాటికి సముద్రంలో



చేపలకంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో ఉన్న జంతువులు, చేపలు శరీరంలోనికి ప్రవేశించి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తున్నాయి. కొవిడ్-19 అంటువ్యాధిని తగ్గించడానికి ఒకసారి మాత్రమే ఉపయోగించే మాస్కులు, పిపిఇ కిట్లు, శానిటైజర్లు నిలువ చేసే సీసాలు,లాక్డౌన్ సమయంలో ప్యాకేజ్డ్ ఆహారపదార్థాలలో ప్లాస్టిక్‌ని మరింత ఎక్కువ ఉపయోగించారు.ఆసమయంలో 193దేశాల నుండి 8.4మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పన్నమయ్యాయని అంచనా వేశారు. వీటిలో సుమారుగా 25,900 టన్నులు సముద్రంలో కలిశాయి. రీసైకిల్‌గా భావించే ప్లాస్టిక్‌ల్లో పూర్తిగా ప్లాస్టిక్ అదృశ్యం కావడంలేదు. ఇవి చిన్నచిన్న ముక్కలుగా విచ్ఛిన్నం అవుతున్నాయి.వీటినే నానో ప్లాస్టిక్, మైక్రోప్లాస్టిక్‌లని పిలుస్తున్నారు. ఇవి ఐదు మిల్లీమీటర్ల నుండి 100 నానో మీటర్లు వ్యాసం కలిగి ఉన్న ప్లాస్టిక్ ముక్కలు. మానవుని జుత్తు కంటే పదివంతులు సన్నంగా ఉంటాయి. ఇవి సౌందర్య సాధనాలు, పెయింట్స్ తయారీలో, నీటిసీసాలు, ప్లాస్టిక్ సంచులు విచ్ఛిన్నం చేయడం వలన ఏర్పడతాయి.నెదర్లాండ్ శాస్త్రవేత్తలు జర్నల్‌ఎన్విరాన్మెంట్ ఇంటర్నేషనల్‌లో విస్తుగొలిపే నిజాలు ప్రచురించారు. శీతలపానీయాలు నిలువచేసే ప్లాస్టిక్ బాటిల్స్ తయారీలో ఉపయోగించే పిఇటి, ఆహార ప్యాకింగ్‌లకి ఉపయోగించే పాలీస్టరీన్, అనేకరకాల ప్యాకింగ్‌ల కొరకు ఉపయోగించే పాలిథిన్‌లు ఉన్నట్లు తెలిపారు. నీరు,మొక్కలు, చేపల్లో మైక్రోప్లాస్టిక్‌లు ఉంటున్నాయి. ఇవి మనరక్తంలో చేరి మనకు ప్రమాదాలను కలిగిస్తున్నాయి.ఇవి మనం పీల్చేగాలిలో, తినే ఆహారంలో ఉంటున్నాయి. దీని వలన కేన్సర్‌వచ్చే అవకాశంఉంది. మనకు హానికలిగించే సూక్ష్మజీవులు, వైరస్‌లకు ఆవాసంగా మారి మనకు పరోక్షంగా మన ఆరోగ్యాన్ని దెబ్బతీయడానికి సహాయపడుతున్నాయి. దీనిని తగ్గించేందుకు ఐదు ఆర్‌లు ఉపయోగించాలి.అవి రెడ్యూస్, రేఫ్యూజ్, రీయూజ్, రీసైకిల్, రిమూవ్.ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వినియోగాన్ని నివారించాలి.తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్‌సంచులను నిషేధించాలి.ప్లాస్టిక్‌కి బదులుగాకాగితాన్ని, గుడ్డసంచులను, గాజుసీసాలను ఉపయోగించాలి. హానికరమైన ప్లాస్టిక్‌లు ఉపయోగించే అన్ని పరిశ్రమలను మూసివేయించాలి. నీరు తాగడానికి ప్లాస్టిక్ సీసాలకు బదులుగా స్టీల్ సీసాలు, రాగి సీసాలు, గాజు సీసాలు, ఫ్లెక్సీలకు ప్రత్యామ్నాయంగా గుడ్డని, ప్లాస్టిక్ విస్తారాకులకు బదులుగా ఆకులతో చేసిన విస్తర్లువాడాలి. ఆహార పదార్థాలు నిలువ చేయడానికి మోడిఫైడ్ అట్మాస్ఫియర్ పద్ధతి ఉపయోగించాలి. అయితే ఒక్కసారిగా ప్లాస్టిక్‌ను నిషేధించలేం. దీనిపైన ఆధారపడే ఉద్యోగులు రోడ్డున పడతారు. ఈ పరిశ్రమల నుండి వచ్చే ఆదాయం కోల్పోతాం. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి మరోరంగంలో ఆదాయం వచ్చేటట్లు ప్రభుత్వాలు చేసుకోవాలి. ప్రభుత్వం ఒక్కటే ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఆపలేదు.బాధ్యత గలపౌరులుగా అందరు బాధ్యత తీసుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్యం,వాటి వలన జరిగే హానిని, ప్రజలకు ప్రసార సాధనాల ద్వారా,పత్రికలద్వారా అవగాహన కలిగించాలి. అప్పుడే ఇటువంటి విపత్తుల నుండి కొంతరకు ఉపశమనం లభిస్తుంది.●

# జవాబుదారీతనం లోపించడమే అవినీతికి మార్గం

సంపత్ గడ్డం

దేశం ఆధునికంగా పరుగులు పెడుతుందని అందమైన రహదారులు, పెద్ద భవంతులతో ఆకర్షణీయంగా కన్పిస్తున్నా పంటి కింద బాధను దిగమింగుతూ.. పస్తులు ఉంటున్న కుటుంబాలు దేశంలో అనేకం ఉన్నాయి.పేదరికంలో మన దేశం మరింత దిగజారి సామాన్యుడు ఒకపూట భోజనం చేయలేని దుస్థితి దాపురించింది. దేశంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నప్పటికీ ఏ ఒక్కటీ పేదోడి ఆకలిని తీర్చడం లేదు.కోట్లలో బ్యాంకు రుణాలను మాఫీ చేసే ప్రభుత్వాలు, పేదోడి ఆకలి కడుపును నింపలేకపోతుంది.ఫలితంగా ఎంతో భవిష్యత్తు ఉన్నాచేసేదేమి లేక రోజు కూలీలుగా మారే పరిస్థితి దాపురించింది. అత్యాశపరులకు అండగా నిలవడమే ప్రధానంగా అవినీతికి మూలం అవుతుంది. ప్రభుత్వాల చేత పనులు చేయించుకోవడం ప్రజల హక్కు కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ అవకాశం లేకుండా పోయింది. కనీసం పేదవాని ఆవేదనను అర్థం చేసుకోవడం కాదు కదా వినడానికి పాలకులకు ఓపిక లేకుండా పోయింది. ఆ నిర్లక్ష్యమే అవినీతి పెరిగిపోవడానికి కారణం అవుతుంది. ఫలితంగా దేశంలో రోజు రోజుకు పేదరికం మరింత పెరిగిపోతున్నది. దీనంతటికీ కారణం రాజకీయ వ్యవస్థ అని చెప్పక తప్పదు. రాజకీయ వ్యవస్థలో మార్పురాకుండా అవినీతి అంతం కావడం అనేది అంత సులువు కాదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజల్లో తీవ్రమైన ఆశలు కల్పిస్తూ రాజకీయ హోదాను అనుభవిస్తున్నారు. అవినీతి అనేది ఒక అంటువ్యాధి వంటిది. ఒకరినుండి ఒకరికి వ్యాధి పాకినట్టు, అవినీతి అనేది కూడా ఒకరి నుండి ఒకరికి పాకుతుంది. అంటువ్యాధి ఆరోగ్యానికి హాని చేసినట్టు, అవినీతి కూడా సామాజిక అభివృద్ధికి కూడా అడ్డుపడుతుంది.అలా అనడానికి అసలు అవినీతి అంటే నీతితప్పి ప్రవర్తించడం అంటారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో అవినీతిని మాత్రం రూపుమాపలేకపోతున్నాం. భారతదేశం వివిధరంగాల్లో ప్రపంచ దేశాల సరసన ఆధునికంగా రాణించగలుగుతున్నప్పటికీ లంచం అనే మహమ్మారి క్యాన్సర్ కంటే అతి ప్రమాదకరంగా మారిన సమాజాన్ని పట్టి పీడిస్తుంది. ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజలకు నిస్వార్థ సేవ చేయాల్సిన విధంగా రంగాల ఉద్యోగవర్గం బల్లకింద నుంచి చేయిచాచడం మాత్రం ఆగడంలేదు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లాలంటేనే సామాన్యప్రజలు జంకాల్సిన పరిస్థితి దాపురించింది. అటెండర్ స్థాయి నుంచి మొదలుకొని కలెక్టర్ల వరకు లంచానికి అలవాటు పడి సామాన్యప్రజలను వంచనకు గురిచేస్తున్నారు. ఆ నయవంచన వల్లే భారతదేశం నిజమైన ప్రతిభ బయటకు రాకపోవడం కారణంగా చెప్పవచ్చు. దేశవ్యాప్తంగా లంచం అనే మహమ్మారి బారిన పడిన వారెందరో గుణాత్మకతను చంపుకొని సమాజానికి తనవృత్తి ద్వారా సేవలందించాల్సిన వారు అక్రమ సంపాదనకు అలవాటు పడడంప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తే లంచంలేనిదే పని జరగదనే విధంగాప్రజల్లో దొడ్డి దారిని వారి మెదళ్లో నిండా నింపారు.ప్రజలు సైతం హనాన్ని కోల్పోయి తమ అత్యుత్సాహం వల్లపని జరిగితేచాలు అన్నట్లుగా లంచం ఇవ్వడానికి సిద్ధపడుతున్నారు.అవినీతి అంతం చేయడానికి ఎన్నిరకాలుగా ప్రయత్నించినప్పటికీ అది వేళ్లనూకుపోయింది. తెలంగాణ రాష్ట్రంలోనూ అవినీతి భారీస్థాయిలోనే జరుగుతుంది. చిన్న ఉద్యోగులనుంచి కలెక్టర్ హోదా అనుభవించిన వారు సైతం లంచాలకు నీతిని అమ్మేసి అవినీతిని గెలిపిస్తున్నారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి చంపిన ఉదాంతం, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పని చేసిన ఓ వ్యక్తి కోటికి పైగా లంచంతో రెడ్ హ్యాండెడ్‌గా గతంలో దొరికిపోయారు. ఇవే కాకుండా అనేకమంది వివిధస్థాయిలోని ఉద్యోగులు లంచావతారాలెత్తి కోట్లకు పడగలేస్తున్నారు.అవినీతికి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతున్నాయి. దారిద్ర్యం,వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి.అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి,రాజ్య వైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు,మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాల్సి ఉంది.అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి. కోర్టుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం,హక్కుల కమీషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కుచట్టం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు.యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పక్షాలకు నిధులు అందించడంలో,పాలనావ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ,సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటిచర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు.అనుమానస్పద లావాదేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించుకోవడం, అన్నిరంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకు తగ్గించవచ్చు.ఎన్నికల రాజకీయ వ్యవస్థలో అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి.ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధి విధానాలు ఏ పని ఎన్నిరోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్లు చాలాశాఖల్లో ప్రకటించారు.వీటిని సక్రమంగా అమలు జరిగేలా కార్యాచరణ ఉండాలి.పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. మనదేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతీఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అవినీతి వ్యతిరేక ఉద్యమం నిరంతరంకొనసాగాలి. దీనికి నిజాయితీ కలిగిన పటిష్టవంతమైన రాజకీయ నాయకత్వం అవసరం.చురుకైన పౌరసమాజం అంతకంటే అవసరం. ప్రభుత్వోగులు నియామకాలు, బదిలీ, పదోన్నతి, క్రమశిక్షణా చర్యలలాంటి అంశాలను స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సివిల్ సర్వీస్ బోర్డ్‌లాంటి వ్యవస్థకు అప్పగించాలి.రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించాలి. అవినీతి నిర్మూలనకు ప్రతీ పౌరుడు కృషి చేస్తే గానీ సాధ్యంకాదు. ప్రభుత్వం చేతపని చేయించుకోవడం పౌరులుగా మన బాధ్యత.●

# సాహుపై ఐటి దాడులతో పార్టీల్లో ప్రకంపనలు!




**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** జార్ఖండ్ కాంగ్రెస్ ఎంపి, డిస్టిలరీ యజమాని ధీరజ్‌సాహుపై ఆదాయపు పన్నుశాఖ నిర్వహించిన దాడులను బిజెపి విమర్శనాస్త్రాలుగా ఎంపికచేసి కాంగ్రెస్‌పై నిప్పులు చెరుగుతుంటే కేవలం కాంగ్రెస్ నేతలే ఉన్నారా బిజెపి నేతలు లేరా అంటూ కాంగ్రెస్ ప్రతివిమర్శ లకు దిగుతోంది. ప్రస్తుతం దేశరాజధానిలో రెండుపార్టీలనాయకుల విమర్శలతో వాడివేడి వాతావరణం అలుముకుంది. కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి ధీరజ్‌ప్రసాద్‌ఖ సాహు నివాసంలో ఐటి అధికారులు రూ.290 కోట్లు నగదును స్వాధీనంచేసుకున్నారు. ఈ దాడిని బిజెపి తన విమర్శనాస్త్రంగా సంధిస్తున్నది. నేరుగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీయే అవినీతిసొమ్ము, ప్రజలనుంచి దోపిడీచేసిన సొమ్ము ప్రతిపైసా కక్కిస్తామని ప్రకటించి నాందిపలికారు. ఆపార్టీ నాయకులు ప్రసంగాలన్నీ నిజాయితీతో ఉంటా యని, ఆచరణలో మాత్రం నోట్లకట్టలు ఇలా బయటపడుతుంటాయని ఎద్దేవాచేసారు. బిజెపికి చెందిన కొన్ని రాష్ట్రాలయూనిట్లు ఐటి దాడులపై కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు కూడా చేసారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం సాహు విషయంలో కొంత మౌనంగానే ఉంది. విమర్శలకు దూరంగా ఉంది. ఈ దాడుల్లోకి కాంగ్రెస్ పార్టీని ఎందుకు లాగడమని ఇప్పటికయినా విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ చెపుతోంది. కేంద్రమంత్రి మీనాక్షి లేఖి మాత్రం అవినీతి ప్రముఖులనుంచి భారీస్థాయిలో సొమ్ము స్వాధీనంచేసుకోవడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. దీన్ని బట్టే కాంగ్రెస్ అవినీతి నాయకులను ఎలా ప్రోత్సహించిందో తెలుస్తోందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడినుంచి 300 కోట్లు స్వాధీనంచేసుకున్నారని, ఇప్పటికీ లెక్కింపు జరుగుతూనే ఉందన్నారు. ఇలా కాంగ్రెస్ అవినీతి నాయకులందరిపైనా సోదాలునిర్వహిస్తే ఎంత భారీ మొత్తం వస్తుందో ఊహించడానికే అంతుబట్టకుండా ఉందన్నారు. ధీరజ్‌సాహు వ్యాపారంతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఈ పట్టుబడిన సొమ్ముపై ఆయనే వివరాలిస్తారన్నారు. కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ఈ వివరాలు అన్నీ సాహు స్వయంగా చెప్పాలని, అంతమొత్తం ఎందుకు దాచాల్సి వచ్చిందో ఆయనే వివరణ ఇచ్చుకోవాలన్నారు. సాహు మద్యం వాపారంలో సుదీర్ఘకాలంగాకొనసాగుతున్నారని, సాహు కాంగ్రెస్ ఎంపి అయినంతమాత్రాన ఈ వ్యవహారాన్ని పార్టీకి పులమడం దేనికని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాణిక్యం ఠాగూర్ అన్నారు. కాగా ఐటిశాఖ సబల్‌పూర్, బెఒలంగిర్, టిటిలాఘర్, బౌద్, సుదార్‌ఘర్, రూర్కెలా, భువనేశ్వర్‌లలో కూడా దాడులుచేసింది. ధీరజ్‌సాహు కుటుంబం సుదీర్ఘకాలంగా కాంగ్రెస్‌లో ఉంది. ఆయనతండ్రి బల్‌దేవ్‌ప్రసాద్ సాహుకూడా కాంగ్రెస్‌లోనే ఉన్నారని, ఇపుడు మూడో తరం కూడా కాంగ్రెస్‌లోనే ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఒకసారి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సాహు ఇంట్లోనే బసచేసారన్నారు. సాహు బిజినెస్ సంస్థలన్నీ కూడా ఒడిశాలోనే ఎక్కువ ఉన్నాయి. ఆయన తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు రాయ్‌సాహెబ్ టైటిల్‌ను కూడాపొందారు. రాంచీ నివాసానికి సాహు తల్లి సుశీల్‌దేవి మరణానంతరం ఆమెపేరుపెట్టారు సుశీల్‌నిక్తన్‌గా పిలుస్తుంటారు.



# చత్తీస్‌గఢ్ కొత్త సిఎంగా విష్ణుదేవ్‌సాయి

## గిరిజననేతను ఎంపిక చేసిన బిజెపి అధిష్ఠానం

**రాయ్‌పూర్, డిసెంబరు 10:** రాష్ట్రంలోని గిరిజన నాయకుడు కేంద్రమాజీ మంత్రి విష్ణుదేవ్ సాయ్‌ను ఛత్తీస్‌గఢ్ కొత్త ముఖ్యమంత్రిగా ఎంపికచేసారు. రాష్ట్రంలో గిరిజన జనాభా ఎక్కువ ఉన్నందున గిరిజనులనుంచే ముఖ్యమంత్రిని ఎంపికచేసుకోవాలన్న ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే విష్ణుదేవ్‌ను ఎంపికచేసారు. రాష్ట్రంలో అత్యధికశాతం గిరిజన జనాభా ఉన్న సంగతి తెలిసిందే. 49ఏళ్ల సాయ్ పార్టీ సైద్ధాంతికవిభాగం ఆర్‌ఎస్‌ఎస్ కూడా ప్రాధాన్యతనిచ్చింది. మాజీ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్‌కు ఆయన అత్యంత సన్నిహితునిగా మెలిగారు. నాలుగుపర్యాయాలు ఎంపిగా పనిచేసిన విష్ణుదేవ్ పార్టీకి రాష్ట్ర యూనిట్ ఛీఫ్‌గా 2006 నుంచి పనిచేస్తున్నారు. వివాదరహిత ప్రతిష్టతో సంస్థాగత సమర్థతను చాటిచెప్పారు. బిజెపి జాతీయ వర్కింగ్ కమిటీకి సభ్యునిగా కూడా పనిచేసారు. 2014లో మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉక్కుశాఖకు జూనియర్ మంత్రిగా నియమితులయ్యారు. విష్ణుదేవ్‌ను ఎంపికచేయడంపై పరిశీలకులు ఐదు కీలక అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు.

రమణ్‌సింగ్‌కు అత్యంత సన్నిహితు నిగా ఉండటం ఒకటి కాగా సర్పంచ్‌నుంచి ఉన్నత స్థాయికి అంచలంచెలుగా వచ్చిన వ్యక్తి కావడం మరోటి. ఎమ్మెల్యేగా 1990 నుంచి 1998వరకూ పనిచేసారు. రాయ్‌ఘర్ నియోజకవర్గంనుంచి 1999 లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఛత్తీస్‌ఘర్ బిజెపి చీఫ్‌గా 2006 నుంచి పనిచేస్తున్నారు. కేంద్ర మంత్రివర్గంలో సహాయ మంత్రిగాకూడా పనిచేసారు. అన్నింటికంటే బిజెపి సైద్ధాంతిక విభాగం ఆర్‌ఎస్‌ఎస్ కూడా ఆయనపేరుకే ప్రాధాన్యత నివ్వడం వంటి అంశాలు విష్ణుదేవ్‌కు కలిసొచ్చాయి.

**ఛత్తీస్‌గఢ్ స్పీకర్‌గా మాజీసిఎం రమణ్‌సింగ్**

ఛత్తీస్‌గఢ్ కొత్తముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్‌కి ఇద్దరు డిప్యూటి సిఎంలు వస్తున్నారు. మాజీ సిఎం రమణ్‌సింగ్ గట్టిపోటీ ఇచ్చినా ఈసారి ఆయన అసెంబ్లీ స్పీకర్ అవుతారని పార్టీ నేతలు చెపుతున్నారు. బిజెపి చీఫ్ అరుణ్‌సావో, సీనియర్ నాయకుడు విజయ్‌శర్మలు డిప్యూటి సిఎంలుగా ఎంపికచేయనున్నట్లు సమాచారం. 'సర్పంచ్‌నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సుదీర్ఘకాలం బిజెపిలోనే కొనసాగిన గిరిజన నేతగా విష్ణుదేవ్ సాయ్‌ను బిజెపి హైకమాండ్ ఎట్టకేలకు ఎంపికిచేసింది. దీనితో ఛత్తీస్‌గఢ్ పరంగా ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిపై సందిగ్ధత వీడింది. అంతర్గత అసమ్మతి లేకుండా ఉండేందుకే చిన్న రాష్ట్రం అయినా కూడా ఇద్దరు డిప్యూటి సీఎంలను ఎంపికచేసింది. అలాగేరమణ్‌సింగ్ వ్యతిరేక బావుటా ఎగురవేయకుండా ఆయనకు స్పీకర్ పదవినిచ్చి గౌరవించింది.



## ముగ్గురు అగ్రశ్రేణి బాలీవుడ్ నటులకు కేంద్రం షోకాజ్ నోటీసులు

**లక్నో\డిసెంబరు 10:** గుట్కా సంబంధిత వాణిజ్య ప్రకటనల్లో పాల్గొన్నారంటూ కోర్టులో దాఖలయిన పిటిషన్‌మేరకు ముగ్గురు బాలీవుడ్ అగ్రనటులకు కేంద్రం షక్షకాజ్‌నోటీసులు జారీచేసింది. షారూక్ ఖాన్, అక్షయ్‌కుమార్, అజయ్‌దేవ్‌గన్ ఈ నోటీసులు అందుకున్నవారిలో ఉన్నారని అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్‌కు ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు. అగ్రనటులు కొన్ని హానికారక ఉత్పత్తులకు సంబంధించి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ మోతీలాల్ యాదవ్ అనే న్యాయవాది గతంలో అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. భారత ప్రభుత్వంనుంచి గౌరవప్రదమయిన పురసానకరాలు అందుకున్నవారు ఇలాంటి ప్రకటనల్లో పాల్గొనడం సరికాదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీన్ని విచారించిన కోర్టు పిటిషనర్ అభ్యంతరాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అప్పట్లో ఆదేశించింది. అయితే ప్రభుత్వంనుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొంటూ ఇటీవల పిటిషనర్ మరోసారి కోర్టును ఆశ్రయించారు. దీనిపై స్పందన కోరుతూ కోర్టు కేంద్రానికి నోటీసులు జారీచేసింది. ఈనేపథ్యంలో ప్రభుత్వం తరపున డిప్యూటి సిలిసిటర్ జనరల్ ఎస్బీ పాండే కోర్టుకు సమాచారం అందించారు. షారూక్‌ఖాన్ అక్షయ్‌కుమార్, అజయ్ దేవ్‌గన్‌లకు గత అక్టోబరు 22నే షోకాజ్ నోటీసులు జారీచేసామని వెల్లడించారు. మరోవైపు అమితాబ్ బచ్చన్ ఇప్పటికే ఈ తరహా ప్రకటనలనుంచి తప్పుకున్నారని న్యాయస్థానానికి పాండే తెలిపారు. అయినప్పటికీ ఓ గుట్కా కంపెనీ ఆయన ప్రకటనలను ప్రసారంచేసిందన్నారు. దీనితో అమితాబ్ సదరు కంపెనీకి లీగ్‌నోటీసులు పంపారని చెప్పారు.

# 'ఉచిత' పథకాలతో పోటాపోటీ రాజకీయాలు తగదు

## ప్రజలను శక్తిమంతం చేయడం అవసరం

## ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** 'ఉచిత' పథకాల పేరుతో పోటాపోటీ రాజకీయాలు చూస్తున్నామని, అవి వ్యయ ప్రాధాన్యతలను మార్చుకోవడమే అవుతుందని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జేబులకు భరోసా ఇవ్వడం కాదని, ప్రజలను శక్తిమంతం చేయాల్సిన అవసరం ఉందని ధన్‌ఖడ్ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సం సందర్భంగా 'భారత మండపం'లో ఎన్‌హెచ్‌ఆర్‌సి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దీర్ఘకాలంలో దీని ఫలితాలపై దేశవ్యాప్తంగా ఆరోగ్యకరమైన చర్చ జరగాల్సి ఉందన్నారు. భారత్ మాదిరిగా ప్రపంచంలో ఏ ప్రదేశమూ మానవ హక్కులతో విరాజిల్లడం లేదని స్పష్టం చేశారు.

'మానవ హక్కుల్లో ప్రపంచంలో ఏ భాగం కూడా భారత్ మాదిరిగా విరాజిల్లడం లేదు. మన నాగరికత, రాజ్యాంగ రూపకల్పన అనేవి మానవ హక్కులను గౌరవించడం, పరిరక్షించడం, పెంపొందించడంలో మన నిబద్ధతను చాటిచెబుతున్నాయి. ఇది మన డిఎన్‌ఎలో ఉంది' అని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఇక రాజకీయాల్లో పోటాపోటీగాచూస్తున్న ఉచితాలపై ఉపరాష్ట్రపతి స్పందించారు. 'జేబులకు భరోసా ఇవ్వడం అనేది ఆర్థికంగా ఆధారపడటాన్ని పెంచుతుంది. మనం ప్రస్తుతం చూస్తున్న ఉచిత రాజకీయాలు కేవలం వ్యయ ప్రాధాన్యతలను వక్రీకరించడమే. దిగ్గజ ఆర్థిక నిపుణుల ప్రకారం.. ఉచితాలు అనేవి స్థూల స్థిరత్వం ప్రాథమిక సూత్రాన్ని బలహీనపరుస్తాయి' అని ధన్‌ఖడ్ వెల్లడించారు. దీర్ఘకాలంలో జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఆర్థిక వ్యవస్థపై ఈ ప్రోత్సాహం ఎంత భారం అనే విషయాలపై జాతీయ స్థాయిలో ఆరోగ్యకరమైన చర్చ జరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

'అమృత్ కాల్ సమయంలోనే యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (యుడిహెచ్‌ఆర్) కూడా 75వ వార్షికోత్సవాన్ని చేసుకోవడం యాదృచ్ఛికమని జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్‌లోని ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ శోంబి షార్ప్ పాల్గొన్నారు. ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ పంపిన సందేశాన్ని ఆయన చదివి వినిపించారు.

# ఎంపిలో ప్రతి లోక్‌సభ స్థానంనుంచి ఒకరు కేబినెట్‌లోకి!

**భోపాల్, డిసెంబరు 10:** మధ్యప్రదేశ్ రానున్న ముఖ్యమంత్రి ఎవరన్న సస్పెన్స్ ఇప్పటికీ వీడకపోయినా భారతీయ జనతాపార్టీ మెజార్టీ స్థానాలతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించి రానున్న లోక్‌సభ ఎన్నికలపై ప్రభావం పడకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఐదోసారి ముఖ్యమంత్రి పదవిలోకి రావాలని అభిలషించిన శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రత్యామ్నాయంగా పలువురి పేర్లు వస్తున్నా సోమవారం కేంద్రపరిశీలకుల సమావేశంతో ఒక కొలిక్కి వస్తుందని సమాచారం. మొత్తం 163మంది ఎన్నికయిన బిజెపి ఎమ్మెల్యేలతో సమావేశం అయి వారి అభిప్రాయాలు తీసుకుంటారని బిజెపి అధ్యక్షుడు విడిశర్మ తెలిపారు. 18 ఏళ్లపాటు కొనసాగిన బిజెపి పాలనలోప్రభుత్వ వ్యతిరేకత ఎంతమాత్రం లేదని ఎన్నికలు రుజువుచేసాయి. ముగ్గురు కేంద్ర పరిశీలకులు సోమవారం సమావేశంతో భవిష్యత్తు ఎంపి ముఖ్యమంత్రి ఎవరన్నది తేలుతుందని శర్మ పేర్కొన్నారు. మొత్తం 163 స్థానాలు బిజెపి గెలుచుకోగా 93 స్థానాలతోకాంగ్రెస్ గెలిచింది. బిజెపికంటే 66 స్థానాలు వెనకబడింది. ఇక ముఖ్యమంత్రులుగా శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోపాటు ఇతరపేర్లు కూడా ఉన్నాయి. కేంద్రమంత్రులు ప్రహ్లాద్‌సింగ్ పటేల్, నరేంద్రసింగ్ తోమర్, జ్యోతిరాదిత్య సింధియాలతోపాటు పార్టీ జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గియా, పార్టీ రాష్ట్రచీఫ్ విడిశర్మలు కూడా ఉన్నారు. అయితే బిజెపి హైకమాండ్ ఈసారి కొత్త వ్యూహంతో వస్తోంది. మొత్తం 278 లోక్‌సభా నియోజకవర్గాలనుంచి కూడా మంత్రిర్గంలోప్రాధాన్యత ఉండేటట్లు ప్రణాళికలు వేస్తోంది. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంనుంచి కనీసం ఒక్కరు మంత్రిగా ఉండేవిధంగా కసరత్తులుచేస్తోంది. శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో 34మంది మంత్రులున్నారు. వారిలో కేబినెట్‌మంత్రి యశోధరరాజే సింధియా ఆరోగ్యకారణాలపై ఎన్నికల్లో పోటీ చేయలేదు. సింధియా విధేయుడు ఒపిఎస్ భదోరియాకు టికెట్ రాలేదు. మిగిలిన 32 మంత్రులు ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. దీన్నిబట్టిచూస్తే బిజెపి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ నియోజకవర్గాలపై ప్రభావం పడకుండా ముందునుంచే జాగ్రత్తలుతీసుకుంటున్నది. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గంనుంచి కనీసం ఒకరిని కేబినెట్‌లోకి తీసుకోవాలన్న ప్రతిపాదన వచ్చింది.

# మాయావతి వారసునిగా మేనల్లుడు ఆకాశ్ ఆనంద్

## ప్రకటించిన బిఎస్‌పి అధినేత్రి



**లక్నో, డిసెంబరు 10:** బహుజనసమాజ్‌పార్టీ అధినేత్రి మాయావతి తన రాజకీయ వారసునిగా మేనల్లుడు 28 ఏళ్ల ఆకాష్ ఆనంద్‌ను ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ఆకాష్ ఆనంద్ ప్రముఖంగా పనిచేసారు. పార్టీ జాతీయ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. పార్టీ కీలక సమావేశంలో మాయావతి తన మేనల్లుడిని రాజకనఈయ వారసుడిగా ప్రకటించారు. వారసత్వ రాజకీయాలపై మాయావతి నిరంతరం విమర్శలు చేసేవారు. అయితే ఆమె కూడా అదేదారిలో వెళుతున్నారు. ఆమెసోదరుడు ఆనంద్‌కుమార్‌ను జాతీయ ఉపాధనయక్షుడిగా 2019లో ప్రకటిం చారు. ఇపుడు మేనల్లుడు ఆకాష్‌ను జాతీయ కోఆర్డినేటర్‌గా కూడా నియమించారు. ఆకాష్ వాస్తవానికి 2019 ఎన్నికలనుంచే రాజకీయాల్లోకి వచ్చారు. మాయావతి పక్కనే ఉన్న అనేక ఫోటోలు అప్పట్లో వెలుగులోకి వచ్చాయి. అంతకుముందు ఆకాశ్ అనేక బిఎస్‌పి కార్య క్రమాల్లోకూడా పాల్గొన్నారు. తన మేనత్తను వెన్నంటే ఉండేవాడు. 2017 ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలోకూడా ఆకాశ్ తన మేనత్తను వెన్నంటి ఉన్నాడు. బిఎస్‌పి నాయకుడు ఉదయ్‌వీర్ సింగ్, ఆనంద్‌లకు పార్టీ సంస్థాగతంగా పటిష్టం చేయాలని, దేశవ్యాప్తంగా పార్టీని కట్టుదిట్టం చేయాలని సూచించారని, ఆమె తర్వాత తానే వారసునిగా ఆమె ప్రకటించినట్లు ఆకాశ్ వివరించారు.

లోక్‌సభ ఎంపి డ్యానిష్ ఆలీని సస్పెండ్‌చేసిన మరుసటిరోజే ఈ రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభనుంచి విపక్షాలతోకలిసి వాకౌట్ చేయడంవల్లనే డానిష్ ఆలీని సస్పెండ్‌చేసారు. టిఎంసి ఎంపి మహువా మోయిత్రా బహిష్కరణ అంశంపై విపక్షాలు బాయ్‌కాట్‌చేస్తుంటే డానిష్ ఆలీకూడా వారితోపాటే వెళ్లారు. పార్టీని సంప్రదించకుండా ఈచర్యలకు దిగడంపై ఆయన్ను పార్టీనుంచి సస్పెండ్‌చేసారు.

# పోటీచేసే సీట్ల కేటాయింపుపైనే ప్రధాన చర్చ

## 19వ తేదీ ఢిల్లీలో ఇండియా కూటమి భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 10:** సార్వత్రిక ఎన్నికల్లో సీట్ల పంపకం ప్రధాన అజెండాగా ఈనెల 19వ తేదీ ఇండియాకూటమి మూడో సమావేశం ఢిల్లీలో జరగనున్నది. ఇందుకు సంబంధించి ఇండియా కూటమి నేతలు మరికొన్ని అంశాలపై చర్చించాలని నిర్ణయించారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి ఈ సీట్ల పంపకం పెద్ద సమస్యగా మారనున్నది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఘోరంగా ఓటమి పాలయింది. ఇప్పటికే కూటమి సభ్యులనుంచి కాంగ్రెస్ వైఫల్యం అంటూ విమర్శలు వచ్చాయి. ప్రత్యేకించి హిందీ బెల్ట్‌లోనే ఓటమి ఎదురవుతుండటం కాంగ్రెస్ కేడర్‌కుకూడా కష్టంగానేఉంది. అదేవిధంగా సమాజ్‌వాది పార్టీతో ఉన్న అభిప్రాయ భేదాలను కూడా పరిషనకరించుకుంది. ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో ఉన్న తారతమ్యాలను సరిచేసుకున్నట్లు పార్టీకేడర్ చెపుతోంది. ఇక ఢిల్లీ సమావేశానికి అఖిలేష్ యాదవ్‌కూడా పాల్గొంటారని తెలుస్తోంది. అంతకుముందు సమావేశాల్లో ఇండియా కూటమి నాయకులు పలువురు హాజరుకావడంలేదని చెప్పారు. వీరిలో అఖిలేష్‌తోపాటు మమతా బెనర్జీ, నితీష్‌కుమార్‌లు కూడా ఉన్నారు. ఈ సమావేశాన్ని ఎన్నికల ఫలితాలరోజునే నిర్వహించాలని భావించారు. అయితే వాయిదాపడి మూడురోజుల తర్వాత నిర్వహించాలనుకున్నారు. కానీ సాధ్యం కాలేదు. ప్రాంతీయపార్టీలనుంచి ఇప్పటికీ ఇండియా కూటమి నేతలకు సమస్యలు ఎదురవుతున్నట్లు అంచనా.

ఎక్కువశాతం ఎన్నికల్లో ముందు ఎవరికివారుపోటీ చేసి ఆ తర్వాత పార్లమెంటులో ఐక్యంగా నిలవాలన్న ప్రతిపాదనలు తెస్తున్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపుపైనా ఆయన నిరసనతో ఉన్నారు. గతంలో కూడా అఖిలేష్ కాంగ్రెస్‌తో విభేదించారు. అయితే ఈసారి ఇవన్నీ సర్దుబాటు అయినట్లు తెలుస్తోంది. అఖిలేష్‌కూడా 19వ తేదీ సమావేశానికి వస్తారని చెపుతున్నారు.

# బెయిల్‌పై బయటకొచ్చి.. తన కేసు తానే వాదించుకున్నాడు!



## నిర్దోషిత్వాన్ని రుజువుచేసుకున్న నిందితుడు!

**మేరఠ్ (యుపి), డిసెంబరు 10:** అమిత్‌చౌదరీ అనే యువకుడు ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో ఓ హత్య కేసులో నిందితుడిగా రెండేళ్ల జైలుశిక్ష అనుభవించాడు. బెయిల్‌పై బయటకొచ్చి న్యాయవిద్య అభ్యసించాడు. తన కేసును తానే వాదించుకొని నిర్దోషిగా నిరూపించుకున్నాడు. ఎలాంటి తప్పు చేయకున్నా ఒక్కోసారి కొంతమంది కొన్ని కేసుల్లో నిందితులుగా ఇరుక్కుంటుంటారు. విచారణలో భాగంగా కొన్ని నెలలపాటు జైలులో కూడా గడపాల్సి వస్తుంటుంది. అలాంటి వారి బాధ వర్ణనాతీతం. సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో సదరు వ్యక్తులు తీవ్రంగా కుంగిపోతుంటారు. అంతేకాకుండా మానసికంగా ఎంతోక్షోభ అనుభ విస్తారు. చిరవకు డిప్రెషన్‌లోకి వెళ్లి సాధారణ జీవితం గడపలేని స్థితికి చేరుకుంటుంటారు. కానీ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన అమిత్ చౌదరీ అనే వ్యక్తి కథ మాత్రం అందుకు భిన్నమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.

**పోలీసుల హత్య కేసులో..**

12 యేళ్ల క్రితం అమిత్ చౌదరీ అనే వ్యక్తి చేయని నేరానికి నిందితుడిగా ఇరుక్కున్నాడు. మేరఠ్‌లో ఇద్దరు కానిస్టేబుళ్ల హత్య కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. పైగా గ్యాంగ్‌స్టర్ ముద్ర కూడా వేశారు. దీంతో ఆయన జీవితంలో ఒక్కసారిగా చీకట్లు అలముకున్నాయి. అయితే హత్యకు గురైనవారు పోలీసులు కావడంతో అప్పట్లో అందరి దృష్టి ఈ కేసుపైనే ఉండేది. నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలని అప్పటి యుపి ముఖ్యమంత్రి మాయావతి ఆదేశించారు. వాస్తవానికి హత్యలు జరిగిన సమయంలో అమిత్ మేరఠ్‌లో లేరు. షామ్లీ పట్టణంలోని ఆయన సోదరి ఇంట్లో ఉన్నారు. అయినప్పటికీ ఈ కేసులో అరెస్టయిన 17 మందిలో ఆయనను కూడా చేర్చారు. కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కైల్ అనే వ్యక్తికి చెందిన గ్యాంగ్‌లో సభ్యుడిగా ఉంటూ హత్యకు కుట్ర పన్నారని ఆరోపించారు. దీంతో అమిత్ రెండేళ్లపాటు కటకటాల వెనక్కి వెళ్లాల్సి వచ్చింది.

**సంక్షోభానే సదవకాశంగా..**

తన జీవితంలో వచ్చిన ఈ సంక్షోభాన్నే అమిత్ సదవకాశంతో మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. న్యాయ విద్య అభ్యసించి తన కేసును తానే వాదించుకొని నిర్దోషిగా బయటపడ్డారు. ఓ రైతు కొడుకైన ఆయన.. జైలులో వచ్చిన ప్రలోభాలకూ లొంగకపోవడం గమనార్హం. జైలు జీవితం గడుపుతున్న సమయంలో అనేకమంది తనను వారి గ్యాంగ్‌లలో చేరాలని ప్రోత్సహించారని అమిత్ స్వయంగా చెప్పారు. కానీ, తాను వాటిని తిరస్కరించానన్నారు. ఈ క్రమంలో ఓ జైలర్ కూడా తనకు సహకరించారన్నారు. తనను గ్యాంగ్‌స్టర్‌లు ఉండే బ్యారక్‌లో కాకుండా వేరే దాంట్లోకి మార్చారని తెలిపారు.

**కుటుంబం తలెత్తుకోవాలని..**

రెండేళ్ల జైలు జీవితం తర్వాత అమిత్ 2013లో విడుదలయ్యారు. ఎట్టకేలకు ఈ కేసులో నిర్దోషిగా బయటపడాలని నిశ్చయించుకున్నారు. తద్వారా తన కుటుంబం తలెత్తుకుని తిరిగేలా చేయాలనుకున్నారు. మనసులోని కుంగుబాటును పక్కనబెట్టి.. న్యాయ విద్యను అభ్యసించడంలో నిమగ్నమయ్యారు. బిఎ, ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేశారు. బార్ కౌన్సిల్ పరీక్షలో కూడా పాసయ్యారు. చట్టపరమైన అంశాల్లో వచ్చిన పట్టుతో తన కేసును తానే టేకప్ చేశారు.

పోలీసులు మొదట్లో ఎలాంటి స్టేట్‌మెంట్లు, ఆధారాలు సేకరించకపోవడంతో ఈ కేసు నత్తనడకన సాగిందని అమిత్ తెలిపారు. తన న్యాయ విద్య పూర్తయ్యే వరకు అసలు కేసులో ఎలాంటి పురోగతి రాలేదని పేర్కొన్నారు. దీంతో పూర్తిగా ఈ కేసుపైనే దృష్టి సారించి కోర్టులో వాదనలు వినిపించినట్లు చెప్పారు. విచారణలో భాగంగా ఓసారి తనను అరెస్టు చేసిన పోలీసు అధికారి బోనులో నిలబడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ సందర్భంలో న్యాయవాదిగా కేసు వాదిస్తున్న తనను సదరు అధికారి గుర్తుపట్టకపోవడం జడ్జిని ఆశ్చర్యానికి గురిచేసిందని వెల్లడించారు. దీంతో కేసులో నిందితులను ఎంత గుడ్డిగా చేర్చారో న్యాయమూర్తికి అర్థమైందన్నారు.

**13 మంది నిర్దోషులే..**

అలాగే తన ప్రమేయం ఉన్నట్లుగా నిరూపించే ఒక్క ఆధారాన్ని కూడా పోలీసులు కోర్టుకు సమర్పించలేకపోయారని అమిత్ తెలిపారు. ఇలా ఈ కేసులో తనతోపాటు మొత్తం 13 మందిని కోర్టు ఇటీవలే నిర్దోషులుగా తేలుస్తూ తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. ఈ కేసులో అసలు నేరస్థులైన ముగ్గురిలో సుమిత్ కైల్.. 2013లో ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. నీతు అను మరో వ్యక్తికి కోర్టు జీవిత ఖైదు విధించింది. మరో వ్యక్తి ధర్మేంద్ర ఇటీవలే కేన్సర్‌తో మరణించాడు. కాగా, భారత్ సైన్యంలో సేవలు అందించాలన్న తన కలలు ఈ కేసుతో చెదిరిపోయాయని అమిత్ వాపోయారు. కానీ, న్యాయవాది రూపంలో దేశానికి సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. అన్యాయానికి గురైన వారికి ఈ వృత్తితో అండగా నిలుస్తానన్నారు. క్రిమినల్ జస్టిస్‌లో పిహెచ్‌డి చేయాలనుకుంటున్నానని అమిత్ చౌదరీ తెలిపారు.

# మణిపూర్‌లోమహిళ హత్య

## తొమ్మిది మందిపై సిబిఐ ఛార్జిషీట్



**ఇంఫాల్, డిసెంబరు 10:** మణిపూర్ అల్లర్లలో 55 ఏళ్ల మహిళనుకిడ్నాప్‌చేసి హింసిచి హత్యచేసిన సంఘటనకు సంబంధించి కేంద్రదర్యాప్తుసంస్థ తొమ్మిదిమంది నిందితులపై సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. 55 ఏళ్ల నాగా మహిళను కైయిబీ గ్రామంలో జులై 15న అల్లరిమూక దాడులుచేసి కిడ్నాప్‌చేసి హత్యచేసింది. గువాహతిలోని స్పెషల్ సిబిఐ కోర్టులో ఇందుకు సంబంధించి ఛార్జిషీటును కూడా దాఖలుచేసింది. మణిపూర్‌లో సావోంబంగ్ గేట్‌వద్ద వందమంది మూక ఒకేసారి వచ్చి మీదపడి ఒక మహిళను కిడ్నాప్‌చేసారు. ఆ తర్వాత ఆమెను కైయిబీ గ్రామానికి కారులో తీసుకుపోయారు. అనంతరం ఆమె మృతదేహం అదేరోజు ఆమె నివాసంలో లభించింది. ఒక మహిళను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని, సాయుధ అల్లరి మూకలు ఈఘాతుకానికి పాల్పడ్డారని సిబిఐ తెలిపింది. కైయిబీ గ్రామానికి కారులో తీసుకువెళ్లారని, ఆ తర్వాత అదేరోజు ఆమె మృతదేహం కూడా వెలుగుచూసిందని సిబిఐ ప్రతినిధి వెల్లడించారు. ఇంఫాల్ ఈస్ట్ ప్రాంతంలోని లామ్లాయ్‌పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టరుచేసారు. తర్వాత సిబిఐ కేసు టేకోవర్‌చేసింది. తదుపరి విచారణ కొనసాగుతుందని, ఇతర నిందితులను కూడా పట్టుకుంటామని సిబిఐ అధికారులు తెలిపారు.

# 'బిసి బంధు' తాత్కాలికంగా నిలిపివేత



ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రజాదర్బార్‌ను జిల్లాలకు విస్తరిస్తాం

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్టిసినీ నిర్వీర్యం కాకుండా కాపాడుకుంటామని, వారి సలహాలు, సూచనలు తీసుకుం టామని రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన బిసిబంధు పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని తెలిపారు. దీని అమలుపై సమీక్ష నిర్వహించాల్సి న అవసరం ఉందన్నారు. బిసిబంధు పూర్తిస్థాయిలో పారదర్శకంగా అర్హులకు చేరేట్లు తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. తుక్కుగూడ విజయభేరి సభలో సోనియాగాంధీ ఇచ్చిన ఆరు హామీల్లో రెండు అమలు చేశామన్నారు. తొమ్మిది వేలకుపైగా బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ పార్టీకి, సిఎం రేవంత్‌రెడ్డికి ఉన్న కమిట్‌మెంట్‌కి నిదర్శనమే ఈ రెండు హామీల అమలు అన్నారు. ప్రతి రోజు 45లోల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారన్నారు.

నా శాఖ పరిధిలోకి వస్తుంది అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్టిసి పూర్తిస్థాయిలో విలీనం కాలలేదన్నారు. గత పాలనలో ప్రజలకు సచివాలయం, ప్రగతిభవన్‌లోకి అనుమతి లేకుండా పోయిందని, వాటిని పూర్తిగా మార్చామన్నారు. ప్రజల సమస్యలు వినడానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలకు విస్తరిస్తాం అన్నారు. రైతుబంధు పథకంపై బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రులు మాట్లాడుతున్నారని, వాళ్లు అధికారంతో పాటు విచక్షణను కోల్పోయారని అన్నారు. అధికారంలోకి వచ్చి కేవలం రెండు రోజులు అయిందన్నారు. కానీ వాళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. శాసన సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఏకచత్రాధికపత్యంగా ఉండదన్నారు. ఆటో డ్రైవర్ల బాధల గురించి చర్చించి పరిగణలోకి తీసుకుంటామన్నారు. అన్ని సంగాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆర్టిసి విలీన ప్రక్రియలో ఆస్తులు వేరువేరుగా పెట్టారన్నారు. రద్దయిన సంఘాలను కూడా చర్చలకు ఆహ్వానిస్తామన్నారు. వారి సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆరుగ్యారెంటీలను ప్రకటించినప్పుడు ప్రతిపక్షాలను ప్రజలను తప్పుదోవ పట్టించారని, గ్యారెంటీలు ఇచ్చాం, వాటిని అమలు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ అంటే దోపిడీకి గ్యారంటీ

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పై బిజెపి ఎంపి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీనియర్‌లను కాదని ఎంఐఎంను మచ్చిక చేసుకోవడానికి కాంగ్రెస్ ఎంఐఎంని ప్రొటెం స్పీకర్ చేసిందన్నారు. ప్రోటెం స్పీకర్ ఎంపిక విషయంలో రాజకీయ ఉందన్నారు. ప్రభుత్వం ఎవరి పేరు పంపితే వారినే గవర్నర్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారని, విచ్చినకర రాజకీయాలకు కేరాఫ్‌గా కాంగ్రెస్ ఉందని దూయబట్టారు. మరోవైపు జార్ఖండ్‌లో కాంగ్రెస్ నేత ధీరజ్ సాహు ఇంట్లో కోట్ల రూపాయల నల్లధనం డబ్బు బయటపడిందన్నారు. నోట్ల లెక్కింపు మిషన్లు పాడైపోయేంత డబ్బు ఉందన్నారు. రూ.300 కోట్ల నగదు దొరికిందన్నారు. ధీరజ్ సాహు వ్యవహారంపై ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. యుపిఏ హయాంలో 12 లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ అంటే అది అవినీతి దోపిడికి గ్యారెంటీ అని లక్ష్మణ్ విమర్శించారు. మోడి గ్యారెంటీ అంటే అభివృద్ధి, పేదల సంక్షేమం, నల్ల ధనం వెలికితీయడం అని తెలిపారు. ఇండియా కూటమి నేతల అవినీతిని వెలికి తీస్తుంటే దర్యాప్తు సంస్థలపై బురద జల్లుతుతున్నారని మండి పడ్డారు. అవినీతిపరులు తిన్న సొమ్మంతా మోడి కక్కిస్తారని ఆరోపించారు. జార్ఖండ్‌లో కుంభకోణాలు పెరిగిపోయాయన్నారు. ప్రధాని మోడిపై చిన్న అవినీతి ఆరోపణలు లేకుండా పాలిస్తుంటే ప్రతిపక్ష పారీ్టలు సహిం చలేక పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో డ్రాగన్ సాగుకు రూ.2.50 లక్షల ప్రోత్సాహం

### కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** డ్రాగన్ పండ్లను సాగుచేసే రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్స హించ డంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది.

ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించింది. ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డున కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈ ప్రోత్సాహకానికి అర్హులుగా అందులో పేర్కొంది. నీటి వసతి ఉండటంతో పాటు, పట్టా, ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్ కార్డుతో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

# కరీంనగర్ పార్లమెంట్ సీటు సాధిస్తా

### నెలాఖరు నుండి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష

### ఎన్నికల ఫలితాల సరళిపై కార్యకర్తలతో చర్చిస్తా:

### ఎంపి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి సారించానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బండి



సంజయ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు సిద్ధమయ్యానని, అందులో భాగంగా పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టానని అన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్నానని, ఆ సమావేశాల అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నాయకులు, కార్యకర్తలతో భేటీ కానున్నానని అన్నారు. అందుకోసం నియోజకవర్గాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై సమీక్షించనున్నానని తెలిపారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏ మండలాలు, గ్రామాలు, పోలింగ్ కేంద్రాల్లో బీజేపీకి అధిక ఓటు వచ్చాయి, ఏయే గ్రామాల్లో పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంది, పార్టీ అత్యంత బలహీనంగా ఉన్న మండలాలు, గ్రామాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, అక్కడ పార్టీకి వచ్చిన ఓట్ల శాతం ఎంత అనే అంశాలపై లోతుగా విశ్లేషిస్తానని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష పూర్తయిన అనంతరం మండలాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమీక్షలు చేయనున్నానని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం 5 జిల్లాలో విస్తరించిందని, మొత్తం 40 మండలాలు, 671 గ్రామాలు ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని, మొత్తం 16,51,534 మంది ఓటర్లు ఉన్నారని, ఈ నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీజేపీకి వచ్చిన ఓట్ల సరళిని విశ్లేషించనున్నానని తెలిపారు. అనంతరం బీజేపీ బలోపేతం, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం యాక్షన్ ప్లాన్ రూపొందించి, అమలు చేసేందుకు సిద్ధమయ్యానని అన్నారు. అందులో భాగంగా రాబోయే 45 రోజులపాటు తన పార్లమెంట్ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారిని ఎన్నికలకు సన్నద్ధం చేయాలని నిర్ణయించానని, సంక్రాంతి తరువాత నేరుగా జనం వద్దకు వెళ్లేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నానని తెలిపారు.

# ఈ సీజనులో చలితీవ్రత తక్కువే

- వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** ఈ ఏడాది చలి తీవ్రత తక్కువ గానే ఉంటుందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని అక్కడక్కడా తప్ప అత్యధిక ప్రాంతాల్లో ఈ నెలలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కన్నా కాస్త అధికంగానే ఉంటాయని తాజాగా పేర్కొంది. డిసెంబరు రెండో వారంలోకి ప్రవేశించినా ఈ ఏడాది చలి తీవ్రత అంత ఎక్కువగా కనిపించడం లేదు. గత ఏడాది ఇదే సమయానికి చలి తీవ్రత ఎక్కువగా ఉండి వణుకు పుట్టేది. ఇక పనులపై బయటకు వెళ్లాలంటే స్వెటర్లు, మఫ్లర్లు, ఇంకా చలితీవ్రను తట్టుకునేందుకు వివిధ ప్రయత్నాలు చేసేవారు.

అయితే ఈ యేడాది పరిస్థితి దానికి భిన్నంగా ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెలలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కన్నా కాస్త అధికంగా ఉండే అవకాశం ఉందని తెలియచేసింది. ఉత్తర, వాయువ్య, మధ్య, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో చలి గాలుల తీవ్రత సాధారణ స్థాయి కన్నా తక్కువగా ఉండే సూచనలు కన్పిస్తున్నాయని భారత వాతావరణ శాఖ డైరక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర అంచనా వేశారు. ఫిబ్రవరి నెల వరకూ కొనసాగే సీతాకాలంలో దేశ వ్యాప్తంగా ఇదే తరహా పరిస్థితి కొనసాగవచ్చని తెలిపారు. ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దీనికి భిన్నమైన పరస్థితులు ఉండవచ్చని అన్నారు. సగటు వర్షపాతం కూడా సాధారణం కన్నా కాస్త ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

# సిపిఎస్ రద్దుచేసి.. పాతపెన్షన్ స్కీం అమలు చేయాలి

- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి


మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న కృష్ణకుమార్, హన్మాండ్ల భాస్కర్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతుందని దాన్ని వెంటనే రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఐటి, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కోరింది. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మాండ్ల భాస్కర్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఆదర్శన గర్‌లోని న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లా డుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రీధర్‌బాబు చాలాసార్లు సిపిఎస్ రద్దు అంశాన్ని లేవనెత్తారని అలాగే సిసిఎస్ రద్దు అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టింద న్నారు. కావున తమ డిమాండ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని కోరామ న్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం సిపిఎస్ రద్దు చేస్తుం దన్న నమ్మకం తమకు ఉందని వారు పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో టిపిఆర్టీయు అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి, టిసిపిఎస్ఈఏ అధ్యక్షులు పులిదేవేందర్, రాష్ట్ర కార్యదర్శి చేరాల తిరుపతి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆకుల చంద్రశేఖర్, తాళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి ఆలయం మత సామరస్యానికి ప్రతీక

- ప్రజల ఇష్టాలకు అనుగుణంగా పాలన
- భద్రాద్రి రాముని సేవలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి


ఆదివారం భద్రాద్రిలో మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**భద్రాచలం, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల ఇష్టాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం సాయంత్రం భద్రా చలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారిని భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమా చార శాఖల మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సాంప్రదాయ బద్ధంగా దర్శించు కున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు మంత్రులకు వేదాశీర్వ చనం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణా ధికారి ఎల్.రమాదేవి భద్రాచల శ్రీసీతారామ చంద్రస్వామి వారి మెమోంటోను, శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ .. భద్రాద్రి శ్రీసీతారాములచంద్రస్వామి వారి దేవస్థానం మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. రాముల వారి పెళ్ళికి ముస్లీం రాజు అయిన తానీషా ప్రభువు ముత్యాలు తలంబ్రాలు పంపి మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకిక వాదాన్ని పెంపొందించారన్నారు. తమ ప్రభుత్వం దేశంలో లౌకికవాదం ఎల్లప్పుడు విలసిల్లాలని కోరుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు. ప్రజలకు జవాబుధారీగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని రాముల వారిని వేడుకున్నామని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి భద్రాద్రి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.


దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండా సురేఖను ఆదివారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఆ శాఖ కమిషనర్ వి. అనిల్‌కుమార్ తదితరులు కలిసినప్పటి దృశ్యం

# పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపునకు కలిసికట్టుగా పనిచేస్తాం

### అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ /సుబేదారి, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అడవులు, పర్యావరణ రక్షణకు, పచ్చదనం మరింత పెంచేందుకు కలిసికట్టుగా పని చేస్తామని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రి యాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు మంత్రి నివాసంలో కలిసి శుభా కాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పర్యావరణం, అడవుల రక్షణకు, పచ్చదనం మరింతగా పెంచేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకుముందు దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ఇతర అధికారులు, పండితులు మంత్రి దంపతులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# 4 శాతం తగ్గిన బొగ్గు దిగుమతులు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** దేశంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు బొగ్గు దిగుమతులను తగ్గించాయి. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 7 నెలల కాలానికి బొగ్గు దిగుముతులు 4.2 శాతం తగ్గి 148.13 మిలియన్ టన్నులకు చేరినట్లు కోల్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. అంతకు ముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి దేశంలో బొగ్గు దిగుమతులు 154.72 మిలియన్ టన్నులుగా ఉంది.

అలాగే నాన్ కోకింగ్ బొగ్గు దిగుమతుల విషయానికి వస్తే 94.53 మిలి యన్ టన్నులు కాగా, గత ఏడాది ఇదే కాలంలో దిగుమతి అయిన 104.41 మిలియన్ టన్నుల కంటే తక్కువగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలలోలన కోకింగ్ బొగ్గు దిగుమతులు 33.74 మిలియన్ టన్నుల వద్ద ఉన్నాయి. క్రితం సంవత్సర కాలంలో 32.74 మిలియన్ టన్నుల నుండి ఒకింత పెరగుదుల చోటు చేసుకుంది. ఒక్క అక్టోబరు నెలకు సంబంధించి మొత్తం దిగుమతుల్లో నాన్ కోకింగ్ బొగ్గు ఇన్ బౌండ్ ఎగుమతులు 16.88 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. గత ఏడాది అక్టోబరు నెలలో దిగుమతి చేసుకున్న కోకింగ్ బొగ్గు ఇన్ బౌండ్ 11.69 మిలియన్ టన్నులుగా ఉంది.

# ముగిసిన నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్స్ పరీక్ష

### 142 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగలేదని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకోసం దరఖాస్తు చేసుకున్న వారు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఈ నెల 1 నుంచే అవకాశం కల్పించారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్ పరీక్షకు 28,704 మంది దరఖాస్తు చేసుకున్నారని వారిలో 27,482 మంది పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 142 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహించినట్టు కృష్ణారావు తెలిపారు.

# కూలీల ఆటోను ఢీకొట్టిన టాటాఎసి వాహనం

### ఇద్దరు మృతి, పది మందికి తీవ్రగాయాలు

**జగదేవ్‌పూర్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** కూలీపని చేస్తే గానీ పూట గడవని పరిస్థితి వారిది... కూలీ పని (కైకిలి) కోసం ఒక మండలం నుండి మరో మండలానికి వచ్చి తిరిగి వెళ్తూ కానరాని లోకాలకు వెళ్ళిన సంఘటన జగదేవ్‌పూర్ మండలం మునిగడప గ్రామ వద్ద ఆదివారం సుమారు 6 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామానికి చెందిన పలువురు కూలీలు జగదేవ్‌పూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామ సమీపంలోని ఓ రైతు క్షేత్రంలో పత్తి ఏరడానికి కైకిలి వచ్చారు. పని ముగించుకొని సాయంత్రం వారు వచ్చిన ఆటోలో తిరిగి ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో మండల పరిధిలోని మునిగడప-వట్టిపల్లి గ్రామాల మధ్య గల తొక్కుడుబడ్డల సమీపంలో టిఎస్ 04 యుఏ0801 నెంబర్ గల టాటా ఏసి వాహనం ఆటోను ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న శిరీష(20), జయమ్మ(48)లు అక్కడికక్కడే మృతిచెందగా మరో 10 మంది తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న జగదేవ్‌పూర్ పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని గాయాలకు గురైన వారిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

### ఉపాధ్యాయ సంక్షేమంపై దృష్టి పెట్టాలి

### నూతన ప్రభుత్వానికి టిఎస్‌యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని అలాగే ఉపాధ్యాయ సంక్షేమంపై దృష్టి పెట్టాలని టీఎస్ యూటీఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలను చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు.

సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి పాల్గొన్నట్టు వారు చెప్పారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించి తొమ్మిదిన్నరేళ్లగా గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పట్టించుకోకపోవడం వల్ల పర్యవేక్షణ వ్యవస్థ కుంటుపడిందని చావ రవి గుర్తు చేశారు. అన్ని జిల్లాలకు డీఈవో పోస్టులు, మండలాలన్నింటికీ ఎంఈవో పోస్టులు, అదనపు డీప్యూటీ డీఈవో పోస్టులు మంజూరు, పదోన్నతుల ద్వారా అన్ని పాఠశాలలకు హెచ్ఎం పోస్టులు, సబ్జెక్టు పోస్టులు భర్తీ చేయడం ప్రభుత్వం తక్షణ ప్రాధాన్యతగా ఉండాలన్నారు. కేజీబీవీ, గురుకుల, కాంట్రాక్ట్ తదితర సమస్యల బదలీలపై సంఘాలతో సానుకూల ప్రజాస్వామ్యయుత పద్ధతిలో ఎప్పటికప్పుడు చర్చించే వెసులుబాటు వాతావారణాన్ని ప్రభుత్వం కల్పించాలన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన బదలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అలాగే జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని, పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని.. వాటితోపాటు ట్రెజరీల్లో ఆమోదంపొంది కొన్ని నెలలుగా విడుదల కాని బిల్లులన్నింటినీ వెంటనే విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో తీర్మానం చేసినట్టు వారు తెలిపారు.



ఆదివారం విశాఖలో జరిగిన నేవీడేలో వైమానిక విన్యాసాల దృశ్యం

# భళా! నేవీ..

## ఆకట్టుకున్న నౌకాదళ విన్యాసాలు, పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

### ప్రదర్శనలో యుద్ధ విమానాలు, సబ్‌మెరైన్లు, చేతక్ హెలికాప్టర్లు

**విశాఖసిటీ, డిసెంబరు 10, ప్రభాతవార్త:** సముద్ర రక్షణ శక్తి సామర్థ్యాలను చాటి చెప్పాయి. నీటి లోను... నింగిలోను... నేలపైనైనా సమరానికి సిద్ధమని సైనికులు చేసిన విన్యాసాలు ఔరా అనిపించాయి. నేవీ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆర్కే బీచ్‌లో భారత నౌకాదళ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు చూపరులను కనువిందు చేశాయి. సుమారు 4.52 గంటలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వేదికపైకి రావటంతో జాతీయగీతం ఆలపన చేయటంతో కార్యక్రమం ప్రారంభం కావటంతో అంతా నిర్ఘాంతపోయి వందనం చేశారు. అదే సందర్భంలో సముద్రంలో పేల్చిన హాక్ బాంబు త్రివర్ణాలను నీటి నుంచి పైకి ఎగజిమ్మి జాతీయ పతాకం ఉవ్వెత్తున ఎగిసిందా అనిపించేలా చేశాయి. అనంతరం సబ్‌మెరైన్ సెయిల్ పాస్ట్ నిర్వహించారు అదేసమయంలో ఎన్‌సిసి కేడెట్ విద్యార్థులు హార్న్ పైప్ డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. మార్కోస్ డెమో స్కై ఆఫ్ యుద్ధ విమానాలు సీకింగ్ హెలికాఫ్టర్లతో వచ్చిన మెరైన్ కమెండోలు స్లిథరింగ్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి అదే హెలికాప్టర్ నుంచి తాడుతో వేలాడుతూ జాతీయ పతాకాన్ని గాలిలో ఆడిస్తూ వెళ్లారు. జెమినీ బోట్లపై దిగిన డైవర్లు, మెరైన్ కమెండోలు తీరాన మాటువేసిన శత్రు మూకలను అదుపులోకి తీసుకొని వెళ్లడంతో ఇసుకలో బంకర్లు శత్రువులను యుద్ధవీరులు ఎక్కడ ఉన్నారో తెలియకుండా దట్టమైన పొగలు విడుదల చేయగా అటునుంచి తిరిగిన సమయంలో బంధీగా ఉన్న శత్రువులను జీపులో ఎక్కించుకొని అక్కడ నుండి సురక్షిత స్థలానికి చేర్చడంతో పాటు అక్కడ ఆయిల్ బాంబును పేల్చడంతో శత్రువులను భయభ్రాంతులను గురిచేసి తమ సత్తా చాటుకున్నారు. మెరైన్ కమెండోలు అత్యంత నైపుణ్యంతో స్కై డైవింగ్ చేస్తూ పారాచూట్లు సాయంతో వేదిక వద్ద దిగి గవర్నర్‌కు జ్ఞాపికను అందజేశారు. ఈ విన్యాసం అందరినీ కళ్లార్పకుండా చేసింది. సముద్రంలో సమరానికి వెళుతున్నట్టుగా ఒకదానివెనుకవరుస మరోకటి వేగంగా కదులుతూ వెళ్లిన యుటిలీ సబ్‌మెరైన్, వార్‌షిప్ నౌకల విన్యాసాలు, ఆకాశం దద్దరిల్లేలా చేశారు. సముద్రంలో నేవీ విమానాలు దళాలు ఆకాశం దద్దరిల్లేలా దిక్కులు పిక్కటిల్లేలా విన్యాసాలు ప్రదర్శించాయి. హాక్ యుద్ధ విమానాలు, చేతక్ హెలికాఫ్టర్లు, మిగ్ విమానాలు బోయింగ్ విమానాలు ప్రత్యేకతలు చాటాయి. సముద్రంలో దూసుకొని వెళుతున్న యుద్ధ నౌకలపైకి నింగిలో దూసుకెళ్లిన హెలికాఫ్టర్లు అదే వేగంతో ల్యాండ్ కావడం తిరిగి అక్కడ నుండి గాలిలోకి లేచి వెళ్లిపోవడం వారి నైపుణ్యంతో అద్దం పట్టింది. సాహస విన్యాసాల ప్రదర్శన ముగిసిన తరువాత నేవీ బ్యాండ్‌తో సంగీతం సాయం సంధ్యలో మరో సంగీతంతోపాటు జాతీయ పతాకం,నేవీ పతాకంను నెమ్మదిగా అవనతం చేసారు. అనంతరం విద్యుత్ దీపాలు వెలిగించిన అనంతరం సముద్రంలో ఉన్న యుద్ధనౌకలలో కూడా విద్యుత్ దీపాలను వెలిగించారు. తరువాత యుద్ధనౌకలలో నుండి పెద్ద గన్‌లతో పెల్చిన బాంబులతో వచ్చిన ధ్వని వెవ్వులు రింగ్ మనిపించే ఉంది.



ఆదివారం విశాఖలో జరిగిన నేవీడేలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# సింగరేణిలో రాహుల్, ప్రియాంక ప్రచారం!

## 17న భారీ బహిరంగ సభకు ప్రణాళిక

## కార్మికులను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ యత్నం

## 27న సింగరేణి ఎన్నికలపై అన్ని పార్టీల దృష్టి

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** నల్ల బంగారు సిరుల మాగాణి సింగరేణిపై ఆధిపత్యం సంపాదించేందుకు రాజకీయ పార్టీలు ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఈ నెల 27న ఎన్నికలు జరుగు తున్న నేపథ్యంలో దాన్ని కైవసం చేసుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు పోటీపడుతు న్నాయి. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అదే ఊపు, ఉత్సాహంతో సింగరేణి గుర్తింపు సంఘానికి జరుగుతున్న ఎన్నికల్లో వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సింగరేణిలో కాంగ్రెస్ అనుబంధ సంఘం అయిన ఐఎన్‌టీయూసీ విజయం సాధించడానికి అధికార కాంగ్రెస్ పార్టీ ముమ్మర యత్నాలు చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఇటీవల సింగరేణి మ్యానిఫెస్టోను ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు విడుదల చేశారు. అంతేకాకుండా ఐఎన్‌టీయూసీ తరపున సింగరేణి కార్మికుల్లో ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ రానున్నారు. ఈ మేరకు డిసెంబర్ 17న సింగరేణి ఏరియాలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. సింగరేణి విస్తరించిన ప్రధానమైన 6 జిల్లాల్లో పర్యటించడంతో పాటు, పెద్దపల్లిలో జరిగే బహిరంగ సభలో కార్మిక సమస్యల పరిష్కారంపై భరోసా కల్పించే యత్నం చేయనున్నారు. ఇప్పటికకే రాహుల్ గాంధీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ సింగరేణి కార్మికులతో భేటీ అయ్యారు. దీనికి తగినట్లుగా ఈ 6 జిల్లాల్లోని భూపాపల్లి, ఖమ్మం, మంచిర్యాల, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో అందరూ సింగరేణి గుర్తింపు సంఘాన్ని హస్తగతం చేసుకునేందుకు పట్టుదలతో ఉన్నారు. మరోపక్క గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అనుబంధ సంఘం అయిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిజిబికెఎస్) ఏమైనా విజయం సాధించాలనే దిశగా గట్టి కృషి చేస్తోంది. ఈ సంఘానికి కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. ఇప్పటికే కవిత తదితర బిఆర్ఎస్ నేతలు కార్మికులతో భేటీ అయ్యారు. వీటితోపాటు బిజెపి అనుబంధ సంఘం బీఎంఎస్‌కు పూర్తి స్థాయిలో మద్దతు ఇవ్వడంతో పాటు గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని దాదాపు 11 నుంచి 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సింగరేణి కార్మికులదే పై చేయిగా ఉంది. సింగరేణి కాలరీస్‌లో 40 వేల మంది కార్మికులు ప్రత్యక్షంగా పనిచేస్తున్నారు. ఇక పరోక్షంగా మరో 60 వేల మంది వరకూ ఈ సంస్థపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు సింగరేణి కారీస్‌పై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాయి.

కార్మికుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రచారాన్ని నిర్వహిస్తూ వారి మద్దతను కూడగట్టుకునే యత్నాలు చేస్తున్నాయి. సింగరేణి కార్మి కులు వివిధ సమస్యలతో సతమతమవుతున్నటికీ ముఖ్యంగా ఆదాయపు పన్ను మినహాయింపు, సొంత ఇంటి కల లాంటి డిమాండ్లు సుదీర్ఘకాలంగా ఎన్నికల హామీలకే పరిమితం అవుతూ వస్తున్నాయి. ఈ డిమాండ్లను పరిష్కరించే పార్టీలను కార్మికులు ఆదరించే అవకాశాలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపుపై శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ప్రస్తుతం ఈ ఆదాయపు పన్ను మినహాయింపు అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో తాము ఇచ్చిన హామీ మేరకు ఆదాయపు పన్ను మినహాయింపు విషయమై అసెంబ్లీలో తీర్మానం చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామంటూ ప్రచారం చేస్తోంది. మరో ప్రధాన డిమాండ్ అయిన సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కూడా కృషి చేస్తామంటూ వాగ్దానం చేస్తోంది. మరోవైపు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ కార్మికులను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అయితే కేంద్రంతో సఖ్యతగా ఉన్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఎందుకని ఆదాయపు పన్ను మినహాయింపు చట్టానికి ఆమోద ముద్ర వేయించ లేకపోయిందో కార్మికులే అర్థం చేసుకోవాలని అంటోంది. అలాగే సొంత ఇంటి కలను కూడా నెరవేర్చుతామని చెబుతోంది. తమకు అండగా నిలిస్తే కార్మికుల ప్రధాన సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తోంది. ఇక మళ్లీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే అధికారం లోకి వస్తుందని, తమ సంఘాన్ని గెలిపిస్తే నిజమాబాద్‌కు పసుపు బోర్డు తీసుకొచ్చినట్లుగా సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు వచ్చేలా చేస్తామని బిజెపి హామీ ఇస్తోంది. అంతేకాకుండా సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులతో పాటు, ఇరుగు పొరుగు నియోజకవర్గాల్లో నివసిస్తున్న రిటైర్డ్ కార్మికులను కూడా ఆకట్టుకునేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది.



# మూడో టి20లో మెరిసిన భారత్

## ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపు

**ముంబయి, డిసెంబరు 10:** ఇంగ్లండ్‌మహిళల జట్టుతో మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్‌కు విజయం లభించింది. మొదటి రెండు మ్యాచ్‌ల్లోఓటమి పాలై సిరీస్‌ను చేజార్చుకున్న టీమిండియా చివరి మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో గెలిచి పరువు నిలబెట్టుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్, భారత బౌలర్లు విజృంభించడంతో 126 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని హర్మన్‌ప్రీత్‌సేన 19 ఓవర్లలో ఐదు వికెట్లుకోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన 48 బంతుల్లో ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 48 పరుగులుచేసింది. తృటిలో అర్ధసెంచరీ చేజార్చుకుంది. జెమీమా రోడ్రిగ్స్ 29 పరుగులుచేసి రాణించింది. షెపాలివర్మ ఆరు, దీప్తిశర్మ 12, రీచా ఘోష్ రెండు పరుగులేచేసివిఫలం అయ్యారు. హర్మన్‌ప్రీత్ కౌర్ ఆరు, అమన్‌జ్యోత్‌కౌర్ పది పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలోప్రెయా కెంప్ రెండు, సోఫీ ఎకిల్‌స్టోన్ రెండు, షార్లెట్ డీన్ ఒక వికెట్ తీసారు. లక్ష్యఛేదనలో భారత్ ఆదిలోనే షెఫాలివర్మ వికెట్ నష్టపోయింది. ప్రెయాకెంప్ క్లీన్‌బౌల్డ్‌చేసింది. తర్వాత జెమీమా రోడ్రిగ్స్‌తో జతకట్టి మంధాన ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపింది. మొదటిలో రోడ్రిగ్స్ దూకుడుగా ఆడగా క్రమంగా మంధాన జోరుపెంచింది. ఇద్దరూ నిలకడగా ఆడటంతో పది ఓవర్లకు స్కోరు 56/1కి చేరింది. కొంతసేపటికే రోడ్రిగ్స్ షార్లెట్‌డీన్ బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడింది.తర్వాత వచ్చిన దీప్తిశర్మను కెంప్ పెవిలియన్‌కు పంపించింది. అర్ధశతకానికి చేరువైన మంధాన ఎకిల్‌స్టోన్ బౌలింగ్‌లో డంక్లీకి చిక్కింది. బౌలింగ్‌లోనే రిచాఘోష్ క్లీన్‌బౌల్డ్ అయింది. అదే ఓవర్‌లో అమన్‌జ్యోత్‌కౌర్ రెండుఫోర్లు బాది భారత్‌ను విజయతీరాలకు చేర్చింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో హెదర్‌నైట్ 52, అర్ధశతకంతో మెరిసింది. అమీజోన్స్ 25, సోఫీ డంక్లీ 11, షార్లెట్‌డీన్ 16 పరుగులుచేసారు. ఇతర బ్యాటర్లందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయానయరు. శ్రేయాంకపాటిల్ మూడు, సైకా ఇషాక్ మూడు, రేణుకాసింగ్ రెండు వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టారు. చివరి ఓవర్‌లో అమన్‌జ్యోత్‌కౌర్ రెండు వికెట్లు రాబట్టింది.

# మంత్రులు, ఎమ్మెల్యేల జిల్లా పర్యటనలు

## ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాల ప్రారంభోత్సవాలు

### కొన్నిచోట్ల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధుల మధ్య ప్రొటోకాల్ రగడ

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లాల బాట పట్టారు. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, అధిక శాతం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లాల బాట పట్టారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించి పెట్టిన ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముగ్గురూ ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన వీరికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఉమ్మడిగా నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో అధికారం చేపట్టిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రారంభించామని వెల్లడించారు. మేనిఫెస్టోలో పెట్టిన ప్రతీ హామీకి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ప్రతీ పథకాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను వాడుకుని సంపద సృష్టించి పేద ప్రజలకు పంచడమే కాంగ్రెస్ అజెండాగా తెలిపారు. రాష్ట్రంలో బహుళార్థ సాధక ప్రాజెక్టులు చేపడతామనీ, ఐటీ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఇక వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ్మ తన సొంత నియోజకవర్గమైన జోగిపేటలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ఎంతో గొప్పగా ఉందనీ, మహిళలు ఎలాంటి ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే అవకాశం కలిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి అందజేస్తున్న డబ్బులను సైతం రెట్టింపు చేశామనీ, ఇకపై పేదవాడకి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుందన్నారు. ఇదిలా ఉండగా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవాల సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలకు మధ్య ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంటున్నది.

# ఆరు ఓవర్ల తర్వాత రద్దయిన బిబిఎల్ మ్యాచ్

**గిలాంగ్, డిసెంబరు 10 :** ఆస్ట్రేలియా బిగ్‌బాష్ లీగ్ 2023లో అనూహ్య సంఘటనలు జరిగాయి. గిలాంగ్‌లోనిసైమండ్స్ స్టేడియంలో ఆదివారం మెల్‌బోర్న్ రెనిగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌ను పిచ్‌సమస్య కారణంగా రద్దుచేసారు. మ్యాచ్‌లో టాస్ గెలిచిన మెల్‌బోర్న్ జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ రెండో బంతికే స్టీఫెన్‌ను టామ్ రోజర్స్ వికెట్లముందు దొరకబుచ్చుకున్నాడు. వెంటనే మరో ఓపెనర్ కూపర్ కొన్నోలీ కూడా ఆరుపరుగులకే పెవిలియన్‌చేరాడు. ఇన్నింగ్స్ ప్రారంభంనుంచి బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతోంది. ఈక్రమంలో పెర్‌నత స్కార్చర్స్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్ వేసిన విల్ సదర్లాండ్ బౌలింగ్‌లోమొదటిమూడు బంతులు మరీ ఎక్కువగా బౌన్స్ అయ్యాయి. బ్యాటర్లతో సహా వికెట్ కీపర్ క్వింటన్ డీకాక్ కూడా ఆశ్చర్య పోయాడు. ఈక్రమంలో పెర్త్ స్కార్చర్స్ బ్యాటర్లు పరిస్థితిని అంపైర్ల దృష్టికి తెచ్చారు. దీనితోఆరు ఓవర్ల తర్వాత అంపైర్లు రెండుజట్ల కెప్టెన్లతో చర్చించి మ్యాచ్‌ను అర్ధాంతరంగా రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మ్యాచ్‌కు ముందురోజు రాత్రి గిలాంగ్‌లో భారీ వర్షం కురిసింది. ఈక్రమంలోనే కవర్స్ లీక్ అయి నీరు పిచ్‌పై చేరి ఉంటుందని, అందుకే బంతి ఎక్కువగా బౌన్స్ అయిందని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

# అండర్ -19లో భారత్ ఓటమి

**దుబాయి, డిసెంబరు 10 :** అండర్19 ఆసియాకప్‌లోభాగంగాపాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఎనిమిది వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. పేలవమైన బ్యాటింగ్‌కు చెత్తబౌలింగ్ తోడు కావడంతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకుంది. అండర్19 ఆసియాకప్ అయినా పాకిస్థాన్‌తోపోరుకావడంతో భారత అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఈమ్యాచ్‌ను చూసారు. చివరకు పరాజయం కావడంతో తీవ్ర నిరాశకు లోనయ్యారు. ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 259 పరుగులేచేసింది.ఓపెనర్ ఆదర్శసింగ్81 బంతుల్లో నాలుగుఫోర్లు సిక్స్‌తో 62 పరుగులుచేసాడు. ఉదయ్‌సహారన్ 98 బంతుల్లో ఐదు ఫోర్లతో 60 పనరుగులుచేసాడు. సచిన్ దిహాస్ 42 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్స్‌లతో 58 పరుగులుచేసి అర్ధశతకాలతో రాణించారు.

# దక్షిణాఫ్రికాతో తొలిమ్యాచ్‌కు వరుణ గండం

## ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ రద్దు



**డర్బన్, డిసెంబరు 10 :** దక్షిణాఫ్రికా, భారత్ జట్లమధ్య జరగాల్సిన మూడు టి20ల సిరీస్ తొలిమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. భారత కాలమానంప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభం కావాల్సిన తొలిమ్యాచ్‌పై ఇరుదేశాల అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తీరా మ్యాచ్‌ప్రారంభం సమయానికి వర్షం కారణంగా టాస్ ఆలశ్యం అయింది.రాత్రిపది గంటలవరకూ కూడా వర్షం తగ్గకపోవ డంతోఅంపైర్లు టీమ్ కెప్టెన్లతో చర్చించి తొలిమ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. మ్యాచ్‌జరిగే స్టేడియం పరిసరాల్లో ఇప్పటికీ వర్షం కురుస్తూనే ఉంది. వర్షం తెరిపినిస్తే కొంతమేర ఓవర్లు కుదించి మ్యాచ్‌ను కొనసాగిం చాలని భావించారు. అయినా వర్షం తగ్గకపోవడంతో చివరకు మ్యాచ్‌ను రద్దు చేసు న్నట్లుప్రకటించారు. దర్బన్ మైదానం మొత్తం కవర్లతో కప్పిఉంచారు. కింగ్స్‌మేడ్ మైదానంలో జరిగే తొలిమ్యాచ్‌కు అందరూ ఎంతో ఆసక్తితో ఎదురుచూసినా చివరకు తొలిమ్యాచ్ వర్షార్పణం అయింది.

# ఐఎస్‌పిఎల్‌తో టీం ఇండియాకు భవిష్యత్ స్టార్లు

## భారత మాజీ సెలెక్టర్ జతిన్ పరాంజపే

**హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త:** ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పిఎల్) ద్వారా భారక్రికెట్ జటఉట్టుకి హైదరాబాద్ నుంచి టీమిండియాకు భవిష్యత్ స్టార్లు తయారవుతారని భారత మాజీ సెలెక్టర్, ఐఎస్‌పిఎల్ సెలక్షన్ హెడ్ జతిన్ పరాజపే అన్నారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడలోని ఓహోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగరానికి చెందిన ప్రముఖ ఫాస్ట్‌బౌలర్ ఎస్‌కె కమరుద్దీన్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈసందర్భంగా పరాంజపే మాట్లాడుతూ టెన్నిస్‌బాల్ క్రికెట్‌కు చాలా ఫాలోయింగ్ ఉందని చాలామంది ఆటగాళ్లు అసాధరణమైన ప్రతిభను కలిగి ఉన్నప్పటికీ ఆటలో ఎలా ముందుకెళ్ళాలనే దానిపై సరైన అవగాహ లేకంపోవడంతో ఆప్రతిభకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. అలాంటి క్రీడాకారుల కోసం వచ్చిందే ఐఎస్‌పిఎల్ అన్నారు. ఈటోర్నీ మార్చి 2నుంచి 9వ తేదీవరకు ముంబైలో 19 ఉత్కంఠ బరిలో మ్యాచ్‌లు జరగున్నాయన్నారు. ఈటోర్నిలో ఆరుజట్లు హైదరాబాద్, ముంబై,బెంగళూరు, చెన్నై, కోల్‌కతా , శ్రీనగర్ (జమ్మూ-కాశ్మీర్)పోటీపడుతున్నాయని తెలిపారు

# మహిళా ప్రీమియర్ లీగ్‌కు ముగిసిన వేలం




## 30 మంది క్రికెటర్ల కొనుగోలు

## 21 మంది భారత్, తొమ్మిది మంది ఫారిన్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 10 :** దేశంలో వచ్చే ఏడాదిజరిగే మహిళాప్రీమియర్‌లీగ్ వేలం ముగిసింది. వేలంలో మొత్తం 165 మంది ప్లేయర్లు రిజిష్టరుచేసుకోగా, ఐదు ఫ్రాంచైజీలు కలిసి మొత్తం 30 మందిని కొనుగోలుచేసాయి. వారిలో 21 మంది భారతప్లేయర్లు అయితే తొమ్మిది మంది విదేశీ మహిళలున్నారు. చండీగఢ్‌కు చెందిన కాష్విగౌతమ్‌ను గుజరాత్ జెయింట్స్ జట్టు రెండు కోట్లు పెట్టికొనుగోలుచేసింది. కర్ణాటక బానయటర్ వృందా దినేష్‌ను యుపి వారియర్స్ 1.30 కోట్లకు సొంతంచేసుకుంది. విదేశీ ప్లేయర్లలో ఆస్ట్రేలియా ప్లేయర్ అనాబెల్ సదర్లాండ్‌ను రెండు కోట్లతో ఢిల్లీకేపిటల్స్ కొనుగోలుచేసింది. శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టును ఏజట్టుకూడా తీసుకోలేదు. ఐదు ఫ్రాంచైజీలు మహిళాప్రీమియర్‌లో పాల్గొంటున్నాయి. గుజరాత్ జట్టులో ఇప్పటికే ఆష్లే గార్డనర్, బెత్‌మూనీ, దయాలన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, స్నేహ్‌రాణా, తనూజ కన్వర్‌లుంటే వేలంలో వేదా కృష్ణమూర్తి, ఫోబి లిచ్‌ఫీల్డ్, త్రిష పూజిత, మేఘనాసింగ్, కష్వీగౌతమ్, కేథరిన్‌బ్రైస్, మన్నత్ కశ్యప్, తరణ్ణుమ్ పఠాన్, ప్రియా మిశ్రా, లారెన్ చీటెల్‌లను దకినకంచుకుంది. ఇక ఆర్సీబీ జట్టులో స్మృతి మంధాన, ఆశాశోభన, దిశాకసత్, ఎలిస్ పెర్రీ, హీథర్‌నైట్, ఇంద్రాణిరాయ్, కనికా అహూజా, రేణుకాసింగ్, రిచాఘోష్, శ్రేయాంక పాటిల్, సోఫీ డివైన్‌లు ఉన్నారు. వీరితోపాటు వేలంలో సబ్బినేని మేఘన, జార్జియా వరేహమ్, సోఫీ మొలినెక్స్, శుభా సతీష్, సిమ్రాన్ బహదూర్, కేట్‌క్రాస్, ఎక్తాబిష్త్‌లను కొనుగోలుచేసింది. ఇక యూపివారియర్స్‌లో అలిస్సా హీలీ, అంజలి శ్రావణి, దీప్తిశర్మ, గ్రేస్ హేనయరిస్, కిరణ్ నవగిరే, లారెన్‌బెల్, పార్శవి చోప్రా, రాజేశ్వరి గైక్వాడ్, ఎస్ యశశ్రీ, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎక్లెస్టోన్, తహ్లియా మెక్‌గ్రాత్, లక్ష్మీయాదవ్‌లున్నారు. వేలంలో డేనియల్ వానయట్, బృందా దినేష్, పూనమ్ ఖమ్రార్, సైమా ఠాకూర్, గౌహర్ సుల్తానాలను కొనుగోలు చేసింది. ఇక ముంబయి ఇండియన్స్ జట్టులో హర్మన్‌ప్రీత్‌కౌర్, అమన్‌జోత్‌కౌర్, అమేలియా కెర్, క్లోయి ట్రియాన్, హేలీ మాథ్యూస్, హుమైరా కాజీ, ఇసబెల్లే వాంగ్, జింటిమణి కలితా, నటాలిస్కివర్, పూజావస్త్రాకర్; ప్రియాంక బాలా, సైకా ఇషాక్, యస్తికా భాటియాలుంటే వేలంలో అమన్‌దీప్‌కౌర్, ఎస్‌సజన, కీర్తన బాలకృష్ణన్,షబ్నిమ్ ఇస్మాయిల్, ఫాతిమా జాఫర్‌లను కొనుగోలుచేసింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ జట్టుపరంగా ఆలిస్ క్యాప్సీ, అరుంధతిరెడ్డి, జెమీమా రోడ్రిగ్స్, జెస్ జొనాసెన్, లారా హేనయరిస్, మారిజానే కాప్, మెగ్‌లానింగ్, మిన్నుమణి, పూనమ్ యాదవ్,రాధాయాదవ్, షెఫాలీవర్మ, శిఖాపాండే, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధులు ఉన్నారు. వేలంలో అపర్ణ మొండల్, అన్నాబెల్‌సదర్లాండ్, అశ్వనీకుమారిలను కొనుగోలుచేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మహిళాప్రీమియర్‌లీగ్ జరగనున్నది.

# విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా ఎన్.అశోక్, ప్రధాన కార్యదర్శిగా పి.అంజయ్య

**హైదరాబాద్, డిసెంబరు 10, ప్రభాతవార్త:** విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (విఎఒఎటి) రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం మింట్‌కాంపౌండ్‌లోని విద్యుత్‌ప్రభ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్.అశోక్, ప్రధాన కార్యదర్శిగా పాపకంటి అంజయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్ అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీరించిన రేవంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ సంస్థల్లోని అకౌంట్స్ అధికారులు కలిసికట్టుగా పనిచేసి తెలంగాణ ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కోరారు. ఆంధ్ర, తెలంగాణ విడిపోయిన తర్వాత రాత్రనకా, పగలనకా పనిచేసే విద్యుత్ శాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని ఇప్పుడు కూడా అదే స్ఫూర్తిని కొన సాగిం చాలన్నారు. అలాగే రెడ్కో, ఇఎన్‌సిలలో పనిచేసే అకౌంట్స్ అధికా రులను కూడా తమ సభ్యులుగా చేర్చుకుం టున్నట్లు తెలిపారు.

### రాష్ట్ర నూతన కార్యవర్గం

ప్రెసిడెంట్ - ఎన్.అశోక్, జనరల్ సెక్రటరీ -పి. అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ -ఎస్. లక్ష్మణ్, వైస్‌ప్రెసిడెంట్ -సిహెచ్ శ్యామల్‌రావు, ఎం.ఏ నాసర్ షరీఫ్, ఫైనాన్స్ సెక్రటరీ -పి.అనిల్, ఉమెన్‌సెక్రటరీ -సిహెచ్ అనురాధ, జాయింట్ సెక్రటరీలు -జె.స్వామి, వి.పరమేష్, ఎల్.దేవ దాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా -కె.నర్సింహా మూర్తి, ఎస్ మురళయ్య, కె.వెంకటేష్, సిహెచ్.మధుల ఎన్నికయ్యారు. కాగా జనరల్ సెక్రటరీ పి.అంజయ్య వరుసగా నాలుగుసార్లు ఎన్నిక కావడం విశేషం.

# తెలుగు రాష్ట్రాల్లో ఆటా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

## 20 రోజులపాటు నిర్వహణ

**హైదరాబాద్, డిసెంబరు 10,ప్రభాతవార్త:** అమెరికా తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల్లో 20రోజులపాటు సేవా కార్యక్రమా లను నిర్వహిస్తున్నామని దీన్ని ప్రతిఒక్కరూ విజయ వంతం చేయాలని ఆటా వేడుల ప్రెసిడెంట్ జయంత్ చల్లా పిలుపునిచ్చారు.

ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటా సంస్థ 1991 సంవత్సరంలో స్థాపించబడి గత 31ఏళ్లుగా అమెరికాలో స్థిరపడ్డ 1మిలియన్‌కు పైగా తెలుగువారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. అలాగే ప్రతి 2సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విద్య, వైద్యం, వ్యాపార రంగాల్లో 15 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనేపథ్యంలో ఈఏడాది 20రోజులపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈకార్యక్రమాలు చేపట్టామన్నారు.

2024 జూన్ 7,8,9 తేదీల్లో అమెరికాలోని అట్లాంటా నగరంలో ఆటా సదస్సును నిర్వహిస్తున్నామని ఆసదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటావేడుకల కోచైర్మన్ వేణు సంకినేని, సెక్రటరీ రామకృష్ణారెడ్డి, కోశాధికారి సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

# 'ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది..'

కింగ్ నాగార్జున అక్కినేని పక్కా సంక్రాంతిమూవీ 'నా సామిరంగ' తో రాబోతున్నారు. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. గొప్ప ట్రాక్‌రికార్డు ఉన్న నాగార్జున ,విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయంఅవుతుననన ఈచిత్రంలో మ్యాసీ ,రగ్గడ్ అవతార్‌లో ఆయనకన్పించనున్నారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి మ్యాసివ్ బడ్జెట్‌తో భారీఎత్తున



నిర్మిస్తున్నారు. పవన్‌కుమార్ ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి , ఆస్కార్ విజేత చంద్రబోస్ నాగార్జునకు మరో చార్ట్‌బస్టర్ ఆల్బమ్ అందించటానికి మరోసారి కలిసి పనిచేస్తున్నారు. మేకర్స్ మొదటి సింగిల్ ఎత్తుకెళ్లి పోవాలనిపిస్తుంది..పాటను విడుదల చేయటంతో మ్యూజిక్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభమయ్యాయి. ఎంఎం కీరవాణి ప్లజెంట్ వైబ్‌లను కలిగి ఒక మెస్మరైజింగ్ మెలోడీని స్కోర్ చేశారు. ఎప్పటిలాగే నాగార్జున హ్యాండ్సమ్‌లుక్‌తో అందరి హృదయాలను కొల్లగొట్టగా ,ఆషికాసాంప్రదాయక గెటప్‌లో ఆకట్టుకుంది. పాటలో విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. కచ్చితంగా ఈ పెప్పీ మెలోడీచార్ట్ టాపింగ్ హిట్‌అవుతుందని అంటున్నారు. 2024 సంక్రాంతికి థియేటర్లలో విడుదలకానున్న ఈచిత్రానికి బ్లాక్‌బస్టర్ రచయిత ప్రసన్నకుమార్ బెజవాడ కథ,మాటలు అందించారు.

# 'సరిపోదా శనివారం' ముచ్చట్లు

నాచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. తాజాగా రిలీజైన హాయ్‌నాన్న మూవీ ఆడియెన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని తన తదుపరి చిత్రం 'సరిపోదా శనివారం' చేస్తున్న సంగతి తెలిసిందే. అంటే సుందరానికి .సినిమాకు దర్శకత్వం వహించిన వివేక్ ఆత్రేయ తో హీరో నాని మరోసారి జతకట్టారు. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి



నెలకొంది. ఈచిత్రాన్ని వచ్చే ఏడాది జనవరిలో రిలీజ్ చేయటానికి మేకర్స్ ప్లాన్‌చేస్తునానవరు. దీంతో త్వరలో ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డివివి దానయ్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. విలక్షణ నటుడు ఎస్‌జె సూర్య కీలకపాత్రలో కన్పించనున్నారు .జేక్స్ బెజాయ్ సంగీతం అందిస్తున్నారు.

# బాక్సాఫీసు వద్ద దూసుకెళ్తున్న 'హాయ్ నాన్న'

నాని నటించిన లేటెస్ట్ పాన్‌ఇండియన్ మూవీ హాయ్ నాన్న.. ఈమూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. కీలకపాత్రల్లో బేబీ కియారా ఖన్నా, జయరామ్, ప్రియదర్శి తదితరులు నటించారు. యువ దర్శకుడు శౌర్యన్ తెరకెక్కించారు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ గ్రాండ్



గా నిర్మిం చింది. రెండు రోజు ల క్రితం మంచి అం చనాలతో ఆడి యెన్స్ ముందు కు వచ్చింది. ఈ మూవీ మంచి టాక్ ను సొంతం చేసు కుంది. కాగా ఈ ఫ్యామి లీ యాక్షన్ లవ్ ఎమోష నల్ ఎంటర్‌టైనర్‌కు మెల్లగా ఆడియెన్స్ కనెక్ట్ అవుతూ, ఉండ టంతోపాటు కలెక్షన్లు ఒక్కసారిగా బాగా పెరిగాయి. ముఖ్యంగా వీకెండ్ కావటంతో హైదరాబాద్,విశాఖ,విజయవాడ, కాకినాడ,రాజమండ్రి,బెంగళూరు,చెన్నై , యుఎస్‌ఎ వంటిప్రాంతాల్లో నేడు ఈ మూవీ భారీస్థాయి ఆక్యుపెన్సీ తో కొనసాగుతోంది.

# 'శాంతల' థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ

ఫ్యామిలీ మెన్ వెబ్‌సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న అశ్లేషా ఠాకూర్‌హీరోయిన్‌గా నటిస్తున్న పీరియాడిక్ మూవీ శాంతల నిహాల్ కోదాటి హీరో పాత్రలో ,వినోద్‌కుమార్ కీలకపాత్రలో నటించారు .యదార్ధ సంఘటన ఆధారంగా డాక్టర్ యిర్రంకి సురేష్ ఈచిత్రాన్ని నిర్మించారు. కర్ణా



టకలోని హలిబేడు ఆలయానికి సమీపంలో ఉన్న గిరిజనతండాలో జరిగిన ఓ యదార్ధసంఘటన ఆధానంగా రూపొందిన ఈచిత్రానికి త్రివిక్రమ్ శేషు పెద్దిరెడ్డి దర్శకత్వం వహించారు. తాజాగా బాలీవుడ్ వెటరన్ డైరెక్టర్ మహేష్‌భట్ శాంతల ట్రైలర్‌ను రిలీజ్‌చేశారు. శాంతల పాత్రలో అశ్లేషా ఠాకూర్ మెస్మరైజ్ చేసింది. అశ్లేషా ఠాకూర్, నిహాల్ కోదటి కెమిస్ట్రీ ఇందులో బాగుంది .క్రూరమైన జమీందార్ పాత్రలో వినోద కుమార్ కన్పించారు. ఈ పీరియాడిక్ డ్రామాకు సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. రమేష్ బాబు కెమెరాపనితనం ఆకట్టుకుంది. 1950నాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్టు చూపిం చాయి. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. రిలీజైన శాంతల ట్రైలర్ సినిమాపై అంచనాలు పెం చేసింది. తెలుగు,తమిళ, కన్నడ,మలయాళ,హిందీ, మరాఠీ భాషల్లో డిసెంబర్ 15న రిలీజ్ కానున్న ఈసినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.



లేటెస్ట్ ఫోటో షూట్: సమంత రూత్ ప్రభు

# 30 ఏళ్ల క్రితం... ఇదే రోజు..

సరిగ్గా ముప్పైఏళ్ల క్రితం ఇదే రోజు అంటే.. డిసెంబర్ 10న వన్‌బైటు చిత్రం విడుదలైంది. ఈసందర్భంగా థర్టీ ఇయర్స్ ఆఫ్ వన్‌బైటు పేరున సరదాగా ఒక రీ యూనియన్ కార్యక్రమాన్ని ఆదివారం ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్వహించింది చరిత చిత్ర యూనిట్.. ముప్పై ఏళ్ల నాటి జ్ఞాపకాలను



గుర్తుచేసుకుంటూ సరదాగా సాగిన ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు శివనాగేశ్వరరావు , హీరోలు శ్రీకాంత్, జెడీ చక్రవర్తి, కెమెరామెన్ బాబు, సీనియర్ నటుడు భిక్షు చిట్టి, పిఆర్వో ఓ.ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ ముఖ్యం

అందాల భామ నేహాశెట్టి.. డీజే టిల్లు,బెదురులంక 2012, రూల్స్‌రంజన్ వంటి మూవీస్‌తో తెలుగు ప్రేక్షకులకు ఫేమస్‌అయ్యింది. అంతేకాదు యూత్‌ఆడియెన్స్‌లో రాధికగా ఫేమ్ అయ్యింది. తనకు క్వాంటిటీ కంటే క్వాలిటీ ముఖ్యమని, అందుచేతనే వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఒప్పుకోవటంలేదని పేర్కొంది. మంచిసినిమాలు చేసి మరింతగా ప్రేక్షకులకు చేరువకావాలన్నదే తన అభిప్రాయంగా తెలిపింది . రీసెంట్‌గా న్యూయార్క్ ఫిలిం అకాడమీలో 4నెలల కోర్సును పూర్తిచేసింది. నటిగా తనను తాను మెరుగుపర్చుకోవటంలో ఈ కోర్సు చాలా ఉపయోగపడిందని తెలిపింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, నటిగా వైవిధ్యంగా కన్పించాలని, భిన్నమైన



క్యారెక్టర్స్‌లో నటించాలనే నా ప్రయత్నానికి న్యూయార్క్ ఫిలిం అకాడమీలో చేసిన కోర్సు చాలా బాగా హెల్ప్ అవుతోందనితెలిపింది. ఈ కోర్సు ద్వారా నేర్చుకున్న విషయాలతో నటిగా మరింత మెరుగయ్యానని పేర్కొంది .గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో తను బుజ్జిపాత్రలో నటిస్తున్నట్టు వెల్లడించింది. విశ్వక్‌సేన్ హీరోగా నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈచిత్రం మార్చి 8న విడుదల కాబోతోంది.

# 25లోగా షూటింగ్ కంప్లీట్ ప్లాన్

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా యంగ్ హీరోయిన్లు మీనాక్షిచౌదరి, శ్రీలీల హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'గుంటూరు కారం'.. దర్శకుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్నారు. మాస్ మసాలా యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఈచిత్రం షూటింగ్ ఇపుడు మేకర్స్ జెట్‌స్పీడ్ లో కంప్లీట్ చేస్తున్నారు. రీసెంట్‌గానే మేకర్స్ ఓ మెలోడీ సాంగ్‌ను కంప్లీట్ చేశారు . ఈవిషయాన్ని



ఇపుడు అనౌన్స్ చేశారు. అయితే ఈసినిమాలో ఓ సాలిడ్ నెంబర్‌కూడా ఉందని తెలిసింది.దీనిపై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ తెలుస్తోంది .ఈ సాంగ్ కోసం ఏ హీరోయిన్‌ను ఫిక్స్ చేశారో తెలియరాలేదు .ప్రస్తుతానికి కొన్ని పేర్లు పరిశీలిస్తున్నారని తెలిసింది . కానీ వాటిలో ఒక పేరు ఫైనల్ అయితే వెంటనే సాంగ్‌షూట్‌ను స్టార్ట్ చేస్తారనితెలిసింది. ఈసాంగ్‌పై అధికారిక సమాచారం రావాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈనెల 25లోపు సినిమా షూటింగ్ కంప్లీట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారని సమాచారం.

# 90 రకాల కాస్ట్యూమ్స్

డిఫరెంట్ మూవీస్‌తో తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా ఈసినిమాను రూపొందించారు .డిసెంబర్ 29న ప్రపంచవ్యాప్తంగా భారీఎత్తున విడుదలకు సన్నద్ధమవుతోంది.ఇదొక పీరియాడిక్ డ్రామా.. బ్రిటీష్‌వారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో తెరకెక్కిన సినిమా కావటంతో నాటిపరిస్థితులను ఆవిష్కరించేలాభారీగా సినిమాను చిత్రీకరించారు. అలాగే నటీనటులకు సంబంధించిన వస్త్రాలంకరణ భారతీయతను ప్రతిబింభించేలా



ఉంటుంది. కళ్యాణ్‌రామ్‌ను గమనిస్తే ఆయన ఇందులో గూఢచారిగా కన్పించబోతున్నారు. ఇలాంటి పాత్రను ఆయన చేయటం ఇదే మొదటిసారి కావటంతో దర్శక,నిర్మాత అభిషేక్‌నామా కాస్ట్యూమ్స్ డిజైనర్ రాజేష్, కళ్యాణ్‌రామ్ లుక్‌ను సినిమా ఆసాంతం సరికొత్తగా ఉండేలా డిజైన్ చేశారు. దీని గురించి కాస్ట్యూమ్స్ డిజైనర్ రాజేష్ మాట్లాడారు. అభిషేక్‌నామా గారు డెవిల్ స్క్రిప్టు నాకు వివరించగానే ,హీరోగారి లుక్ డిఫరెంట్‌గా ఉండాలని అర్ధమైందన్నారు. ఇందులో హీరో భారతీ యుడు అయినప్పటికీ బ్రిటీష్ గూఢచారిగా పనిచేస్తుంటారు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ ను డిజైన్ చేయాలనుకున్నానని తెలిపారు. డెవిల్‌లో కళ్యాణ్‌రామ్‌ను గమనిస్తే ఆయన ధోతికట్టుకుని ఉంటారు ..పైన ఒక వెయిస్ట్ కోటుని ధరించి ఉంటారు. ఆయన కాస్ట్యూమ్స్‌లో భారతీయత కన్పించేలా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.ఈచిత్రం కోసం కళ్యాణ్‌రామ్ 90 కాస్ట్యూమ్స్‌ను ఉపయోగించారని తెలిపారు. ఇటలీ నుంచి తెప్పించిన మెహైర్ ఉల్‌తో 60 బ్లేజర్స్‌ను ప్రత్యేకంగా తయారుచేయటం జరిగిందని పేర్కొన్నారు.

# 'హద్దు లేదురా' ఫస్ట్‌లుక్ రిలీజ్

టైగర్ హిల్స్ ప్రొడక్షన్ , స్వర్ణ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించిన నూతన చిత్రానికి హద్దులేదురా.. అనే టైటిల్‌ను ఫిక్స్‌చేవారు. వీరేష్ గాజుల బళ్లారి నిర్మాతగా రావి మోహన్‌రావు సహనిర్మాతగా, యువదర్శకుడు రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో ఆశిష్‌గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోయిన్లుగా నటిస్తున్నారు. తనికెళ్ల భరణి , రాజీవ్ కనకాల ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు,. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ హద్దులేదురా .. టైటిల్



ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు.. టైటిల్ విడుదల సందర్భంగా డైరెక్టర్ క్రిష్ మాట్లాడారు.. హద్దులేదురా .. టైటిల్ చాలా బాగుందన్నారు. ఫస్ట్‌లుక్ , సినిమా థీమ్ వైవిధ్యంగా ఉందన్నారు.తప్పకుండా సినిమా విజయం సాధిస్తుందని అన్నారు. దర్శకుడు రాజశేఖర్ రావి మాట్లాడుతూ, అలనాటి కృష్ణార్జునులు స్నేహితులు అయితే ఎలా ఉంటారో తెలిపే కథ అన్నారు. కథనం హైలెట్‌గా నిలుస్తుందన్నారు. ఫైట్స్, పాటలు సెకండాఫ్‌లో వచ్చే ట్విస్టులు ముఖ్యంగా క్లైమాక్స్ తప్పకుండా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత గాజుల రావి , హీరో ఆకాష్ గాంధీ తదితరులు మాట్లాడారు.

# మొక్కలకు మజ్జిగ, ఇంగువ !



కాలక్షేపానికో, అభిరుచిని పెంచుకునేందుకో ఈ మధ్య అందరూ.. మొక్కల పెంపకంపై ఆసక్తి కనబరుస్తున్నారు. ఇంటి పెరట్లోనే కాదు, మిద్దెతోటలూ, బాల్కనీల్లోనూ ఆకుకూరలూ, పండ్లూ, కూరగాయలు వంటివీ సహజంగా పెంచేస్తున్నారు. వీటి ఎదుగుదలకు సొంతంగా ఇంట్లోనే ఎరువుల్నీ తయారు చేసుకోవచ్చు. అదెలాగో చూద్దామా !

- ఆవుపాలను తోడుపెట్టి ఆ పెరుగును ఐదురోజుల పాటు బయట నిల్వ ఉంచాలి. తర్వాత దీన్ని చిలికి ఒక లీటరు పెరుగుకి 16లీటర్ల నీటిని కలిపి వడకట్టుకోవాలి. ఇప్పుడు ఇందులోని సగం మజ్జిగకు, పెద్ద చెంచా ఇంగువ పొడికలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. మిగిలిన మజ్జిగను మొదళ్లదగ్గర పోస్తే సరి. చీడపీడలను తట్టుకుని మంచి దిగుబడిని ఇస్తాయి.
- మొక్క పచ్చగా కనిపించాలంటే నెలకోసారి దాని మొదళ్లలోని మట్టిని గుల్ల చేసి కొద్దిగా వర్మీకంపోస్ట్‌తో పాటూ ఎప్సమ్‌సాల్ట్‌ని కూడా వేయాలి. ఇలా చేస్తే అది ఏపుగా ఎదగడమే కాదు కొత్త చిగుళ్లూ వస్తాయి.
- ఎరువు తయారీకి అరటి పండు తొక్కలే కాదు అన్ని రకాల పండ్ల చెక్కునీ ఇందుకు వాడొచ్చు. లేదా సెనగల్ని నీళ్లల్లో వేసి వాటికి కాస్త బెల్లం కూడా కలిపి వారం రోజులు పాటు పులియబెట్టాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని వడకట్టి లీటరుకి ఐదు లీటర్ల నీళ్లను కలిపి ఎరువు తయారు చేసుకోవాలి. ఇప్పుడు దీన్ని కుండీలో మొక్కలపై చల్లినా, మొదళ్లకు పోసినా సరే సరిపడా పోషకాలు అందుతాయి. క్రిమికీటకాల నుంచి తగిన రక్షణా లభిస్తుంది.
- రసాయనరహితంగా మిద్దె తోటలను పెంచుతున్నా మంటే తెల్లదోమ, పేనుబంక, బూడిద తెగులు.. వంటి చీడపీడలెన్నో ఇబ్బంది పెడతాయి. వీటి నివారణకు చెంచా చొప్పున దాల్చిన చెక్కపొడి, పసుపు తీసుకుని వాటికి రెండు లీటర్ల నీటిని కలిపి మొక్కకు అందించాలి. ఈ మిశ్రమానికి మరికొన్ని నీళ్లను కలిపి ఆకులపై స్ప్రే చేస్తే చీడ వదిలి ఆరోగ్యంగా ఎదుగుతాయి. ❑

# యువ వ్యాపారవేత్తలకు అండగా..



**బాగా సంపాదించొచ్చు.. మంచి అవకాశాలంటూ యువత విదేశాలకు వెళ్లిపోతోంది. ఇలాగైతే దేశ భవిష్యత్తు, ఎకానమీ దెబ్బతింటాయి కదా! ఇదే ఆలోచించారు కాసరగడ్డ శకుంతల. విద్యార్థుల ఆలోచనలను స్టార్టప్ దిశగా మళ్లిస్తూ.. యువ వ్యాపారవేత్తలను తయారు చేస్తున్నారీమె. చదువుకోవడానికే పెద్ద పోరాటం చేసిన ఆమె.. ఇక్కడివరకూ ఎలా వచ్చారో తెలుసుకుందాం..**

అమ్మాయి.. కష్టపడాల్సిన అవసరమే అన్న భావన ఇంట్లో. దీంతో అన్నయ్య పుస్తకాలతో ఇంట్లోనే నా చదువు సాగింది. మాది జగ్గయ్యపేట దగ్గర బండిపాలెం. నాకు 12 ఏళ్లప్పుడు నాన్న సత్యనారాయణ చనిపోయారు. అప్పుడు స్కూలు కెళతానని పట్టుపడితే ఒప్పుకొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పది వరకూ చదివా. పూర్తయ్యాక మళ్లీ 'చదువెందుకు' అన్న ప్రశ్నే! హాజరు మినహాయింపు పొంది మరీ.. ఇంటర్, డిగ్రీలో బిఎ (సోషియాలజీ) పూర్తిచేశా. నా పట్టుదల చూశాక ఇంట్లోవాళ్లు అప్పుడు మెత్తబడ్డారు. అలా ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి పిజి చేయగలిగా. సివిల్స్ లక్ష్యం కోసం ఢిల్లీకి వెళ్లా. కానీ మాకు తోడుగా ఉన్న తాతగారు చనిపోవడంతో ఉద్యోగంలో చేరాల్సొచ్చింది. అప్పుడే టాటా ట్రస్ట్ నుంచి రూ.2 లక్షలతో ఫెలోషిప్ వచ్చింది. అయితే దీన్ని అందుకున్నవారు మూడేళ్లు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో పనిచేయాలి. దీంతో మదురైలోని 'దాన్ ఫౌండేషన్'లో చేరా. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసెకెళ్లేవాళ్లం. మంచినీటి అవసరాలు తీర్చడం, మహిళలకు ఉపాధి వంటివన్నీ చేసేవాళ్లం. దీని సేవలు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉండటంతో హైదరాబాదుకి వచ్చా. మౌలాలిలో నా ఆధ్వర్యంలో కమ్యూనిటీ స్కూలు ప్రారంభమవడం, దానికి ప్రభుత్వ గుర్తింపూ దక్కడం మర్చిపోలేను.

**వాళ్లని చూశాక....** ఆ తర్వాత బివైఎస్‌టి, ఎర్నెస్ట్ అండ్ యంగ్‌ల్లో యూత్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ మీదా.. ఏపి ప్రభుత్వంతో డిజిటల్ గవర్నెన్స్‌పైనా పనిచేశా. 18 ఏళ్లలో దాదాపు 20వేల మంది మహిళలకు సాయపడగలిగా. వీహబ్‌లో సోషల్ ఇంపాక్ట్ ఆంత్రప్రెన్యూర్ హెడ్‌గా స్టార్టప్‌లకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతోపాటు మెంటార్‌గా సేవలందించా. 250 స్టార్టప్‌లతో పనిచేశా. అవకాశాల కోసమని విదేశాల ఆట పడుతోన్న విద్యార్థులను చూశాక దేశ భవిష్యత్తు ఎకానమీ ఏమవుతాయి అనిపించింది. వాళ్లని వ్యాపరం వైపు ప్రోత్సహించాలన్న ఇది ఏడాది కెటిఆర్ చేతుల మీదుగా 'ఫౌండర్స్ ల్యాబ్' ప్రారంభించా. రూ.4 లక్షల ఉద్యోగాన్ని వదిలి రిస్క్ చేస్తున్నావన్నా. పట్టించుకోలేదు. ఏదైనా ప్రొడక్ట్ విజయవంతమైతే దానికి ఆర్థికంగా, మార్కెటింగ్‌పరంగా సాయపడే సంస్థలెన్నో, కార్యరూపం దాల్చని ఆలోచనలనూ వెలుగులోకి తీసుకురావాలన్నది మా ఉద్దేశం. అందుకే వివిధ కాలేజీలకు వెళ్లి ఒప్పందం చేసుకున్నాం.

**ఇతర రాష్ట్రాలవాళ్లూ...** ఆరోగ్యం, డిఫెన్స్, వ్యవసాయం.. ఇలా నెలకో థీమ్ ఉంటుంది. దాన్నిబట్టి విద్యార్థులు తమ ఆలోచనను మాతో పంచుకోవచ్చు. లేదా మేమే పరిశ్రమల సమస్యలను ఇచ్చి పరిష్కారాలు చెప్పమంటాం. బాగున్నవాటిని సంస్థలతో జోడిస్తాం. విద్యార్థుల్లో ఆలోచనలు ఎక్కువే. వాటినెలా బయటపెట్టాలో తెలీదు. దానికి మే వేదిక కల్పిస్తున్నాం. భిన్న రంగాల వాళ్లతో పనిచేసే వీలూ కల్పిస్తున్నాం. 250 ఆలోచనలు రూపుదిద్దుకుంటున్నాయి. 15వేల మంది విద్యార్థులు మాతో అనుసంధానమయ్యారు. ఇతర రాష్ట్రాల కళాశాలలూ సంప్రదిసుత్నల్నాయి. టీమ్‌లో భిన్న రంగాలు. భాషలకు చెందిన 12 మంది ఉన్నారు. 24 గంటలూ విద్యార్థులకు అందుబాటులో ఉంటాం. కాస్త తోడ్పాటునిస్తే మామూలు కళాశాలల నుంచీ స్టార్టప్‌లు వస్తాయని నిరూపించడమే నా లక్ష్యం. ఇన్నేళ్లలో విరామమే తెలీదు. నచ్చింది చేసుకుంటూ వచ్చా. దానికి మావారు సత్యప్రసాద్ తోడ్పాటే కారణం. నా సహాధ్యాయే! కెరియర్‌కి అడ్డురానని పెళ్లికి ముందిచ్చిన మాట కోసం పిల్లల బాధ్యతనీ తీసుకున్నారు. ఇప్పుడు ఫౌండర్స్ ల్యాబ్‌లోనూ సాయమందిస్తున్నారు. కోరుకున్న ఎంపిసి, సివిల్స్ చేయలేకపోయా. కెరియర్‌లోనూ అవరోధాలు. పరిస్థితులకు తగ్గట్టు నన్ను నేను మార్చుకున్నా. మీరూ ఆర్థిక స్వాతంత్ర్యం తెచ్చుకోండి. మీ భవిష్యత్తుని మీరే నిర్ణయించుకోండి. అదే అసలైన స్వాతంత్ర్యం దాన్ని వేరెవరూ ఇవ్వరు. మీరే సంపాదించుకోవాలి. ❑

# పొత్తికడుపులో నొప్పి నివారణకు..



**చాలామంది మహిళలకు నెలసరి** సమయంలో నొప్పి వస్తుంది. కారణం సాధారణం పీరియడ్స్ సమయంలో, నెలమొత్తం మందంగా తయారైన గర్భాశయ లోపలి ఎండోమెట్రియమ్ పొర బ్లీడింగ్ రూపంలో ముక్క ల్లాగా, పలచని పొరలాగా బయటకు వచ్చేస్తుంది. ఆ క్రమంలో అనేక కారణాల వల్ల కొందరిలో ఈ పొర గర్భాశయం నుంచి ఫెలోపియన్ ట్యూబుల ద్వారా, రక్తనాళాల ద్వారా, ఇంకా అనేక విధాలుగా పొత్తికడుపులోకి ప్రవేశించడం జరుగుతుంది. కొందరిలో అది క్రమేణా నశించిపోతుంది. కొందరిలో ఈ ఎండోమెట్రియమ్ పొర చిన్న ముక్కలుగా గర్భాశయం వెనుకభాగంలో, అండాశయాలపైన, పెల్విక్ గోడలపైన, పెరిటోనియమ్ పైన, పేగులపైన, మూత్రాశయంపైన అతుక్కుని ఉండిపోయి రక్త సరఫరాను పొంది, ప్రతినెలా పీరియడ్ సమయంలో ఈ పొరలో కూడా కొద్దిగా బ్లీడింగ్ కావడం జరుగుతుంది. దీనినే ఎండోమెట్రియాసిస్ అంటారు. కొందరిలో ఈ ఎండోమెట్రియాసిస్ అంటారు. కొందరిలో ఈ ఎండోమెట్రియమ్ పొర ముక్కలో ప్రతినెలా బ్లీడింగ అవుతూ, అది పెరుగుతూ, అది ఉన్న అవయం లోపలికి చొచ్చుకుపోతూ పెరగడం మొదలవుతుంది. దీనినే డీప్ ఇన్‌ఫ్లీజరేటింగ్ ఎండోమెట్రియాసిస అంటారు. ఇందులో భాగంగా అడినోమయోసిస్, అండాశయాల్లో చాక్లెట్ సిస్ట్‌లు, పేగులు, గర్భాశయం ట్యూబులు, అండాశయం దగ్గరకు వచ్చి అతుక్కుపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇందులో లక్షణాలు ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటాయి. కొందరిలో పీరియడ్స్ సమయంలో విపరీతమైన కడుపునొప్పి, కలయికలో నొప్పి, నడుం నొప్పి, పొత్తికడుపులో నొప్పి, అధిక రక్తస్రావం, గర్భం దాల్చడంలో ఇబ్బందులు వంటి సమస్యలు ఏర్పడవచ్చు. కొందరిలో అసలు ఏ లక్షణాలూ ఉండవు. వేరే సమస్యకు లాపరోస్కోపీ వంటి ఆపరేషన్లు చేసినప్పుడు మాత్రమే సమస్య ఉన్న విషయం బయటపడుతుంది. నెలసరిలో నొప్పి రావడానికి ఎండోమెట్రియాసిస్ ఒక్కటే కారణం కాదు. గర్భాశయంలో ఫైబ్రాయిడ్స్ ఉన్నా, ఇన్‌ఫెక్షన్సు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్ (పిడిఐ) ఉన్నా, ఇంకా వేరే కారణాల వల్ల కూడా కావచ్చు. కొందరిలో ఏ సమస్యా లేకపోయినా పీరియడ్స్ సమయంలో ప్రోస్టోగ్లాండిన్స్ అనే హార్మోన్స్ ప్రభావం వల్ల గర్భాశయం కుంచించుకు న్నట్లయి, ఎండోమెట్రియమ్ పొరకురక్త ప్రసరణ తగ్గి, బ్లీడింగ్ రూపంలో బయటకు వస్తుంది. ప్రోస్టోగ్లాండిన్స్ విడుదలయ్యే మోతాదును బట్టి పీరియడ్స్ సమయంలో నొప్పి తీవ్రత ఒక్కొ క్కరిలో ఒక్కోలా ఉంటుంది. కాబట్టి మీ అంతట మీరే ఏదో ఊహించేసుకోకుండా ఒకసారి డాక్టర్‌ను సంప్ర దించి, కారణం తెలుసుకోవడానికి స్కానింగ్ వంటి పరీక్షలు చేయించుకుని, సమస్య ఏమీ లేకపోతే, నొప్పి మరీ ఎక్కువగా ఉంటే ఆ రెండుమూడు రోజులునొప్పి నివారణ మందులు వాడుకోవచ్చు. ❑







# అమ్మకు దగ్గరగా..

అమ్మ అయిన వేళ ఎనలేని ఆనందం మనది.
అంతే బాధ్యతలూ పెరుగుతాయి మరి. ఇంటి పని, పిల్లలని చూసుకోవడం రెండూ ఏకకాలంలో చేయడం కొంచెం కష్టమైన పనే. కానీ ఈ 'బేబీ హుడీ క్యారియర్స్' మీ దగ్గర ఉంటే పిల్లల్ని ఎక్కడికైనా తీసుకెళ్లడం తేలిక. మీరు ధరించే దుస్తుల్లోనే వాళ్లనీ చక్కగా పొదువుకోవచ్చు. ఎండ, చలిబాధ లేకుండా బుజ్జాయిలకుప్రత్యేకమైన హుడీ ఏర్పాటు కూడా ఉంటుంది.









# దానిమ్మ తొక్కలతో లాభాలు..

పండ్లు తిన్న తర్వాత సాధారణంగా తొక్కలను పారేస్తుంటాం. కానీ ఆ తొక్కల్లో ఫైబర్, విటిన్స్, యాంటిఆక్సిడంఎట్లు పుష్కలంగా ఉంటాయన్న విషయం చాలామందికి తెలియదు. దానిమ్మ పండు విషయానికి వస్తే.. దానిమ్మ గింజలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అనారోగ్యంతో ఉన్నవారికి దివ్య ఔషధం దానిమ్మ.

**మెండుగా యాంటీ ఆక్సిడెంట్లు...** ◆ దానిమ్మ తొక్కల్లో ఉండే అధిక యాంటీ ఆక్సిడెంట్లు హార్ట్ ఎటాక్ రిస్క్‌ను తగ్గిస్తుంది. శరీరంలో పేరుకు పోయిన కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.



◆ చర్మ క్యాన్సర్‌ని తగ్గించడంలో దానిమ్మ తొక్కలు బాగా పనిచేస్తాయి. హానికరమైన యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షిస్తుంది. దానిమ్మ తొక్కలతో పొడి చేసుకొని దాన్ని ముఖానికి అప్లై చేసుకుంటే ముఖం చాలా కాంతివంతంగా మెరిసిపోతుంది.
◆ దానిమ్మ తొక్కలో గ్లైసెమిక్ ఇండెక్స ఉండటం వల్ల చక్కెర స్థాయులను తగ్గించి బరువును కంట్రోల్‌లో ఉంచేలా చేస్తుంది.
◆. దానిమ్మ తొక్కలో అధికంగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి కాబట్టి తొక్కలను శుభ్రంగా కడిగి రసం తీసి తాగితే ఆరోగ్యానికి మంచిది.
◆. కప్పు నీటిలో టీస్పూను దానిమ్మ పొడి అరచెక్క నిమ్మరసం వేసి తాగినా మంచిదే.

**దానిమ్మతో అందం, మొటిమలు మాయం..**
◆ టేబుల్‌స్పూను దానిమ్మ పొడిలో అరటేబుల్ స్పూను నిమ్మరసం అరటేబుల్ స్పూను తేనె వేసి చక్కగా కలపాలి ఈ మిశ్రాన్ని ముఖం మెడ చేతులకు స్క్రబ్బర్‌లా రుద్ది కడగాలి. ఈ స్క్రబర్ వల్ల మృతకణాలు ట్యాన్ తొలగి ముఖ చర్మం మృదువుగా మారుతుంది.
◆ దానిమ్మ తొక్కలు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇందుకోసం ఏం చేయాలంటే దానిమ్మ పొడిలో కొన్ని నీళ్లుపోసి మెత్తని పేస్టులా చేసుకొని ముఖానికి అప్లై చేసుకోవాలి. నిమిషాల తర్వాత చల్లని నీళ్లతో కడిగేయాలి ఇలా తరచూ చేస్తుంటే మొటిమల సమస్యతగ్గిపోతుంది.
◆ వయస్సురీత్యా వచ్చే ముడతలను కూడా దానిమ్మ తగ్గిస్తుంది. ప్రతిరోజై ఈ పొడిని రాసుకుంటే మార్పు మీకే కనిపిస్తుంది.
◆ కొబ్బరినూనెలో దానిమ్మ తొక్కలను కలిపి వేడిచేసి చల్లారాక తలకు పట్టించాలి. నిమిషాల తర్వాత స్నానం చేస్తే చుండ్రు పూర్తిగా తగ్గిపోతుంది.
◆ దానిమ్మ తొక్కలు చర్మం సమతుల్యం చేస్తుంది తేమగా ఉంచుతుంది.
◆. చర్మ కణాలనుపునరుత్పత్తి చేస్తుంది. హానీకరమైన యూవీ కిరణాల నుంచి రక్షిస్తుంది. ❑

# విశిష్టత



**పరమ శివునికి అత్యంత** ప్రీతి పాత్రమైనది ఈ కార్తీక మాసం భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో ఉపవాసం దీక్ష ఉంటే మంచిది. ప్రతీ సోమవారం కార్తీక సోమవారం నాడు శివాలయాలలో ప్రత్యేక పూజలు చేస్తారు సోమవారం శివునికి అత్యంత ప్రీతికరం కనుక స్త్రీలు ఈ మాసంలో కార్తీక దీపాలు పెడతారు. వాటిని పూజించి గంగలో కార్తీక దీపాలు విడిచి పెడతారు ఇలా చేయడం వలన సకల సౌభాగ్యములు సిద్ధిస్తాయని ప్రతీతి. ఈ మాసంలో ఉదయాన్నే లేచి శివరాధన, శివదర్శనం చేసుకోవాలి. 'ఓమ్ నమ శివాయ' అనే నామస్మరణ ప్రతి నిత్యం చేయాలి. లింగాష్టకం, శివార్చన, శివస్తుతి పారాయణం చేయాలి. దగ్గరలో వున్న శివాలయం దర్శంచుకోవాలి. పరమ పవిత్రమైనది ఈ కార్తీక మాసంలో పుణ్య కార్యములు చేయాలి. శివునికి ఈశ్వ రుడు, రుద్ర, ముక్కంటి, జటా జూఠధారి, శివోహం, త్రినేత్రుడు, ఈశ్వరుడు, అంటూ అనేక నామధేయాలు శివునికి వున్నాయి. శివారాధనలో భక్తి ప్రధానము ఈ కార్తీక మాసంలో పూజించడం, శివలింగంనకు అభిషేకములు, అర్చనలు చేయాలి కార్తీక మాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. భోళాశంకరుడు అయిన పరమశివుడుని ప్రసన్నం చేసుకోవడానికి కార్తీక మాసం విశిష్టత కలది కనుక ప్రతీ ఒక్కరూ ఈ కార్తీక మాసం నియమ నిబంధనలు పాటించాలి భక్తి శ్రద్ధలతో శివరాదన పాటిస్తే సకల శుభములు కలుగుతాయి. పరమ శివుడుకి ఇష్టం అయిన మాసం ఈ కార్తీక మాసం ఈ మాసంలో శ్రీ సత్యనారాయణ వ్రతం చేసినా పుణ్యఫలం చేకూరుతుంది. భక్తి శ్రద్ధలతో కార్తీక మాసంలో శివ దీక్షలు చేసిన వారికి పుణ్యఫలం సంప్రాంప్తిస్తుంది. కార్తీక మాసం ప్రారంభంలోనే శివ దీక్షలు కూడా ప్రారంభించిన అనంతరం శివ నామస్మ రణతో శివాలయాలు కిటకిటలాడు తాయి. పుణ్యప్రదమైన మాసం, కార్తీక మాసం.

ఆధ్యాత్మికం

# గుడ్డు పెంకులతో ప్రయోజనాలు..

పౌష్టికాహార లోపంతో బాధపడేవారిని తినమని సూచించే మొదటి ఆహారం గుడ్డు. దీంతోనే కాదు.. వృథా అనుకుని పారేసే దాని పెంకులతోనూ బోలెడు ప్రయోజనాలున్నాయి. **అవేంటంటారా?**

ఈ కాలంలో పూజలూ, వేడుకలూ కాస్త ఎక్కువే. ఈ సందర్భానికి బయటకు తీసిన వెండి వస్తువుల్నీ, బంగారు నగల్నీ, ఇత్తడి సామగ్రినీ.. గుడ్డు పొడితో తోమచ్చు. ముందుగా పెంకుల్ని పౌడర్‌గా చేయాలి. ఆపై దానికి కాస్త వెనిగర్, నీళ్ల కలిపి.. వస్తువులకు పట్టించి పదినిమిషాలయ్యాక బ్రష్‌తో రుద్దితే కొత్తవాటిలా మెరిసిపోతాయి.

- గుడ్డు పెంకుల్ని పొడి చేసి ఓ కప్పులో వేయండి. వాటికి క్తా నిమ్మరసం చేర్చి మూత పెట్టేయాలి. ఇలా ఓ రెండు రోజులు వదిలేస్తే అవి కరిగిపోతాయి. ఇప్పుడు వాటిని లీటరు నీటిలో కలిపి మొక్క చుట్టూ మట్టిలో కలిపితే సరి. ఇందులోని క్యాల్షియం కార్బొనేట్‌తో పాటు ఇతర ఖనిజాలూ అంది ఆకులు పచ్చగా, పువ్వులు నిండుగా వస్తాయి. చీడపీడలూ దరిచేరవు.
- గారపట్టిన పాలరాతి సింకులూ, ఫ్లోర్‌ని గుడ్డు పెంకులతో శుభ్ర పరచొచ్చు. వీటిని పొడి చేసి రెండు చుక్కల ద్రవరూప సబ్బుని చేర్చి పేస్ట్‌లా చేయాలి. దానికి కాస్త బేకింగ్ సోడా కూడా చేర్చి మరకలు పడ్డ చోట రాసి ఓ అరగంట వదిలేయండి. తర్వాత బ్రష్‌తో కడిగితే తెల్లగా తళతళలాడతాయి.



# రొమ్ము కేన్సర్ తగ్గించే సైక్లింగ్

కసరత్తులు కష్టంగా కాకుండా.. కాస్త సరదాగానూ ఉండాలని కోరుకుం టారు కొందరు. ఆలాంటి వారికి సైక్లింగ్ చక్కటి సాధనం. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సరదాగానూ చేసేయొచ్చు. దృఢంగా ఉండొచ్చు.

- కాస్త విసుగ్గా ఉన్నప్పుడు సైక్లింగ్ చేస్తే.. క్షణాల్లో చిరాకు మాయమై మనసంతా హాయిగా ఉంటుంది. సైకిల్ తొక్కుతున్నప్పుడు మెదడులో విడుదలయ్యే డొపమైన్ అనే హార్మోన్ మనసుని ఉల్లాసంగా ఉంచుతుంది. శక్తిని అందిస్తుంది.
- ఒక వయసుకు వచ్చేసరికి మహిళల్లో ఎముకలు బలహీనంగా మారతాయి. దాంతో కీళ్ల నొప్పులూ ప్రారంభ మవుతాయి. సైకిల్ తొక్కడం వల్ల మోకాళ్లు మోచేతులు, ముంజేతుల దగ్గరి ఎముకలుచురుగ్గా, దృఢంగా మారతాయి. అంతేకాదు రక్త పోటును అదుపులో ఉంచుతుంది.
- సైకిల్ తొక్కడం వల్ల శరీరం మొత్తానికి రక్త ప్రసరణ సక్రమంగా సాగి శరీరంలోని అన్ని భాగాలకూ సరిపడినంత ఆక్సిజన్ అందుతుంది. మెనోపాజ్ ముందూ తరువాత దశల్లో రొమ్ము కాన్సర్ బారిన పడకుండా కాపాడుతుంది.
- ఎలాంటి ఒత్తిడికీ గురి కాకుండా అధిక బరువును తగ్గించుకోవడానికి సైక్లింగ్ తోడ్పడుతుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయులను నియంత్రిస్తుంది. అంతేకాదు శరీరమూ చురుగ్గా మారుతుంది. ❑




BIG SAVINGS ALTO K10 ₹59 000^ S-PRESSO ₹54 000^

SCAN TO CHAT WITH US

ALTO K10 S-PRESSO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: TELANGANA STATE: PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 040-67263425. (UPPAL) CALL: 9281105815. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

^Offer includes consumer offer, exchange bonus and corporate offer (wherever applicable) on select models/variants. Above mentioned savings amount is the value of maximum savings on selected models. Terms and conditions apply. *EMI Offer calculated for Alto Standard and S-Presso Standard variants net off the consumer offer. Above mentioned Finance offering is an indicative offering as offer may vary basis customer profile, geography, credit score etc. All Loans at the sole discretion of the Financier. Applicable to Select Profiles only. Low down payment scheme available with select Financier only. *T & C Apply. For further information, customer may visit the nearest dealership. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative visualization. Black glass on the vehicle is due to lighting effect. Car colors shown may vary from actual body colors due to printing on paper. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above shown offers are valid for limited period on selected models and in select states only till 31st December 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. 12213A, Industrial Estate, Jedcherla Mandal, Mahaboobnagar-509301 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No. APTE:/2002/09201